నల్లగొండ వార్త
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి
మంగళవారం 22, నవంబర్ 2022 16 పేజీలు





2లో...

## శివనామస్మరణతో మార్మోగిన చెర్వుగట్టు

ప్రభాతవార్త, ప్రతినిధి, నల్లగొండ: ఈ సీజన్‌లో కురిసిన భారీ వర్షాలకు చెరువులు, కుంటలు నిండు కుండల్లా తయారయ్యాయి. వీటిలో నీరు పుష్కలంగా ఉండడంతో వ్యవసాయ బావుల్లోకి భూగర్భ జలాలు పై పైకి వచ్చాయి. దీంతో వ్యవసాయ రంగానికి సాగు నీటి కొరత తీరింది. మెట్ట ప్రాంతంలో భూగర్భ జలాలు పెరగడంతో రైతుల్లో ఆనందం వ్యక్తం అవుతుంది. వ్యవసాయ బావులు, బోరు బావులపై ఆధారపడి సాగు చేసే రైతులకు వరంగా మారాయి. గ్రామాల్లోని చెరువులు, కుంటలు నీటి మట్టం పెరిగినాయి. దీంతో యాసంగి సాగుకు రైతులు సన్నద్ధం అవుతున్నారు. సాగుకు నీరు సంవృద్ధిగా ఉండడంతో వరి పంట సాగుకు ఏర్పాట్లు చేసుకుంటున్నారు.





## భూగర్భ జలాలు.. పుష్కలం

- నిండు కుండలా చెరువులు, కుంటలు
- వ్యవసాయ బావుల్లో పైపైకి జలాలు
- పూర్వ వైభవం దిశగా జలనీటి వనరులు
- పెరిగిన భూగర్భ జలాలు

2 లో..



## ప్రజావాణి ఫిర్యాదులకు వెంటనే చర్యలు తీసుకోవాలి

భువనగిరి, నవంబర్ 21 ప్రభాతవార్త :
ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు అందించే ఫిర్యాదుల పరిష్కారానికి వెంటనే చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో 36 ఫిర్యాదులను ప్రజల నుండి స్వీకరించారు. అందులో రెవెన్యూ శాఖకు 31, జిల్లా ఉపాధి కల్పన శాఖ, మత్స్యశాఖ, వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ, మహిళా శిశు సంక్షేమ శాఖ, భువనగిరి మున్సిపాలిటీకి ఒక్కొక్కటి చొప్పున ఉన్నాయి. ప్రజావాణి కార్యక్రమంలో స్థానిక జిల్లా సంస్థల అదనపు కలెక్టర్ దీపక్‌తివారి, జిల్లా రెవెన్యూ అడిషనల్ కలెక్టర్ డి.శ్రీనివాస్‌రెడ్డి, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి మందడి ఉపేందర్‌రెడ్డి, కలెక్టరేట్ పరిపాలన అధికారి నాగేశ్వరాచారి పాల్గొన్నారు.

## గ్రంథాలయాలు విజ్ఞాన బాంఢాగారాలు

**శాసన మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి**

నల్లగొండ టౌన్ , నవంబర్ 21 ప్రభాతవార్త
గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలని వీటి ద్వారానే భాష, సాహిత్యం, సాంస్కృతిక చైతన్యమనీ శాసన మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి అన్నారు. సోమవారం పట్టణంలోని జిల్లా కేంద్ర గ్రంథాలయంలో 55వ గ్రంథాలయ వారోత్సవాల ముగింపు కార్యక్రమానికి

## ప్రభుత్వ కార్యాలయాలకు.. మోక్షం ఎప్పుడు ?

- అద్దె భవనంలో కొనసాగుతున్న పోలీస్ స్టేషన్
- ఎస్టి బాలుర వసతిగృహంలో తహశీల్దార్ కార్యాలయం
- ప్రాథమిక పాఠశాలలో ఎంపిడిఓ కార్యాలయం

మోటకొండూర్, ప్రభాతవార్త : పరిపాలన సౌలభ్యం కోసం తెలంగాణ ప్రభుత్వం 2016లో నూతన జిల్లాలతో పాటు మండలాలను ఏర్పాటు చేసింది. నూతనంగా ఏర్పడిన మండలం మోటకొండూర్ మండలం ఏర్పడి దాదాపు తొమ్మిది సంవత్సరాలు కావొస్తున్నా నేటికీ అద్దె భవనాల్లో, ప్రభుత్వ కార్యాలయాలు కొనసాగిస్తున్నారు. అందులో భాగంగా స్థానిక పోలీస్ స్టేషన్ మండల కేంద్రంలో అద్దె భవనంలో కొనసాగిస్తున్నారు. మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఏర్పాటు చేశారు. పాఠశాలలోని విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.






## భర్తను కడతేర్చిన భార్య

- అస్తి కోసం భర్తను చంపించిన భార్య, కొడుకు
- మర్డర్ కేసును చేధించిన పోలీసులు



హాలియా, ప్రభాతవార్త. నవంబర్ 21ః
అస్తి కోసం కట్టుకున్న భార్య, కన్నకొడుకు కాలయముడై హత్య చేయించిన సంఘటన చోటు చేసుకుంది. మిర్యాలగూడ డీఎస్పీ వెంకటేశ్వర్‌రావు తెలిపిన వివరాల ప్రకారం చిన అనుముల గ్రామంలో ఈనెల 15వ తేదీన గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం ఉందని వీఆర్‌ఏ ఫిర్యాదు చేయగా విచారణ అనంతరం మృతుడు పెద్దవూర మండలం చిన్నగూడెం గ్రామానికి

## ప్రభుత్వ కార్యాలయాలకు మోక్షం ఎప్పుడు ?

(మొదటి పేజీ తరువాయి..)

మూడు నెలలకు ఒకసారి మండల సర్వసభ్య సమావేశం, అత్యవసర సమావేశాలు మండల పరిషత్‌కార్యాలయంలో నిర్వహిస్తుండడంతో నిత్యం ప్రజలు ఎంపిడిఓ కార్యాలయానికి వస్తూ పోతూ ఉంటారు. దీని వల్ల విద్యార్థులు చదువు మీద దృష్టిసారించలేకపోతున్నారు. ప్రాథమిక పాఠశాలలో 1 నుండి 5వ తరగతి వరకు రెండు గదుల్లో ఇద్దరు టీచర్లు, 43 మంది విద్యార్థులకు బోధన చేస్తున్నారు. ఎస్టి బాలుర వసతి గృహంలో సబ్‌రిజిస్ట్రార్, తహశీల్దార్ కార్యాలయం ఏర్పాటు చేశారు. నిత్యం వందలాది మంది సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాని వచ్చిపోతూ ఉంటారు. దీని వల్ల వసతీగృహాలో ఉన్న విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గదులు సరిపోక ఇరుకుగా విద్యార్థులు వసతీగృహంలో ఉండాల్సి వస్తుంది. హాస్టల్ విద్యార్థులకు వచ్చిపోయే ప్రజల వల్ల అనేక అవస్తలు పడుతున్నారు. సబ్ రిజిస్ట్రార్ తహశీల్దార్ కార్యాలయాన్ని ప్రత్యేకంగా ఏర్పాటు చేసి వచ్చి హాస్టల్ విద్యార్థులకు సౌకర్యం కల్పించాలని విద్యార్థులు కోరుతున్నారు. రైతు వేధిక క్లస్టర్‌లో మండల వ్యవసాయ అధికారి కార్యాలయాన్ని ఏర్పాటు చేశారు. రైతువేధిక క్లస్టర్‌లో తాత్కాలిక విద్యుత్ సౌకర్యాన్ని ఏర్పాటు చేశారు. టాయిలెట్స్ నిర్మాణం చేపట్టలేదు. ఇంతవరకు రైతువేధిక క్లస్టర్‌లో అసంపూర్తిగా పూర్తి చేశారు.

మండల కేంద్రంతో పాటు మండలంలోని వివిద గ్రామాల్లో దాదాపు అద్దె భవనాల్లో అంగన్వాడి కేంద్రాల కొనసాగుతున్నాయి. అన్ని ప్రభుత్వ కార్యాలయాలకు ఒకే చోట స్థల సేకరణ చేసి నిర్మణం చేపట్టాలని స్థానిక ఎమ్మెల్యే గొంగిడి సునితామహేందర్‌రెడ్డి, ప్రజాప్రతినిధులను మండల కేంద్రంతో పాటు మండల అభివృద్ధికి సహకరించాలని మండల ప్రజలు కోరారు.

## భర్తను కడతెర్చిన భార్య

(మొదటి పేజీ తరువాయి..)

చెందిన దాసరి వెంకటయ్య(55)గా గుర్తించి అఉముల మండలం పులిమామిడి గ్రామంలో ఉంటున్న మృతుడి కుటుంబ సభ్యులకు సమాచారం అందించి కేసును విచారించగా దాసరి వెంకటయ్య తన భార్య సుగుణమ్మకు ఏర్పడిన మనస్పర్ధల కారణంగా ఒక సంవత్సరం కాలంగా వేరు వేరుగా ఉంటున్నారు. మృతునికి ముగ్గురు కుమార్తెలు, ఒక కొడుకకు ఉండగా ముగ్గురు కుమార్తెల వివాహం అయింది. ఇటీవల తరుచూ భార్య సుగుణమ్మ,కుమారుడు కోటేష్ వెంకటయ్య పేరు మీద ఉన్న ఎకరం భూమిని అమ్మమని అడుగుతున్న భర్త వెంకటయ్య దానికి నిరాకరించడంతో వెంకటయ్యను చంపితే ఎకకరం భూమి అమ్ముకోవచ్చని అదే విధంగా వితంతు ఫించన్, రైతు భీమా వస్తుందని తల్లి కొడుకు పథకం వేసి వారు చంపే ధైర్యం లేక పక్కనే ఉన్న మారేపల్లి గ్రామానికి చెందిన అనుముల మహేష్ అనే వ్యక్తిని అశ్రయించారు. భర్త వెంకటయ్యను చంపడానికి లక్ష రూపాయల ఒప్పదం చేసుకొని బయానాగా 15వేల రూపాయలు ఇచ్చారు. పథకం ప్రకారం ఈనెల 14వ తేదీన తల్లి, కుమారుడు పథకాన్ని అమలు పరిచేందుకు గాను కుమారుడు కోటేష్ తండ్రి వెంకటయ్యను డప్పు ఇప్పిస్తానని రమ్మని కోరగా తండ్రి పులిమామిడిలోని వారి ఇంటికి వచ్చాడు. మధ్యాహ్నం నుంచి మృతునికి మద్యం తాపుతూ సాయంత్రం బైక్‌పై కుమారుడు తండ్రిని ఎక్కించుకొని నల్లగొండ రహదారిలోని స్టేజీ వద్దకు రాగా అప్పటికే అక్కడ కారుతో వేచి ఉన్న అనుముల మహేష్ మృతుడు వెంకటయ్యను కొడుకు కోటేష్‌లను కారు ఎక్కించుకొని మారేపల్లి వైపు ఉన్న వరద కాల్వ కట్టపైకి వెళ్లి వెంకటయ్యకు బాగా మద్యం తాపించి మద్యం మత్తులో ఉండగా అతని టవల్‌తో మెడకు బిగించి ఊపిరాడకుండా చేసి చంపేసి అనుమానం రాకుండా అనుముల నుంచి చినఅనుముల వెళ్లే దారిలో మృతదేహాన్ని పడేసి సాక్ష్యాలను మాయం చేయడానికి ఒంటిపై పంచ, ఉపయోగించిన టవల్‌ను తీసుకొని వెళ్లి సుగుణమ్మకు అందజేశారు. సదరు నేరస్థులు నల్లగొండ నుంచి పులిమామిడి వస్తున్నారన్న సమాచారం మేరకు పులిమామిడి స్టేజీ వద్ద అరెస్ట్ చేసి కేసులోని ముగ్గురు నిందితులను రిమాండ్‌ఖు పంపినట్లు కేసును తొందరగా చేధించిన సీఐలు సురేష్‌కుమార్, నాగరాజు, ఎస్.ఐ. క్రాంతికుమార్‌లను అభినందించి రివార్డు కోసం ఉన్నతాధికారులకు నివేదిస్తానని తెలిపారు.

## గ్రంథాలయాలు విజ్ఞాన బాండాగారాలు

(మొదటి పేజీ తరువాయి..)

ముఖ్య అతిథిగా హాజరయి మాట్లాడారు.సమాజం విజ్ఞానదాయకంగా ఎదగాలంటే గ్రంథాలయాలు ఎంతో అవసరమని అన్నారు.పఠనం జీవితానికి నాణ్యతను జోడిస్తుందని, విద్యార్థులు బాల్యం నుండే పుస్తక పఠనం అలవాటు చేసుకుంటే అది వారి భవిష్యత్తుకు మేధో కార్యకలాపంగా పని చేస్తుందని అన్నారు.గ్రంథాలయాలు భారత స్వాతంత్ర్యోద్యమంలో పోరాటాలను ప్రజలకు సమాచారం చేరవేయడానికి ఎంతగానో ఉపయోగపడ్డాయని అన్నారు.గ్రంథాలయాల అభివృద్ధికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు.పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే అభ్యర్థులకు గ్రంథాలయాల్లో మంచి విలువైన పుస్తకాలు ఉన్నాయని వాటిని సద్వినియోగం చేసుకుని ఉన్నత లక్ష్యాలను సాధించాలని అయన కోరారు.ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా ఆధునిక పోకడలు సంతరించుకుంటున్నాయన్నా అందుకు తగినట్లుగానే జిల్లాలో లైబ్రరీలు కూడా రూపం మార్చుకుంటున్నాయన్నారు.వారోత్సవాల సందర్భంగా నిర్వహించిన పోటీలలో గెలుపొందిన విద్యార్థినీ విద్యార్థులకు బహుమతులు అందజేశారు.కార్యక్రమంలో ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి, జడ్పీ చైర్మన్ బండ నరేందర్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ రేగట్టె మల్లికార్జున్ రెడ్డి, రాష్ట్ర గ్రంథాలయ మాజి చైర్మన్ జెల్లా మార్కండేయులు, జిల్లా మాజి చైర్మన్ గాదె నిరంజన్ రెడ్డి, గ్రంథాలయ కార్యదర్శి బాలమ్మ, సిబ్బంది కట్ట నాగయ్య, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంజనీరింగ్ విభాగం నుండి నడపబడుతున్న పనులు ఆమోదయోగ్యంగా జరగాలి

**-పాఠశాలల్లో నెలకొన్న ప్రతి మరమ్మత్తు పనులను పూర్తిచేయాలి**

**-ఐటిడిఏ పీవో గౌతమ్‌పోట్రు**



భద్రాచలం ప్రభాతవార్త: గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏజెన్సీ గ్రామాలలో ఇంజనీరింగ్ విభాగం నుండి నడపబడుతున్న పనులు ఆమోదయోగ్యంగా జరగాలని ఎటువంటి ఫిర్యాదులు రాకుండా చూడాలని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి గౌతం పోట్రూ సంబంధిత ఇంజనీరింగ్ శాఖ అధికారులను ఆదేశించారు. సోమవారం తన చాంబర్లో ఇంజనీరింగ్ అధికారులతో సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ముఖ్యంగా ఆశ్రమ పాఠశాల, గురుకులాలకు సంబంధించిన అన్ని పనులు విద్యార్థులకు ఇబ్బందులు లేకుండా అన్ని రకాల సౌకర్యాల ఉండే విధంగా చూడాలని, చలికాలం నడుస్తున్నందున ప్రతి పాఠశాలల్లో విషపూరితమైన క్రిమికీటకాలు వచ్చే అవకాశం ఉన్నందున ఎటువంటి చిన్న చిన్న మరమత్తులు ఉన్న వెంటనే చేయించాలని ఆదిశగా డిఇలు, ఏఈలు వారి పరిధిలో ఉన్న పాఠశాలను ప్రతిరోజు పర్యవేక్షించి ఉపాధ్యాయులు సూచించిన విధంగా ఎక్కడ మరమ్మతులు ఉన్నా వెంటనే రిపేర్లు చేయించాలని ఆయన అన్నారు. అంతకుముందు గిరిజన సంక్షేమ శాఖ ఛీఫ్ ఇంజనీర్ శంకర్ వారి కార్యాలయంలో డీఈలు, ఏఈలతో ప్రత్యేక సమావేశం నిర్వహించి ఏజెన్సీ ఏరియాలో ఉన్న గిరిజన సంక్షేమ శాఖ సంబంధించిన ప్రతి పనులు గిరిజనులకు గానీ, పాఠశాలలో చదువుతున్న పిల్లలకు గాని, ఇబ్బందులు లేకుండా పనులు సకాలంలో జరిగే విధంగా చూడాలని, పనుల విషయంలో మాత్రం జాప్యం జరగకూడదని అందుకు సంబంధిత ఈఈ ట్రైబల్ వెల్ఫేర్ ప్రత్యేక శ్రద్ధ తీసుకొని సంబంధిత డీఈలకు, ఏఈలకు ఎప్పటికప్పుడు ఆదేశాలు జారీ చేస్తూ పనులు సక్రమంగా జరిగేలా చూడాలని ఆయన అన్నారు. ఇంజనీరింగ్ శాఖ సంబంధించిన పనుల విషయంలో ఎటువంటి ఫిర్యాదులు రాకుండా చూడవలసిన బాధ్యత మన పైన ఉందని, అందరం మన పనులు సక్రమంగా నిర్వహించి ఏజెన్సీ గ్రామాల్లో ఉన్న గిరిజనులకు పాఠశాలకు సంబంధించిన విద్యార్థులకు, ఉపాధ్యాయులకు అలాగే ఆ గ్రామంలోని ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో చీఫ్ ఇంజనీర్ శంకర్రావు, ఈఈ ట్రైబల్ వెల్ఫేర్ తానాజీ, డీఈ రాములు, ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని డీఈలు, ఏఈలు పాల్గొన్నారు.

## భూగర్భ జలాలు.. పుష్కలం

మొదటి పేజీ తరువాయి...

ఈ యాసంగిలో వరి పంటతో పాటు ఆరుతడి పంటల సాగు పై కూడా రైతులు దృష్టి సారించినట్లు అధికారులు చెబుతున్నారు. ఖరీఫ్ సీజన్‌లో సైతం వరి పంట దిగుబడులు ఆశించినంతగా ఎక్కువగా రావడంతో రైతులు ఆనందంలో ఉన్నారు. రైతులు వరి ధాన్యంను తీసుకవస్తే, ధాన్యం కేంద్రాలు పూర్తిగా నిండిపోవడంతో, స్థలం లేక రైతులు ఇబ్బందులు పడుతున్నారు. ఈ యాసంగిలో సైతం వరి పంట దిగుబడులు ఆధికంగా వస్తాయని అంచనాలో అధికారులు, రైతులు ఉన్నారు. ఏది ఏమైనా భూగర్భ జలాలు పెరగడంతో సాగు నీటి కోసం రైతులు పడే కష్టాలు తొలిగిపోయాయని పలువురు రైతులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

## కన్నుల పండువగా కోటి దీపోత్సవం

మేళ్ళచెరువు నవంబర్ 21 ప్రభాతవార్త

స్థానిక శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో కార్తీక మాసోత్సవాల కార్యక్రమాలలో భాగంగా కార్తీక సోమవారం కోటిదీపోత్సవ కార్యక్రమం, దీపప్రార్థనలు, వాహనసేవలు, భజనలు, విశేష అర్చనలు కన్నుల పండువగా జరిగాయి. శ్రీఇష్టకామేశ్వరి సమేత శ్రీస్వయంభు శంభులింగేశ్వరస్వామి వారి ఆలయంలో పంచామృత అభిషేకములు, మహన్యాస పూర్వక రుద్రాభిషేకములు, హారతులు, గుడిసేవలు, అన్నప్రసాద వితరణ, విశేష అర్చనలు అత్యంత వైభవంగా జరిగాయి. హుజూర్‌నగర్ శాసన సభ్యులు శానంపూడి సైదిరెడ్డి దంపతులు స్వయంభు శివలింగమును దర్శించుకున్నారు. ఎమ్మెల్యే దంపతులను ఆలయ మర్యాదలతో ఆశీర్వదించి సత్కరించారు. ఈ కార్య క్రమాలలో కార్యనిర్వహణ అధికారి గుజ్జుల కొండారెడ్డి, సర్పంచ్ పందిళ్లపల్లి శంకరరెడ్డి, నరగిరినాధుని నర్సింహాచార్యులు, కొంకపాక వెంకటేశ్వరశర్మ, శివవిష్ణువర్ధనశర్మ, శివధనుంజయశర్మ, కొండారెడ్డి, నర్సింహారెడ్డి, వెంకటరెడ్డితోపాటు ప్రజా ప్రతినిధులు, ధర్మకర్తలు, భారీ సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## శివనామస్మరణతో మార్మోగిన చెర్వుగట్టు

నార్కెట్‌పల్లి , నవంబర్ 21 ప్రభాతవార్త

తెలంగాణ శ్రీశైలంగా విరాజిల్లుతున్న నార్కట్పల్లి మండలలోని చెర్వుగట్టు గ్రామంలో స్వయంభువుగా వెలసిన శ్రీశ్రీ పార్వతీ జడల రామలింగేశ్వర స్వామి ఆలయంలో కార్తీక మాసం చివరి సోమవారం సందర్భంగా భక్తులు పోటెత్తారు.జన సంద్రాన్ని తలపించిన గట్టు శివనామస్మరణతో మార్మోగింది.సుదూర ప్రాంతాలనుండి భక్తులు శనివారం, ఆదివారం మరియు సోమవారం రోజులలో అధిక సంఖ్యలో తరలి వచ్చి స్వామివారిని దర్శించుకున్నారు.ఆదివారం ఏకాదశి, సోమవారం ద్వాదశి కలిసి రావడం మరో విశేశం కావడంతో భక్తుల రద్దీ అధికంగా ఉంది.స్వామి వారి దర్శనానికి భక్తులు క్యూలైన్లలో బారులు తీరి పంచాక్షరీ మంత్రాన్ని ఉచ్చరిస్తూ వేచి ఉన్నారు.సోమవారం నిత్యకైంకర్యాలలో భాగంగా స్వామి వారి గర్భాలయంలో నిజాభిషేకం అనంతరం భక్తులు సామూహిక అభిషేకములు, సత్యనారాయణ సావ్మఇ వ్రతాలను అత్యంత భక్తిశ్రద్దలతో ఆచరించారు.తెల్లవారుఝామునే మహిళలు కార్తీక దీపాలను వెలిగించి స్వామి వారిని కొలుచుకుని తమ మొక్కులు తీర్చుకున్నారు.వెన్నులు వణికించే చలిని కూడా లెక్కచేయకుండా కోనేరుని చల్లని నీటితో స్నానాలు చేసి కార్తీక దీపాలను వెలిగించి స్వామి వారి అభిషేకములలో పాల్గొన్నారు భక్తులు. కార్యక్రమాలలో వివిధ గ్రామాల సర్పంచ్‌లు,పాల్గొన్నారు.

## కార్యాలయ సహాయకులు లక్ష్మణ్ మరణం బాధాకరం

**-ఐటిడిఏ ఏపీవో డేవిడ్‌రాజ్**

భద్రాచలం(ఐటిడిఏ), ప్రభాతవార్త: ఐటిడిఏ కార్యాలయంలో దాదాపు 30 సంవత్సరాలుగా కార్యాలయం సహాయకులుగా విధులు నిర్వహించిన ఊయిక లక్ష్మణ్ అనారోగ్య సమస్యలతో బాధపడి మరణించడం చాలా బాధాకరమని ఐటిడిఏ సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్‌రాజ్ అన్నారు. సోమవారం మధ్యాహ్నం భద్రాచలంలోని శ్రీనివాస నర్సింగ్ హోమ్‌లో చికిత్స పొందుతూ లక్ష్మణ్ మరణ వార్త తెలియగానే ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి గౌతమ్ పోట్రు ఆదేశాల మేరకు ఆసుపత్రికి ఐటిడీఏ పరిపాలన అధికారి, సిబ్బందితో వెళ్లి ఆయన భౌతికయాన్ని సందర్శించి ఆయన దహన సంస్కారాలను సంబంధించి ఖర్చులను వారి కుటుంబ సభ్యులకు అందజేసి వారిని పరామర్శించారు. తనకు రావాలసిన అన్ని రకాల బెనిఫిట్లను అందజేస్తామని, అలాగే వారి కుటుంబాన్ని పోషించడానికి అర్హతను భట్టి ఐటిడిఏ కార్యాలయంలో ఉద్యోగ భద్రత కల్పిస్తామని ఆయన అన్నారు. ఐటిడిఏ మేనేజర్ ఆదినారాయణ, కార్యాలయంలోని డ్రైవర్లు, కార్యాలయ సహాయకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ అవార్డుకు హరున్‌ఖాన్

**భువనగిరి, నవంబర్ 21 ప్రభాతవార్త :**

ఏపిజె అబ్దుల్ కలాం నేషనల్ అవార్డును సోమవారం దివంగత మహ్మద్ హరున్ ఖాన్‌కు దక్కగా అతని భార్య మర్యం ఖాన్ అవార్డును అందు కున్నారు. అబ్దుల్ కలాం నేషనల్ అవార్డు 2022 సంవత్సరానికి గాను పట్టణంలోని కాన్స్ నర్సింగ్ హోం వ్యవస్థాపకులు దివంగత మహ్మద్ హరున్ ఖాన్‌కు ప్రకటించారు. న్యూఢిల్లీలో జరిగిన ఆలిండియా బహుజన రైటర్స్ మూడవ నేషన్ కాన్ఫరెన్స్‌లో బహుజన సాహిత్య అకాడమి జాతీయ అధ్యక్షులు నల్ల రాదకృష్ణ, జాతీయ ప్రధాన కార్యదర్శి యు.సుబ్రమణ్యం చేతుల మీదుగా అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా రాధకృష్ణ మాట్లాడుతూ ఎస్సి,ఎస్టి, బిసి,మైనార్టీల సాహిత్యాన్ని ముందుకు తీసుకు పోవడం కోసం బహుజన సాహిత్య అకాడమీ వారు ప్రతీ యేట ప్రజా ఉద్యమకారులకు, సంఘ సేవకులకు, కవులకు, రచయితలకు ఈ అవార్డులు అంద జేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిల్లీ రాష్ట్ర అధ్యక్షులు అన్వీర్‌సింగ్ పర్వా, నేషనల్ కోఆర్డినేటర్ ఎం.విజయ లలిత, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎం.ఎం. గౌతం, రాష్ట్ర కమిటి సభ్యులు గీత దయాకర్‌రావు, మహ్మద్ మూసాఖాన్, మహ్మద్ ఫిరోజ్‌ఖాన్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రపంచ మత్స్యశాఖ దినోత్సవం

**భువనగిరి, నవంబర్ 21 ప్రభాతవార్త :**



స్థానిక వెటర్నరీ హాస్పిటల్‌లో ప్రపంచ మత స్యశాఖ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా ఫిషరీస్ అధికారి రాజారామ్ పాల్గొని మాట్లాడుతూ మత్స్యశాఖ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. గంగపుత్రులు ప్రభుత్వం ద్వారా పంపిణి చేస్తున్న చేప పిల్లలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారుఎ. జిల్లాలో మార్కెట్ ఏర్పాటుకు తనవంతు కృషి చేస్తానని హామి ఇచ్చారు. ఈ కార్య క్రమంలో జిల్లా అధ్యక్షులు యాట సత్యనారాయణ ముదిరాజ్, సంఘం జిల్లా అధ్యక్షులు గౌటి లక్ష్మణ్, నర్ల నర్సింగ్‌రావు, రవి నాయక్, నర్సింహ రావు తదితరులు పాల్గొన్నారు.

# జీవన ప్రమాణపత్రం దరఖాస్తుల ఆహ్వానం

**భువనగిరి, నవంబర్ 21 ప్రభాతవార్త :**

స్వాతంత్ర సమరయోధులు పెన్షన్ దారులు నడవలేని పరిస్థితిలో ఉన్న వృద్దులకు తపాల శాఖ ద్వారా జీవన ప్రమాణపత్రాన్ని అందించడం జరుగుతుందని తపాల శాఖ అదనపు అధికారి కె.భూమయ్య ఒక ప్రకటనలో తెలిపారు. విశ్రాంత ఉద్యోగులు, స్వాతంత్ర సమరయోధులు అనారోగ్య పరిస్థితిలో ఉన్నట్లైతే దగ్గరలోని తపాల శాఖ కార్యాలయ సిబ్బంది నేరుగా మీ ఇంటికే వచ్చి జీవన ప్రమాణపత్రాన్ని ప్రింట్‌ఔట్ చేసి అందిస్తారని సర్వీస్ చార్జ్ కింద రూ.70 చెల్లిస్తే సరిపోతుందన్నారు. నవంబర్, డిసెంబర్ నెలలో విశ్రాంత ఉద్యోగులు తాము ఇంకా బ్రతికే ఉన్నామని కార్యాలయం నుంది దృవీకరణ పత్రం పొందాల్సి ఉండగా అలాంటి విశ్రాంతి ఉద్యోగుల ఇంటికి అవసరమైన దృవపత్రాలు చూపిస్తే డిజిటల్ లైవ్‌పత్రాన్ని అందజేస్తామన్నారు. జీవన ప్రమాణపత్రం కొరకు నమోదు చేసుకోవాలని సూచించారు. వివరాలకు దగ్గరలో ఉన్న తపాల కార్యాలయంలో ఫోన్ చేసి చిరునామ చెబితే చాలు సిబ్బంది ఇంటికి వచ్చి డిజిటల్ లైవ్ సర్టిఫికెట్ అందజేస్తామని తపాల పర్యవేక్షకులు భూమయ్య తెలిపారు.

# ముదిరాజుల హక్కుల సాధనకు ఐక్యంగా ఉద్యమించాలి

**భూదాన్‌పోచంపల్లి, నవంబర్ 21 ప్రభాతవార్త :**

ముదిరాజుల హక్కుల సాధనకు ముదిరాజులంతా ఐక్యం కావాలని ముదిరాజ్ సంఘం రాష్ట్ర కార్యదర్శి పెంట నర్సింహ అన్నారు. సోమవారం ప్రపంచ మత్స్యకార్మిక దినోత్సవం సందర్భంగా పోచంపల్లి పురపాలక కేంద్రంలో నేతాజి చౌరస్తా నుండి అంబేద్కర్ విగ్రహం వరకు బారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘ రాష్ట్ర కార్యదర్శి పెంట నర్సింహ, జిల్లా ఉపాధ్యక్షులు శెట్టి శ్రీనివాస్ హాజరై మాట్లాడుతూ ముదిరాజులు అనేక రంగాల్లో వెనుకబడి ఉన్నారని, రాజకీయంగా,ఆర్థికంగా ఎదగాలంటే ముదిరాజునలు ఐక్యం కావాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ముదిరాజ్ మహాసభ అధ్యక్షులు గుండ్ల బాస్కర్, మత్స్యకార్మిక అద్యక్షులు చక్క వెంకటేశ్, మున్సిపల్ ముదిరాజ్ అధ్యక్షులు పొనమోని సహదేవ్, గవ్వల నర్సింగ్‌రావు, జింకల బస్వయ్య, గుండ్ల రమేష్, పెద్దబోయిన రామకృష్ణ, లింగస్వామి, అంజనేయులు, అశోక్, బాలయ్య, సత్తయ్య, వీరయ్య, రాజు, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

# బోధ వ్యాధి కిట్ల పంపిణి

**మోటకొండూర్, నవంబర్ 21 ప్రభాతవార్త :**



మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సర ్పంచ్ వడ్డెబోయిన శ్రీలత, వైద్యాధికారి డాక్టర్ రాజేంద్రనాయక్ ఆద్వ ర్యంలో బోధ వ్యాధికి కిట్లను సోవ ంవారం పంపిణి చేశారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ బోధ వ్యాది కిట్టులో ఒక టబ్బు, మగ్గు, సబ్బు, టవల్, రెండు ఆయింట ్మెట్లు బోద వ్యాది గ్రస్తులు వీటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. మొత్తం 90 మంది వ్యాదిగ్రస్తులకు అందజేసినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శ్రవంతి, హెచ్ఈఓ ప్రవీణ్‌కుమార్, పిహెచ్ఎన్ దేవవర, మాజి సర్పంచ్ బుగ్గ శ్రీశైలం, మండల కోఆప్షన్ సభ్యులు ఎండి.బురాన్, సిబ్బంది కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మైనార్టీ రిజర్వేషన్ తగ్గిస్తే ఉద్యమమే : అతహార్

**భువనగిరి, నవంబర్ 21 ప్రభాతవార్త :**

దివంగత ముఖ్యమంత్రి మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ముస్లిం మైనార్టీలకు విద్య,ఉద్యోగాల్లో కల్పించిన 4 శాతం రిజర్వేషన్‌లు తగ్గిస్తే ఊరుకునేదిలేదని వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ జిల్లా అధ్యక్షులు మహ్మద్ అతహార్ రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. జిల్లా కేంద్రంలో ఆయన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ కేసిఆర్ ప్రభుత్వం ముస్లిం రిజర్వేషన్ 3 శాతానికి తగ్గించే ఆలోచనలో ఉన్నారని, ఒకవేళ అలాచేస్తే రా ష్ట్రవ్యాప్తంగా ముస్లిం మైనార్టీలు ఏకమై పెద్దఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు. 2014 ఎన్నికల సమయంలో కెసిఆర్ తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తర్వాత ముస్లిం మైనార్టీ రిజర్వేషన్‌లు 4 శాతం నుండి 12 శాతం పెంచుతామని దొంగ హామీలు ఇచ్చి గద్దెనెక్కిన తెరాస ప్రభుత్వం ఎనిమిది



సంవత్సరాలు గడిచినా దాని ఊసే ఎత్తడంలేదని దుయ్యబట్టారు. తక్షణమే కెసిఆర్ రిజర్వేషన్‌లు తగ్గించే విషయం ఉపసంహరించుకుని 12 శాతం అమలు చేసే ప్రకటన విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా మైనార్టీ సెల్ అద్యక్షులు షకీల్, పట్టణ అధ్యక్షులు సాయినివాస్, పట్టణ మైనార్టీసెల్ అధ్యక్షులు వాహెద్, ఇర్ఫాన్ తదితరులు పాల్గొన్నారు.

# కళ్యాణలక్ష్మి నిరుపేదలకు గొప్ప వరం

**గుండాల, నవంబర్ 21 ప్రభాతవార్త :**



కళ్యాణలక్ష్మి పథకం గ్రామీణ నిరుపేదలకు గొప్ప వరంలాంటిదని జిల్లా కోఆప్షన్ సభ్యులు ఎండి.ఖలీల్ అన్నారు. మండలంలోని పెద్దపడిశాల, వసా ్తకొండూర్, బండకొత్తపల్లి గ్రామాల్లో కళ్యాణలక్ష్మి చక్కుల పంపిణిలో పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిలువ నీడ లేని నిరుపేదలను అక్కున చేర్చుకోవడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ కళ్యాణ లక్ష్మి, షాదిముబారక్ కార్యక్రమానికి అంకురార్పన చేస్తే అర్హులైన లబ్ది దారులకు సకాలంలో చెక్కులు అందేలా స్థానిక ఎమ్మెల్యే గొంగిడి సునితా మహేందర్‌రెడ్డి అర్హనిశలు కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు రావుల మల్లేశం, పిట్టల హేమలత పూర్ణచందర్, గోపాల్‌దాస్ బిక్షమమ్మ, నాయకులు జంపాల కొమురయ్య, పిట్టల పూర్ణచందర్, సంతోష్‌రెడ్డి, సోమయ్య, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# పైలేరియా వ్యాదిగ్రస్తులకు ఆసరా పెన్షన్‌లు

**మోత్కూర్, నవంబర్ 21 ప్రభాతవార్త :**

పైలేరియా వ్యాధితో బాధపడుతున్న వారిని గుర్తించి వారికి ఆసరా పెన్షన్స్‌కు ఎంపిక చేయడం జరుగుతుందని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అదికారి డాక్టర్ కె.మల్లికార్జున్‌రావు తెలిపారు. సోమవారం మోత్కూర్ మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జిల్లా కలెక్టర్ శ్రీమతి పమేలా సత్పతి ఆదేశాల మేరకు పైలేరియా వ్యాదిగ్రస్తుల గుర్తింపు శిభిరంను నిర్వహించారు. గుండాల, అడ్డగూడూర్, మోత్కూర్, వేములకొండ, వెల్వర్తి, ఆత్మకూర్ ప్రాథమిక ఆరోగ్య పరిధిలో గల పైలేరియా వ్యాధితో బాధపడుతున్న వ్యాధిగ్రస్తులను గుర్తించి వారికి ఆసరా పెన్షన్స్ ఇప్పించడం కోసం కృషి చేస్తున్నట్లు, పైలేరియా వ్యాది గురించి అవగాహన కల్పిస్తున్నట్లు డాక్టర్ మల్లికార్జున్‌రావు తెలిపారు. మోర్డుటి మేనేజ్మెంట్ కిట్లు వాడే విధానం గురించి తెలియజేస్తున్నామని ఈ కార్యక్రమంలో 205 మందికి పరీక్షలు నిర్వహించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా మలేరియా అధికారి డాక్టర్ పి.వినోద్, డాక్టర్ అనీల్‌రెడ్డి, వైద్యాధికారులు డాక్టర్ శ్రవణ్, డాక్టర్ శివవర్మ, పల్లె దవఖాణ వైద్యాధికారులు మరియు ఏఎంఓ సబ్ యునిట్ ఆఫీసర్లు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# చెరువు వద్ద వ్యర్థాలను తొలగించి మున్సిపల్ సిబ్బంది

**భువనగిరి, నవంబర్ 21 ప్రభాతవార్త :**



భువనగిరి పట్టణంలో స్థానిక చెరువు కట్ట వద్ద ఉన్న వ్యర్థాలను గమణించి మున్సిపల్ కమీషనర్ బి.నాగిరెడ్డి అట్టి వ్యర్థాలను శుభ్రం చేయించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ అందరూ తమవంతు బాధ్యతగా స్వచ్ఛతా కార్యక్రమం చేపట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో శాని టేషన్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# సోమప్పలో సామూహిక సత్యనారాయణస్వామి వ్రతాలు

**నేరేడుచర్లరూరల్ నవంబర్ 21 ప్రభాతవార్త**

నేరేడుచర్ల మండలంలోని బూర్గులతండా గ్రామపంచాయితీ పరిధిలోని చారిత్రక శ్రీభృగుమాలిక సోమప్ప సోమేశ్వర దేవాలయంలో కార్తీకమాసం సందర్భంగా సోమవారం సామూహిక సత్యనారాయణస్వామి వ్రతాలు నిర్వహించినట్లు ఆలయ కమిటి చైర్మన్ రాచకొండ శ్రీనివాసరావు తెలిపారు. వేదమంత్రాలతో, భక్తి శ్రద్ధలతో సాంప్రదాయబద్ధంగా ఆలయ పూజారి ఇరువంటి శ్రీనివాసశాస్త్రి నిర్వహించారు. ఈ కార్య క్రమంలో వేద పండి తులు సంతోష్‌కుమార్, కల్లూరు వీరరాఘవయ్య తదితరులు పాల్గొన్నారు.



# ఉద్యమాలతోనే ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కారం

### - టిఎస్ యుటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చావా రవి

*నేరేడుచర్లటౌన్ నవంబర్ 21 ప్రభాతవార్త*




ఉద్యమాలతోనే ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కారం అవుతాయని రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చావా రవి అన్నారు. నేరేడుచర్లలో జరుగుతున్న టిఎస్ యుటిఎఫ్ జిల్లా మహాసభల రెండవ రోజు సోమవారం జిల్లా అధ్యక్షుడు సిరికొండ అనిల్‌కుమార్ అధ్యక్షతన జరిగిన ప్రతినిధుల సభకు ముఖ్య అతిథిగాపాల్గొని ప్రసంగిస్తూ తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావం నుండి గత 8 సంవత్సరాలుగా రాష్ట్రంలో ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణకు, ఉపాధ్యాయ సంక్షేమానికి విద్యార్థులకు నాణ్యమైన, సమానమైన విద్యాబోధన అందించుటకు స్వతంత్ర పోరాటాలతోపాటు ఐక్య ఉద్యమాల నిర్మాణంలో టిఎస్ యుటిఎఫ్ ముందుందని పేర్కొన్నారు. తెలంగాణరాష్ట్రంలో విద్యా రంగంలో ఉన్న దీర్ఘకాలిక సమస్యల పరిష్కారమే లక్ష్యంగా నిరంతర ఉద్యమాలు చేపడుతున్నప్పటికీ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని, ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలన్నీ సంఘటితమై ఐక్య ఉద్యమాలుచేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో 33 జిల్లాలకుగాను 12 జిల్లాలకు మాత్రమే రెగ్యులర్ జిల్లా విద్యాధికారులున్నారని, 56 ఉప విద్యాధికారి పోస్టులు ఖాళీగా ఉన్నాయని, 88 మండల విద్యాధికారుల పోస్టులు మంజూరు చేయాలని, ఖాళీగా ఉన్న ప్రధానోపాధ్యాయులు, స్కూల్ అసిస్టెంట్ల పోస్టులను పదోన్నతులతో భర్తీ చేయాలన్నారు. పిఆర్‌సి 2020కి సంబంధించి పెండింగ్‌లో ఉన్న ఇతర అలవెన్సులు, జివోలను విడుదల చేయాలని, కాంట్రాక్ట్ ఉద్యోగులకు కనీస వేతనం అమలు చేయాలని కోరారు. ఈ సమావేశంలో టిఎస్ యుటిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సిహెచ్. రాములు, రాష్ట్ర కార్యదర్శి వి.నాగమణి, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్.సోమయ్య, జిల్లా ఉపాధ్యక్షులు పి.శ్రీనివాసరెడ్డి, కె.అరుణ, భారతి, కోశాధికారి బి.వెంకటయ్య, జిల్లా కార్యదర్శులు సయ్యద్, యాకయ్య, వీరారెడ్డి, వెంకన్న, దామోదర్, రవీందర్, స్వాతిరెడ్డి, నాగేశ్వరరావు, సోమయ్య, కమల, రమేష్, ఆహ్వాన సంఘం అధ్యక్షులు నాగండ్ల నర్సింహారావు, కోశాధికారి సాంబయ్య, జనార్ధన్, అనిల్‌కుమార్, బాలు, క్రాంతిప్రభ, శేఖర్‌రెడ్డి, శ్రీనివాసాచారి, కృష్ణయ్య, అక్కయ్యబాబు, సైదిరెడ్డి, కోటేశ్వరరావు, శీనయ్య, వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

## రూ.50 లక్షలతో ఏఎస్‌టిఎఫ్ నిధులతో సిసి రోడ్డు పనులు ప్రారంభం

*నేరేడుచర్లరూరల్ నవంబర్ 21 ప్రభాతవార్త*

నేరేడుచర్ల మండలం పెంచికల్‌దిన్న గ్రామం నుండి తెలగరామయ్యగూడెం ద్వారా గంటవారిగూడెం వెళ్లేందుకు రూ.50 లక్షల ఎఫ్‌డి నిధులతో సిసి రోడ్డు పనులను సుంకర వాణి శ్రీరామ్మూర్తి, ఎంపిటిసి ఎల్లబోయిన లింగయ్య పనులు ప్రారంభం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శాసన సభ్యులు శానంపూడి సైదిరెడ్డి దృష్టికి రోడ్డు సమస్యను తీసుకుపోగా వెంటనే ఆయన రూ.50 లక్షలు రోడ్డు నిర్మాణానికి మంజూరు చేయించారు. ఈ కార్యక్రమంలో సహకార సంఘం చైర్మన్ ఇంజమూరి శ్రీకాంత్, మాజీ చైర్మన్ సోమగాని మురళి, మాజీ సర్పంచ్ కోడి పెదసోములు, సుంకరి వెంకటేశ్వరరావు, హరీష్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధులకు దుప్పట్లు పంపిణీ

*నడిగూడెం నవంబర్ 21 ప్రభాతవార్త*



కార్తీక మాసం సందర్భంగా మండలకేంద్రమైన నడిగూడెంకు చెందిన దివ్వెల శ్రీనివాస్ కుటుంబ సభ్యులు ఇందిరవృద్ధ అనాధ ఆశ్రమంలో సోమవారం వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేశారు. కార్తీకమాసం కావడంతో దుప్పట్లను అందజేసి పండ్లు కూడా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సత్యనారాయణ, నరేందర్, రామారావు, సురేష్, నాగలక్ష్మి, ఉపేందర్, సుధీర్‌కుమార్, నాగేందర్, వెంకటేష్, ఆశ్రమం నిర్వాహకులు విజయమ్మ తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలల సమస్యల పరిష్కారానికి కృషి

### - వైస్ చైర్‌పర్సన్ శ్రీలతారెడ్డి

*నేరేడుచర్లటౌన్ నవంబర్ 21 ప్రభాతవార్త*



ప్రభుత్వ పాఠశాలలో సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని నేరేడుచర్ల మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ చల్లా శ్రీలతారెడ్డి అన్నారు. ఆమె ఇటీవల స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేయగా విద్యార్థినిలు మూత్రశాలలు శుభ్రపరుచుటకు పారిశుద్ధ్య కార్మికుడు లేని విషయం ఆమె దృష్టికి తేగా విద్యార్థినిల ఇబ్బందినిగమనించి పారిశుద్ధ్య కార్మికునికి ప్రతి నెల తన సొంత ఖర్చులతో వేతనం ఇస్తానని ఇచ్చిన హామీ మేరకు సోమవారం రెండు నెలల వేతనం అందించి విద్యార్థినీ, విద్యార్థులతో కలిసి భోజనం చేసిన సందర్భంగా మాట్లాడుతూ పాఠశాలలో ఏమైనా సమస్యలున్నా తన దృష్టికి తీసుకు రావచ్చన్నారు. విద్యార్థులు క్రీడలలోను, విద్యలోను రాణించాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## విజేతలకు బహుమతులు ప్రధానం

*నేరేడుచర్లటౌన్ నవంబర్ 21 ప్రభాతవార్త*

గ్రంధాలయ వారోత్సవాల్లో భాగంగా నేరేడుచర్ల శాఖ గ్రంధాలయంలో గ్రంధాలయ అభివృద్ధి కమిటి చైర్మన్ గుర్రం మార్కండేయ ఆధ్వర్యంలో విద్యార్థినీ, విద్యార్థులకు నిర్వహించిన వ్యాసరచన, చెస్, చిత్రలేఖనం పోటీలలో గెలుపొందిన విజేతలతో పాటు పాల్గొన్న ప్రతి విద్యార్థికి బహుమతులను నేరేడుచర్ల మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్‌చల్లా శ్రీలతారెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రంధాలయ ఉపాధ్యక్షుడు నాగండ్ల వెంకటేశ్వరరావు, గ్రంధాలయ కార్యదర్శి నక్క గిరిబాబు, సభ్యులు షేక్ బషీర్, షేక్ లతీఫ్, కాల్వ నాగయ్య, నందిపాటి మహేష్, మత్స్యశాఖ చైర్మన్ పేరబోయిన వీరయ్య, బిసి గురుకుల పాఠశాల చైర్మన్ వెంకటప్పయ్య, గ్రందాలయ సిబ్బంది హుస్సేన్, టిఆర్ఎస్ నాయకులు ఇంజమూరి రాములు, రాజేష్, కొమ్రరాజు నరేష్, ఇంజమూరి శ్రీను, భరత్‌కుమార్, ఉపాధ్యాయులు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు



## ప్రతి ఒక్కరు మరుగుదొడ్లు నిర్మించుకోవాలి

*నడిగూడెం నవంబర్ 21 ప్రభాతవార్త*



ప్రపంచ మరుగుదొడ్ల దినోత్సవం సందర్భంగా మండలంలోని తెల్లబెల్లి గ్రామంలో సోమవారం ర్యాలీ నిర్వహించారు. ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ దేవబత్తిని వెంకటనర్సయ్య మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఇండ్లలో మరుగుదొడ్లను నిర్మించుకోవాలన్నారు. సంపూర్ణ పారిశుద్ధ్య సాధనకు కృషి చేయాలన్నారు. మరుగుదొడ్ల నిర్మాణానికి ప్రభుత్వం, నిధులు మంజూరు చేస్తున్నందున సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

## గ్రంధాలయాలు ఆధునిక దేవాలయాలు

*హుజూర్‌నగర్‌టౌన్ నవంబర్ 21 ప్రభాతవార్త*

విద్యార్థుల వ్యక్తిత్వాన్ని తీర్చిదిద్ది వారి సర్వతోముఖాభివృద్ధికి దోహదపడుతూ వారి భవిష్యత్‌ను ఉజ్వలంగా ప్రకాశింపజేసే ఆధునిక దేవాలయాలు గ్రంధాలయాలు అని విశ్రాంత ఉద్యోగులు వెంకటరామిరెడ్డి అన్నారు. స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జరిగిన 55వ జాతీయ గ్రంధాలయ ముగింపు వార్షికోత్సవానికి ముఖ్య అతిధిగా ఆయన పాల్గొని మాట్లాడుతూ విద్యార్థులు కళాశాలలోని గ్రంధాలయాన్ని ఉపయోగించుకొని జీవితంలో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు. అదేవిధంగా కళాశాల ప్రధానోచార్యులు ఎం.భీమార్జున్‌రెడ్డి మాట్లాడుతూ కళాశాల గ్రంధాలయంలో అన్ని పోటీ పరీక్షలకు అవసరమైన పుస్తకాలను అందుబాటులో ఉంచామని విద్యార్థులు ఉద్యోగ సముపార్జన కొరకు వాటిని సద్వినియోగపరుచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రంధాలయ అధికారి పి.నాగరాజు, అధ్యాపకులు బి.సైదిరెడ్డి, చందా అప్పారావు, నరసింహారావు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం

*నేరేడుచర్లటౌన్ నవంబర్ 21 ప్రభాతవార్త*



ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం, ముదిరాజ్‌ల మహాసభ ఆవిర్భావ దినోత్సవాన్ని నేరేడుచర్లలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మత్స్య సహకార సంఘ చైర్మన్ పేరబోయిన వీరయ్య జెండా ఆవిష్కరించారు. అనంతరం ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టిఆర్ఎస్‌పార్టీ పట్టణ అధ్యక్షురాలు చల్లా శ్రీలతారెడ్డి మాట్లాడుతూ చెరువు సొసైటిల అభివృద్ధి కోసం గతంలో ఏ ప్రభుత్వం తీసుకురాని పథకాలు తీసుకు వచ్చి కులాలతో సంబంధం లేకుండా ప్రతి కుల ప్రాతిపదికన చెరువు సభ్యత్వం ఇచ్చి బిసి, ఎస్సీ, ఎస్టీ కులాల అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి కెసిఆర్ నిరంతరం కృషి చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు లింగనబోయిన రామకృష్ణ, శ్రీకాంత్, నందిపాటి నర్సింహ, కాసాని సైదులు, నాగండ్ల శ్రీధర్, ఆకారపు వెంకటేశ్వర్లు, మారయ్య, శంకరాచారి, గోవిందు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా నృసింహుని నిత్య కళ్యాణం

*మఠంపల్లి నవంబర్ 21 ప్రభాతవార్త*



ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మినరసింహస్వామి క్షేత్రంలోని శ్రీరాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్య కళ్యాణం అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణతంతు కార్యక్రమాన్ని వందలాది మంది భక్తుల నడుమ అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈసందర్భంగా భక్తులు కళ్యాణాన్ని తిలకించి పూజా కార్యక్రమాలలో పాల్గొని స్వామివారిని దర్శించుకొని తరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు విజయ్‌కుమార్, మటపల్లిరావు, కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు రామాచార్యులు, పద్మనాభాచార్యులు, బదరీ నారాయణచార్యులు, లక్ష్మినర్సింహమూర్తి, ఆంజనేయాచార్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆలయాలలో ఘనంగా అభిషేకాలు

*నడిగూడెం నవంబర్ 21 ప్రభాతవార్త*

కార్తీక సోమవారం పురస్కరించుకొని స్థానిక శ్రీకోదండరామస్వామి, ఆంజనేయస్వామి దేవాలయాలలో అభిషేకాలుఘనంగా నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని భగవంతుని కృపకు పాత్రులయ్యారు. కార్తీక మాసంలో చివరి సోమవారం కావడంతో అభిషేకాలలో పాల్గొన్నారు. ఆలయ అర్చకులు వరదాచార్యులు, రాజశేఖర్‌శర్మలు ఎంతో నిష్టతో పూజా కార్యక్రమాలు చేపట్టారు. దీపాలను వెలిగించారు. మండలంలోని పలు గ్రామాలలోని దేవాలయాల్లో అభిషేకాలను ఘనంగా చేపట్టారు. వేకువజాముననే తలంటు స్నానాలు ఆచరించి భక్తులు ఆలయాలకు వెళ్లి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఉపవాస దీక్షలను ఆచరించారు. తీర్థప్రసాదాల వినియోగంతో కార్యక్రమం ముగిసింది.

## సిసి రోడ్ల నిర్మాణం పర్యావేక్షణ

భువనగిరి, నవంబర్ 21 ప్రభాతవార్త :



పట్టణంలోని టియుఎఫ్ఐడి నిధుల ద్వారా 16వ వార్డులో నిర్మిస్తున్న సిసి రోడ్డు అభివృద్ధి పనులను సోమవారం మున్సిపల్ చైర్మన్ ఎన్నబోయిన అంజ నేయులు పర్యవేక్షించారు. ఈ సందర్భంగా కాంట్రాక్టర్‌ను నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ పనులను సకాలంలో పూర్తిచేయాలని మరియు క్యూరింగ్ చేయాలని సూచించారు. అలాగే స్థానిక ప్రభుత్వ పాఠశాలను సంద ర్శించి పాఠశాలకు వస్తున్న విద్యార్థుల హాజరు వివరాలను, పాఠశాల పరి సరాలను పరిశీలించగా ప్రహరిగోడ కొంతబాగం కూలిపోవడం గమనించి మర మ్మత్తులు నిర్వహిస్తామని హామి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు కడారి వినోద్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## క్రిస్మస్ వేడుకల్లో గౌరవ సత్కారానికి దరఖాస్తులకు ఆహ్వానం

భువనగిరి, నవంబర్ 21 ప్రభాతవార్త :

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంచే నిర్వహించబడు క్రిస్మస్ వేడుకల కార్యక్రమంలో ఎంపిక చేయబడి క్రైస్తవ అభ్యర్థులు రాష్ట్ర ప్రభుత్వంచే గౌరవ సత్కారం పొందుటకు క్రైస్తవ అభ్యర్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానించ బడుతున్నాయి. సామాజిక సేవా రంగం విశిష్టమైన వైద్య సేవలు, విద్యా భోధన, సాహిత్య కళలు క్రీడారంగాల్లో ఐదు సంవత్సరాలు పైబడి విశిష్టమైన సేవలు అందించిన క్రైస్తవులు మరియు విద్య, వైద్యం, సామాజిక సేవ రంగాల్లో 30 సంవత్సరాలు పైబడి సేవ చేస్తున్న క్రైస్తవ సభ్యులు సత్కారం అందుకొనుటకు అర్హులని డిసెంబర్ 8 లోపు దరఖాస్తులు చేసుకోవాలన్నారు. నామినేషన్ ప్రతులు జిల్లా మైనార్టీ సంక్షేమశాఖ కార్యాలయం నుండి పొందగలరు.

## అండర్ పాస్ నిర్మాణం చేయాలి

భువనగిరి టౌన్, నవంబర్ 21 ప్రభాతవార్త :



భువనగిరి బైపాస్ రోడ్డు సింగన్నగూడెం చౌరస్తా వద్ద అండర్‌పాస్ రోడ్డు నిర్మాణం చేపట్టాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు కూర వెంకటేష్ ఆధ్వర్యంలో సోమ వారం నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా అధికారులను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ చౌరస్తాలో అధికారుల నిర్లక్ష్యం వల్ల కనీసం హెచ్చరిక బోర్డులను మరియు లైటింగ్ లేకపోవడం వల్ల నిత్యం అనేక ప్రమా దాలు జరుగుతూ ప్రజల ప్రాణాలు పోతున్నాయని తెలిపారు. చౌరస్తా స మస్య త్వరలో పరిష్కరిస్తామని నేషనల్ హైవే అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పసుపులేటి సంతోష్, వెలుగొండ కిషోర్ బాబు, పాముల ఆంజనేయులు, బోడ శంకర్, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## భక్తులతో కిటకిటలాడిన శివాలయాలు

నేరేడుచర్లటౌన్ నవంబర్ 21 ప్రభాతవార్త



కార్తీక మాసం 4వ చివరి సోమవారం కావడంతో నేరేడుచర్లలోని అన్నపూర్ణ విశ్వేశ్వరాలయం భక్తులతో కిటకిటలాడింది. మహిళలు వేకువజాముననే పుణ్య స్నానాలు చేసి ఆలయ ధ్వజ స్థంభం వద్ద కార్తీక దీపాలు వెలిగించారు.ఆతలయ పూజారి ఉగ్రదండి శివప్రసాద్‌శర్మ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రత్యేక అభిషేకాలలో భక్తులు పాల్గొని పూజలు చేశారు. ఆలయ పరిసర ప్రాంతం మొత్తం భక్తులతో కోలాహలంగా కనిపించింది. భక్తులకు కావలసిన ఏర్పాట్లను ఆలయ కమిటి చైర్మన్ రాచకొండ రామకోటేశ్వరరావు పర్యవేక్షించారు.

# దివ్యాంగులకు ఆటల పోటీలు

భువనగిరి, నవంబర్ 21 ప్రభాతవార్త :

ప్రపంచ వికలాంగుల దినోత్సవం పురస్కరించుకుని సోమవారం జిల్లా మహిళా, శిశు, దివ్యాంగుల, వయోవృద్ధుల శాఖ ఆద్వర్యంలో పట్టణంలోని లక్ష్మినర్సింహస్వామి డిగ్రీ కళాశాలలో దివ్యాంగులకు ఆటల పోటీల కార్యక్రమం కలెక్టర్ పమేలా సత్పతి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లా డుతూ వికలాంగులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని అన్ని రంగాల్లో ముందుండాలని బరోసా మరియు భద్రత కలిగి ఉండాలనే బావనను దివా ్యంగులకు కల్పిస్తూ ప్రపంచ దివ్యాంగుల దినో త్సవాన్ని వేడుకగా జరుపుకోవాలన్నారు. అలాగే జిల్లాలో దివ్యాంగులకు అందించే ఎయిడ్స్ అండ్ అప్లియేన్‌సెస్ కూడా అందరికీ అందజేయడం జరిగిందన్నారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ దీపక్ తివారి మాట్లాడుతూ సంవత్సరంలో ఒకసారి వచ్చే సదవకాశాన్ని దివ్యాంగులు సద్వి నియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్య క్రమంలో జిల్లా మహిళ శిశు సంక్షేమ అధికారి కృష్ణవేణి, ఎఫ్ఆర్ఓ తిరుపతి రెడ్డి, సాదన సంస్థ సురేఖ, ప్రిన్సిపాల్ శ్రీనివాస్ తదతర సిబ్బంది పాల్గొన్నారు.



## అంగన్వాడీలపై పనిభారం తగ్గించాలి

భువనగిరి, నవంబర్ 21 ప్రభాతవార్త :

కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అంగన్వాడీలపై పెంచుతున్న పనిభారాన్ని తగ్గించాలని కనీస వేతనం అమలు చేయాలని సిఐటియు రాష్ట్ర కార్యదర్శి భూపాల్ పేర్కొన్నారు. రాయగిరిలోని సోమరాధకృష్ణ ఫంక్షన్‌హాల్‌లో జరుగు తున్న అంగన్వాడి టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ 4వ రాష్ట్ర మహాసభలు రెండవ రోజు కొనసాగాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ కేంద్ర ప్రభుత్వరంగ స్కీమ్‌లో పనిచేస్తున్న అంగన్వాడీలకు అటు కేంద్ర ప్రభుత్వం, ఇటు రాష్ట్ర ప్రభుత్వం వివిద సర్వేల పేరుతో రకరకాల పనులు చెప్పడంతో మానసిక వత్తిడికి లోనవుతున్నారని, తక్షణమే పనిభారం తగ్గించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఐసిడిఎస్‌ను మూసివేయాలనే కుట్రతో నూతన జాతీయ విద్యా విధానం తీసుకువచ్చి అంగన్వాడీ సెంటర్లను ఇబ్బంది పెట్టే విధంగా ప్రయత్నాలు చేస్తున్నారన్నారు. ఐసిడిఎస్ ప్రత్యేక బడ్జెట్ కేటాయించి ప్రభుత్వ శాఖగా గుర్తించి ప్రయివేటీకరణ ఆపాలని అంగన్వాడీ టీచర్లను ఆయాలను పర్మినెంట్ చేసి ఉద్యోగ భద్రత కల్పిం చాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ హెల్పర్స్ అండ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అద్యక్ష, కార్యదర్శులు పద్మ, పోతరాజు జయలక్ష్మి, జిల్లా సిఐటియు అధ్యక్ష, కార్యదర్శులు కోమటిరెడ్డి చంద్రారెడ్డి, దాసరి పాండు, సిఐ టియు జిల్లా ఉపాధ్యక్షులు కల్లూరి మల్లేశం, అంగన్వాడి యూనియన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు బూర్గు స్వప్న, కట్కూరి రమాకుమారి, జిల్లా ఆఫీస్ బేరర్స్ ఎండి.పాష, పోతరాజు జహంగీర్ తదితరులు పాల్గొన్నారు.




## టియుడబ్ల్యూజె ఐజెయు జిల్లా కార్యవర్గం ఎన్నిక

భువనగిరి, నవంబర్ 21 ప్రభాతవార్త :



టియుడబ్ల్యూజె ఐజెయు జిల్లా కార్యవర్గ ఎన్నిక జాతీయ కార్యదర్శి వై.నరేందర్‌రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.హిరాహత్ అలీల సమ క్షంలో ఎన్నికలు నిర్వహించారు. ఎన్నికల అధికారిగా సీనియర్ పాత్రికేయులు ఎలిమినేటి ఇంద్రారెడ్డి, మెరుగు చెన్నయ్యల సమక్షంలో ఎన్నికలు నిర్వహించారు. జిల్లా అధ్యక్షులుగా ఎంబ నర్సింహ, ప్రధాన కార్యదర్శిగా పొత్తంశెట్టి కరుణా కర్, ఉపాధ్యక్షులుగా నోముల నర్సిరెడ్డి, దోనూరి రాంరెడ్డి, తోట మల్లయ్య, మలిపెద్ది ప్రభాకర్‌రెడ్డి, ఎండి.షరీఫ్, శ్రీనివాస్, సహాయ కార్య దర్శిగా కరకాల శశిదర్‌రెడ్డి, పత్తిపాటి రమణాకర్, ఎడిజర్ల భూపాల్, ఎస్.బాస్కర్, బాటూరి వెంకటేశ్వర్లు, ప్రచార కార్యదర్శిగా తాళ్ల బాస్కర్, సహాయ కార్యదర్శిగా డబ్బెటి సోంబాబు, కోశాధికారిగా ఏనుగు సురేష్‌రెడ్డి, దా డుల నివారణ కమిటి కన్వీనర్గా ఎండి.కుర్షిత్, డి.పాండురంగం, నైతిక విలువల కమిటి కన్వీ నర్‌గా కాగితాల నర్సిరెడ్డి, కోకన్వీనర్‌గా ఎండి.ఇబ్రహీం, జిల్లా కార్యవర్గ సభ్యులుగా కనక బాలకృష్ణ, తడక మల్ల శ్రీధర్, సుర్వంగ శ్రీనివాస్, కైరంకొండ నవీన్, మురారిశెట్టి మల్లేశ్, సలావుద్దిన్, విష్ణుమూర్తి, భువన గిరి శ్రీశైలం గౌడ్, జీవిలి కపల్లి అంజనేయులు, రమేష్, దాసగాని చంద్రయ్య, మంచన మల్లేశం, గౌరవ సలహా దారు లుగా రాఘవ రెడ్డి, మెరుగు చెన్నయ్య, ఎండి. ఇబ్రహీం, పురుగుల మల్లేశంలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ ఎన్నికను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు జిల్లా కార్యదర్శి ఎలిమినేటి జహంగీర్ ప్రకటించారు.

## పచ్చలకట్ట సోమేశ్వరాలయంలో ప్రత్యేక పూజలు

భువనగిరి, నవంబర్ 21 ప్రభాతవార్త :



స్థానిక పచ్చలకట్ట సోమేశ్వరాలయంలో కార్తీక మాసం 4వ సోమవారం పురస్కరించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. పట్టణంలోని భక్తులు అధిక సంఖ్యలో స్వామివారి అభిషేకంలో పాల్గొని పువ్వులు, పండ్లు, దూప,దీప నైవేద్యం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటి చైర్మన్ కాలేరు లక్ష్మణ్ సురేష్, మాజి ఆలయ కమిటి చైర్మన్ కాలేరు వినోద్‌కుమార్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ పోత్నక్ ప్రమోద్‌కుమార్, సత్తి లక్ష్మి, కొల్లోరి రాజు, మనోజ్‌కుమార్, నాగరాజు, డిలీజిత్ సింగ్, మాయ ప్రభాకర్, పాముకొంట్ల రవీందర్, మహేష్ గౌడ్, సురేష్‌చంద్ర, మోహన్ గురుస్వామి, చెన్న స్వాతి మహేష్, గాదె శ్రీనివాస్, తన్నీరు శ్రీనివాస్, ఆకుల పరమేష్, పాశం శివానంద్, కొండాపురం గణేష్, తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాల అభివృద్ధికి విద్యార్థులు ముందుకు రావడం అభినందనీయం

గుండాల, నవంబర్ 21 ప్రభాతవార్త :



విద్యాబుద్దులు నేర్చుకున్న పూర్వ విద్యార్థులు పాఠశాల అభివృద్ధికి శ్రీకారం చుట్టడం అభినందనీయం అని సర్పంచ్ చిందం వరలక్ష్మి అన్నారు. సోమవారం ఆయన కొల్లవద్దుల చంద్రశేఖర్ జ్ఞాపకార్థం కొల్లవద్దుల మాదవి శ్రీనివాస్ శర్మలు విద్యార్థులకు విరాళంగా టై,బెల్టులు అందివ్వడానికి ముందుకు రావడం హర్షనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కోఆప్షన్ సభ్యులు ఎండి.షరీఫుద్దిన్, సాయిబాబ ఆలయ ప్రధాన అర్చకులు శ్రీనివాస్‌శర్మ, ఎస్ఎంసి చైర్మన్ ఎండి.అబ్బాస్, పంచాయతీ కార్యదర్శి చిత్తలూరి రమేష్ గౌడ్, నాయకులు బాస్కర్, ఉపాధ్యాయులు గిరివర్దన్, రవి తదితరులు పాల్గొన్నారు.

# ఆ ఉపాధ్యాయులపై చర్యలు తీసుకోండి

## గ్రామస్తుల డిమాండ్

## వార్తకు స్పందన

**మోతె, నవంబర్ 21, ప్రభాతవార్త:** తమ అసాంఘిక కార్యక్రమాలకు పాఠశాలను అడ్డంగా చేసుకొని అశ్లీలతలకు పాటుపడుతున్న ఇద్దరూ ఉపాధ్యాయులపై వెంటనే చర్యలు తీసుకోవాలని మండల పరిధిలోని ఉర్లుగొండ జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థుల తల్లిదండ్రులు కోరారు. వార్త దినపత్రికలో గాడి తప్పుతున్న ఉపా ధ్యాయులు వార్తకు స్పందించిన జిల్లా విద్యాశాఖ అధికారి సోమవారం పాఠశాలకు వచ్చి తల్లి దండ్రులను పిలిపించి విచారించారు. ఈ మేరకు తల్లిదండ్రులు విద్యార్థుల ముందే అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడుతున్న ఉపా ధ్యాయులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థుల తల్లిదండ్రులు లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేశారు. వారు మాట్లాడుతూ గత 8 నెలల నుండి పాఠశాల ప్రధానో పాధ్యాయులు అదే పాఠశాలలో పనిచేస్తున్న మరో మహిళ ఉపాధ్యాయురాలితో అక్రమ సంబంధం పెట్టుకుని విద్యార్థులకు తరగతి గది ముందు కాపలా ఉంచి కొన్ని నెలలుగా రాసలీలలు కొనసాగిస్తున్నారని ఆరో పించారు. ఈ విషయంపై వారిని గత నెలలుగా వారిని హెచ్చరించిన వారిలో మార్పు రాలేదని అన్నారు. ఈ మేరకు పాఠశాలలో నిర్వహించిన తల్లి దండ్రుల సమావేశంలో విద్యార్థుల తల్లి దండ్రులు అసాంఘిక కార్యక్రమాలకు పాల్ప డుతున్న ఉపాధ్యాయులు పాఠశాలకు రావద్దని చెప్పామని అన్నారు. విద్యాబుద్ధులు నేర్పి విద్యార్థులను సక్రమ మార్గంలో పెట్టాల్సిన ఉపాధ్యాయులు ఈ విధంగా దిగజారి ప్రవర్తించడం ఎంతవరకు సమంజసం అని జిల్లా విద్యాశాఖ అధికారిని ప్రశ్నించారు. ఈ విషయంపై తమరి విచారణ చేసి వారిపై చట్ట రీత్య చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు .తమకు వారి విషయంలో పూర్తి ఆధారాలు ఉన్నా యని అన్నారు. ఈ విషయంపై తాము తమ పిల్లలను విచారణ చేశామని వారు కూడా ఉపాధ్యాయులు వికృతి చేష్టలకు పాల్ప డుతున్నారని తమతో చెప్పారని అన్నారు. ఈ విషయంలో తమరు వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకొని పాఠశాల అభివృద్ధికి సహకారం అందిం చాలని కోరారు. ఈ సమావేశంలో గ్రామస్తులు కొండ్రు మల్లికార్జున రావు. కట్ల నర్సయ్య, మండవ రామ్మూర్తి, పామర్తి శ్రీనివాస్ తో పాటు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# మధ్యాహ్న భోజనం అందించాల్సిన బాధ్యత ప్రధానోపాధ్యాయులదే

## -జిల్లా విద్యాధికారి బొల్లారం భిక్షపతి

చిట్యాల రూరల్, నవంబర్ 21, ప్రభాతవార్త: పాఠశాలకు వచ్చే విద్యార్థికి ప్రతిరోజు తప్పనిసరిగా మధ్యాహ్న భోజనం అందించవలసిన బాధ్యత ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులదేనని జిల్లా విద్యాశాఖాధికారి బొల్లారం భిక్షపతి పేర్కొన్నారు. ఈ విద్యా సంవత్సరం ప్రారంభం నుండి చిట్యాల మండలంలోని ఎలికట్టె, ఏపూర్ జడ్పీ ఉన్నత పాఠశాలలోని విద్యార్థులకు మధ్యాహ్న భోజన పెట్టడం లేదనే విషయం తన దృష్టికి రావడంతో ఆయన సోమవారం చిట్యాల మండలం ఎలికట్టె గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను మండల విద్యాశాఖాధికారి కూకుట్ల నర్సింహాతో కలిసి సందర్శించారు. విద్యార్థులకు నేటి నుండి మధ్యాహ్న భోజన పథకాన్ని పకడ్బందీగా అమలు చేయాలని, వాటికి కావాల్సిన వనరులను సమకూర్చుకోవాలని అపాఠశాల ప్రధానోపాధ్యాయులు గోలి శ్రీనివాస్ కు సూచించారు. మెనూ ప్రకారం ప్రతినిత్యం రుచికరమైన భోజనాన్ని ప్రతి విద్యార్థికి అందించాలన్నారు. అనంతరం పదవ తరగతి విద్యార్థులతో మాట్లాడి కష్టపడి చదవాలని చెప్పారు. విద్యార్థులందరూ పాఠశాలకు హాజరయ్యేలా చూడాలని, వారిని పరీక్షలకు సన్నద్ధం చేసి ఉత్తమ ఫలితాలు సాధించేందుకు కృషి చేయాలన్నారు. చదువులో వెనుకబడిన విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఉపాధ్యాయులకు సూచించారు.

# రఘునాథపురం శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో విశేష పూజలు

**రాజాపేట, నవంబర్ 21 ప్రభాతవార్త** రాజపేట మండలం రఘునాథపురం కోరికలు తీర్చే శ్రీదేవి, భూదేవి ,సమేత వెంకటేశ్వర స్వామి వారిని, కార్తీక మాసం సందర్భంగా ,హైదరాబాద్ భక్తులు అడ్డగట్ల ప్రశాంత్ సంతోష్ ని దంం తులు ,శ్రీ స్వామివారిని అమ్మవార్లను దర్శించు కుని సోమవారం ప్రత్యేక పూజలు నిర్వ హించారు, శ్రీ స్వామివారికి అమ్మవార్లకు పట్టు వస్త్రాలు సమర్పించారు, మరియు లక్ష నేతి వత్తులతో శ్రీ స్వామివారికి హారతి సమర్పించారు, ఉసిరి చెట్టుకు లక్ష నేతివత్తులతో కార్తీక దీపోత్సవం నిర్వహించారు ,ఆలయంలో కార్తీక మాసం ఆఖరి సోమవారం హస్తా నక్షత్రాన్ని పునస్క రించుకొని, సామూహిక ,శ్రీ రమా సహిత సత్యనారాయణ స్వామి వ్రతాలను ,ఆలయ అర్చకులు కృష్ణమాచార్యులు ఆధ్వ ర్యంలో అత్యంత వైభవంగా నిర్వహించారు, ఈ సందర్భంగా అర్చకులు కృష్ణమాచార్యులు కార్తీక మాసంలో శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతాన్ని ఆచరించడం వలన కలిగే ప్రయోజనాలను భక్తులకు వివరించారు భక్తిశ్రద్ధలతో కార్తీక మాసంలో పూజలు నిర్వహించడం వల్ల పుణ్యం లభిస్తుందని దానధర్మాలు చేయడం వలన శ్రీ సత్యనారాయణ స్వామి అనుగ్రహం ఉంటుందని తెలిపారు ఈ కార్యక్రమంలో దేవస్థానం వైస్ చైర్మన్ రాచకొండ స్వామి చంద్రకళ దంపతులు ,హైదరాబాద్ వాసులు అడగట్ల వెంకటేశం దంపతులు, అడ్డగట్ల ప్రశాంత్ సంతోషిని దంం తులు ,సుంచు పాండురంగదాస్ దంపతులు ,మునం పాటి హితేందర్ కుమార్ దంపతులు, కమిటీ సభ్యులు సామల భాస్కర్ శోభారాణి దంపతులు , కటకం శ్రీను సంతోష్ చేన్న బాల సిద్ధులు చిప్ప సుదర్శన్ భక్తులు అధిక సంఖ్యలో పాల్గొ న్నారు ఈ సందర్భంగా ఆలయ పరిసరాల్లో గ్రామంలో పూర్తి ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.

# గ్రామాలలో పిడిఎస్ బియ్యం కొనుగోలు

**ఆత్మకూరు (యస్ ), నవంబర్ 21, ప్రభాతవార్త:** గ్రామాలలో పిడిఎస్ బియ్యం కొనుగోలు. ఆత్మకూరు (యస్ )ప్రభాత వార్తగ్రామాలలో యదేచ్ఛగా పిడిఎస్ బియ్యం కొనుగోలు జరుగుతుంది ఈ సంఘటన మండల పరిధిలోని నసీంపేట గ్రామం లో సోమవారం చోటుచేసుకుంది వివారాలలోకి వెలితే కొంత మంది అక్రమ వ్యాపారస్తులు మండల పరిధిలోని గ్రామాలలో ఏజెంట్ల ద్వారా రేషన్ ఇచ్చేది తెలుసుకొని ఇల్లు ఇల్లు తిరుగుతూ రేషన్ బియ్యం కొంటున్నారు కేవలం కేజీ ఒక్కంటికి ఆరు రూపాయలు చెల్లించి కొనుగోలు చేసి ఒక చోట డంప్ చేసి పెద్ద మొత్తం లో మిల్లులకు అమ్మి సొమ్ము చేసుకుంటున్నట్లు కొంత మంది గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.ప్రభుత్వం ఉచితం గా పేద ప్రజల ఆకలి తీర్చటానికి లక్షలల్లో ఖర్చు చేసి రేషన్ దుకాణం ద్వారా బియ్యం అందిస్తుంటే ఎందుకు అమ్ముకుంటున్నారని ప్రశ్నిస్తే ఈ బియ్యం అన్నం తినటానికి బాగుండటం లేదు అరగడం లేదు కడుపులో నొప్పి వస్తుంది అని సన్న బియ్యం ఇస్తే అమ్మేవాళ్ళం కాదు కదా మధ్యతరగతి కుటుంబానికి చెందిన మీమే కాదు పేదవారు కూడా తినలేకపోతున్నారని వాపోయారు. మరియు ప్రభుత్వం సన్న బియ్యం ఇవ్వలేక పోయిన కేజీ కి పదో పాతికో ఇస్తే మేము కొన్ని డబ్బులేసి సన్న బియ్యం కొనుకునేవాలం అని గ్రామస్తులు అంటున్నారు బతుకమ్మ చీరలు కూడా కట్టుకోవడాని పనికి వస్తాయా వాటిని గడ్డి లోడ్ చేసే క్రమం లో గడ్డి మోయడానికి మాత్రం మా భర్త లకు ఉపయోగపడుతున్నాయి మహిళలు అంటున్నారు పోలీస్లకు రేషన్ బియ్యం కొనుగోలు పై సమాచారం ఇచ్చినప్పటికి స్పందించిలేదని ప్రతి నెల బొల్లోరో గాని ఆటో గాని వస్తుందని యువత తెలిపారు.

# కల్తి బీరుతో ఆందోళన.. 5000 బీరులో నాచు..

**నూతనకల్, నవంబర్ 21, ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని 500 బీరులో నాచు రావడంతో వినియోగదారులు సోమవారం వైన్ షాప్ ముందు ఆందోళన చేశారు. షాపు యజమానులను వినియోగదారులు బీర్లు నాచురావడమేందని ప్రశ్నించగా బదులు వేరే బీరు ఇస్తామని సమాధానం చెప్పారు. ఇప్పటికీ రెండు, మూడు సార్లు నాచు కలితీ రావడం ఎవరి వైఫల్యం అని ఆందోళన చేయడంతో తమకు ఎలాంటి సంబంధం లేదని కంపెనీ దానికి బాధ్యత వహిస్తుందని చెప్పారు దీంతో వినియోగదారులు ఆందోళన చెంపారు ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి వైన్ షాపులలో తనిఖీలు నిర్వహించి కలతిని అరికట్టి నాణ్యమైన మద్యాన్ని వినియోగదారులకు అందించాలని పలువురు డిమాండ్ చేశారు.

# బిజెపి పార్టీలోకి చేరికలు

**ఆలేరు టౌన్, నవంబర్ 21, ప్రభాతవార్త:** కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పథకాలకు రాష్ట్రంలో బండి సంజయ్ చేస్తున రాష్ట్ర ప్రభుత్వ ప్రజ వ్యతిరేక పోరా టాలకు ఆకర్షితుడై బంద్రు రాము,తెరాస పట్టణ దళిత సినియర్ సుక్క చంద్రయ్య అన్నారు. సోమవారం న ఆలేరు మాజి మార్కెట్ కమిటీ చైర్మన్ పడాల శ్రీనివాస్ సమక్షంలో బిజెపి పార్టీలో చేరారు ఈ సంద ర్భంగా రాము మాట్లాడుతూ దేశం కోసం ధర్మం కోసం ఎల్లప్పుడూ ప్రజల పక్షాన ఉండే బిజెపి పార్టీ ఆధ్వర్యంలో ప్రజలకు సేవ చేస్తానని అన్నారు ఈ కార్య క్రమంలో పట్టణ అధ్యక్షులు బడుగు జహంగీర్, కౌన్సిలర్ సంగు భూపతి, బందెల సుభాష్, తోట మల్లయ్య జట్ట సిద్దులు పస్థం ఆంజ నేయులు కటకం రాజు కళ్లెం రాజు తోట వెంకటయ్య అయిలి సందీప్ పత్తి రాములు కటకం వెంకటేష్ బెజ్జం సోమరాజు ఆలేటి శ్రీధర్ చిట్టి మిల్ల సిద్ధులు చిన్నా తదితరులు పాల్గొన్నారు.

# బాధితుని కుటుంబానికి నగదు అందజేత

**చిట్యాలరూరల్, నవంబర్ 21, ప్రభాతవార్త:** కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతున్న వ్యక్తికి తోచిన విధంగా సహాయం అందించి ప్రవాస భారతీయుడు దుబ్బాక అమరేందర్ రెడ్డి తన మానవత్వాన్ని చాటుకున్నారు. చిట్యాల మండలం నేరడ గ్రామానికి చెందిన ఐతరాజు రవి గత కొన్ని రోజులుగా కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతున్నాడు. చికిత్స చేయించుకోలేక ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారని గ్రామస్తులు ద్వారా తెలుసుకున్న ఆ గ్రామానికి చెందిన ప్రవాస భారతీయుడు దుబ్బాక అమరేందర్ రెడ్డి సమకూర్చిన రూ. 10వేల నగదును సోమవారం బాధితుని తల్లి సత్తమ్మకు ఏఎంఆర్ యువసేన సభ్యులు ఆర్థిక సాయంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో దుబ్బాక రజనీకాంత్ రెడ్డి, మాజీ వార్డు సభ్యులు మిర్యాల నరేష్ నేత నాయకులు వడ్డేపల్లి చైతన్య, రాపోలు ప్రసాద్, కడారి రాజు, కాసోజు శంకర్, చిరగోని మధుకర్, కొండమ్మ తదితరులు పాల్గొన్నారు.

# శంకరయ్యకు అంజలి ఘటించిన బాల్య మిత్రులు

**చిట్యాల రూరల్, నవంబర్ 21, ప్రభాతవార్త:** చిట్యాల మండలం ఉరుమడ్ల గ్రామంలోని జడ్పీ ఉన్నత పాఠశాల పదో తరగతి 1975-76 ప్రథమ బ్యాచ్ పూర్వ విద్యార్థి రిటైర్డ్ ఆర్టీసీ డ్రైవర్ సుంకరి శంకరయ్య గౌడ్ ఇటీవల గుండెపోటుతో మృతి చెందారు. సోమవారం ఆగ్రామంలోని మృతుని నివాసంలో జరిగిన దశదిన కర్మకు ఆయనతో పాటు కలిసి చదువుకున్న పదోతరగతి పూర్వ విద్యార్థులు హాజరై మిత్రులు శంకరయ్య చిత్రపటానికి పూలు వేసి అంజలి ఘటించారు. ఆయనతో ఉన్న అనుబంధాన్ని, బాల్య స్మృతులను స్మరించుకున్నారు. అంజలి ఘటించిన వారిలో నార్మల్ డైరీ మాజీ చైర్మన్ గుత్తా జితేందర్ రెడ్డి, రిటైర్డ్ హెచ్ఎం కుకుడాల గోవర్ధన్, కందాటి దామోదర్ రెడ్డి, గుత్తా కృష్ణారెడ్డి తదితరులు ఉన్నారు.

# కేంద్ర ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణను వెంటనే చేపట్టాలి

## టిఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు ముదిగొండ ఎల్లేష్

**దేవరకొండ, నవంబర్ 21, ప్రభాతవార్త:** మాదిగ8 ఏళ్లుగా ఎలాంటి నిర్ణయం తీసుకోకుండా నానుస్తూ వస్తున్న ఎస్సీ వర్గీకరణ ప్రక్రియను వెంటనే చేపట్టాలని టి ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు ముదిగొండ ఎల్లేష్ మాదిగ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు, సోమవారం దేవరకొండ మండలం కొండ భీమనపల్లి గ్రామంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించి మాట్లాడారు, తెలంగాణ ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ పై అసెంబ్లీలో తీర్మానం చేసి పంపించినప్పటికీ కేంద్రం పట్టించుకోలేదని ఆయన ఆరోపించారు, కేంద్ర ప్రభుత్వ తీరుతో దళిత జాతి తీవ్రంగా నష్టపోతున్నదని ఆవేదన వ్యక్తం చేశారు, కేంద్ర ప్రభుత్వం ద్వారా దళితులు ఎలాంటి లబ్ధి పొందలేదని దళితులపై కేంద్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే తక్షణమే దేశంలో ఉన్న ప్రతి దళిత కుటుంబానికి 30 లక్షల దళిత బంధు ఇవ్వాలని ఎల్లేష్ డిమాండ్ చేశారు, తెలంగాణలో మాదిగలు ఇతర ఉపకులాల పరిస్థితి దారుణంగా ఉందని తెలిపారు, ఈ సమావేశంలో టిఎమ్మార్పీఎస్ నాయకులు ఎర్ర విజయ్, గణేష్, విజయ్, రాములు, కేశవులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు,

# ముదిరాజులు బలమైన శక్తిగా ఎదగాలి

## బుడిగ వెంకటయ్య

**దేవరకొండ, నవంబర్ 21, ప్రభాతవార్త:** ముదిరాజులు ఐక్యంగా ఉండి బలమైన శక్తిగా ఎదిగి తమ డిమాండ్లను సాధించుకోవాలని ముదిరాజుల సంఘం దేవరకొండ నియోజకవర్గ ఇన్చార్జి బుడిగ వెంకటయ్య అన్నారు, సోమవారం ముదిరాజుల సంఘం ఆధ్వర్యంలో ప్రపంచ మత్స్య కార్మికుల దినోత్సవం పురస్కరించుకొని పట్టణ అధ్యక్షుడు రాసమల్ల నాగయ్య ఆధ్వర్యంలో స్థానిక మీనాక్షి సెంటర్ నుండి ముదిరాజు సంఘం కార్యాలయం వరకు 100 మంది కార్యకర్తలతో భారీ ర్యాలీ నిర్వహించారు, అనంతరం మత్స్య కార్మిక జెండాను ఎగరవేశారు, విద్య ఉద్యోగాలలో అనేక తరాలుగా జరుగుతున్న అన్యాయం నివారణ కోసం బిసి డి నుండి బిసి ఏ కు మార్చే ప్రక్రియ బీసీ కమిషన్ ద్వారా వెంటనే చేపట్టాలని కోరారు, మత్స్య సంపద దోపిడి నివారణ కొరకు మత్స్య సంరక్షణ చట్టం ఏర్పాటు చేయాలని డిమాండ్ ఆయన చేశారు, మత్స్య శాఖకు నిధులు కేటాయించి వివిధ పథకాల రూపంలో మత్స్యకార కుటుంబాలను ఆదుకోవాలని అన్నారు, ముదిరాజ్ కమిటీలు వేసి అందర్నీ ఐక్యంగా ఏకతాటిపైకి తీసుకువచ్చి తమ సమస్యల పరిష్కారం కొరకు పోరాటాలు నిర్వహిస్తామని తెలిపారు, ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు జింకల రవికుమార్, మండల అధ్యక్షులు తూటుపల్లి శ్రీను, పట్టణ ప్రధాన కార్యదర్శి రెడ్డి శంకర్, కోశాధికారి కొప్పెర శ్రీను, పంగ అజయ్, నీల వెంకటయ్య, తూటపల్లి రాంబాబు, శంకర్, జింకల వెంకటేష్, శ్రీను, సంతు, పర్వతాలు, మత్స్య సొసైటీ అధ్యక్షులు కొప్పు శంకరయ్య, శివ, శ్రీను, రఘు తదితరులు పాల్గొన్నారు,

# డిండిలో ముదిరాజ్‌ల కులవృత్తుల ప్రదర్శన

**డిండి, నవంబర్ 21 ప్రభాతవార్త**





ప్రపంచ మత్స్యకార దినోత్సవం, ముదిరాజ్ మహాసభ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా డిండి మండల కేంద్రంలోని రాజీవ్‌చౌక్ వద్ద ఏర్పాటు చేసిన ముదిరాజ్ కుల వృత్తుల ప్రదర్శనను ఏర్పాటుచేసి తదనంతరం జాతి ఐక్యతగా ర్యాలీగా జై ముదిరాజ్ నినాదాలతో బయలుదేరి గంగమ్మ టెంపుల్ వద్దకు ర్యాలీగా వచ్చి జెండా ఆవిష్కరణ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముదిరాజ్ మండల అధ్యక్షులు గిరమోని శ్రీను ముదిరాజ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన ముదిరాజ్ మహాసభ దేవరకొండ నియోజకవర్గం అధ్యక్షులు బొడిగె వెంకటయ్య ముదిరాజ్ ఈసందర్భంగా మాటాడుతూ ముదిరాజ్ జాతి అన్ని రంగాల్లో వెనుకబడి ఉందని సామాజిక రాజకీయ ఆర్థిక పరిస్థితులు మెరుగు పరుచుకోవాలన్నారు. చిరకాల వాంఛ అయిన ముదిరాజుల రిజర్వేషన్లను బిసి–డి నుంచి ఏ లోకి మార్చాలని, అదేవిధంగా కోకాపేటలో ల్యాండ్ కేటాయించి బిల్డింగ్ నిర్మాణానికి నిధులు మంజూరు చేయడంపై హర్షం వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో ఉన్నటువంటి జనాభా కనుగుణంగా ముదిరాజులు 15% జనాభా కలిగి ఉన్నారని అసెంబ్లీలో ఒక ఎమ్మెల్యే మాత్రం ఉండడం సిగ్గుచేటు అని రాజకీయంగా చైతన్యం వచ్చినప్పుడే మన జాతి అభివృద్ధి చెందుతుందన్నారు. ఈకార్యక్రమంలో స్థానిక సర్పంచి మేకల సాయమ్మకాశన్న ముదిరాజ్, మత్స్యశాఖ సొసైటీ చైర్మన్ మేకల కాశన్న ముదిరాజ్, చింతపల్లి మండల ముదిరాజ్ సంఘం అధ్యక్షులు పూల యాదయ్య, ముదిరాజ్ చింతపల్లి మండల ముదిరాజ్ యువజన సంఘం అధ్యక్షులు మొక్తాల శేఖర్ ముదిరాజ్, డిండి మండల ముదిరాజ్ సంఘం అధ్యక్షులు కటికర్ల కరుణాకర్ ముదిరాజ్ ,తవిటి సుధాకర్ ముదిరాజ్, పోలం సురేష్ ముదిరాజ్ ,పొలం ఈశ్వ రయ్య ముదిరాజ్,కటికర్ల రామ లక్ష్మయ్య ముదిరాజ్ ,నూకం శ్రీను ముదిరాజ్, ముదిరాజ్ బంధువులు పాల్గొన్నారు.

**కొండమల్లేపల్లిలో...**

ప్రపంచ మత్స్యకార దినోత్సవం సందర్భంగా మండలం లోని దోనియాల, కొండమల్లేపల్లి తదితర గ్రామాల్లో మత్స్యకార దినోత్సవం సందర్భంగా జెండా విష్కరణ కార్యక్రమం చేపట్టారు. సీందర్భంగా జరిగిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా దేవరకొండ టిఎంఎంఎస్ నియోజకవర్గ అధ్యక్షులు లయన్ బుడిగె వెంకటయ్య ముదిరాజ్ పాల్గొని జెండావిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముదిరాజ్ మత్స్య సొసైటీలకు రూ.300కోట్ల ఫండ్స్‌ను ఏర్పాటుచేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ముదిరాజ్ మహా సభ అధ్యక్షులు పూల యాదయ్య, చింతపల్లి మండల యూత్ అధ్యక్షులు పాలమోని శేఖర్, మొక్తాల శేఖర్‌ముదిరాజ్, గిరి, కొండ మల్లేపల్లి మండల టిఎంఎంఎస్ అధ్యక్షులు తాళ్ల అంజయ్యముదిరాజ్, ముడెం కృష్ణయ్య, తాళ్ల శంకర్‌ముదిరాజ్ పాల్గొన్నారు.

# లక్ష్మీనారాయణ స్వామి ఆలయంలో వైభవంగా కార్తీక పూజలు

**రుద్ర హోమం..సామూహిక వ్రతాలు..**

**కట్టంగూర్, నవంబర్ 21, ప్రభాతవార్త**



జిల్లాలోని ఏకైక శ్రీ లక్ష్మీనారాయణస్వామి ఆలయంగా వాసికెక్కిన కట్టంగూర్ మండల కేంద్రంలోని శ్రీలక్ష్మీనారాయణ స్వామి వారి ఆలయంలో కార్తీక చివరి సోమవార పర్వదినాన్ని పుస్కరించుకొని పలు పూజా కార్యక్రమాలను అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయాన్ని అరటి మొదలు, కొబ్బరి మట్టలు, మామిడి తోరణాలు, పూలు విద్యుత్ దీపాలతో సుందరంగా అలంకరించారు. ఉదయం కార్తీకసోమవారం సందర్భంగా మహా శివునికి ప్రీతిపాత్రమైన రుద్ర హోమాన్ని నిర్వహించారు. ఆలయ పూజారి రామడుగు శ్రీనివాస శర్మ శశిరేఖా దంపతులతో పాటు పెద్ద సంఖ్యలో భక్తులు హోమంలో పాల్గొని పరమ శివుని భక్తిశ్రద్ధలతో స్మరించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో సామూహిక సత్య నారాయణ స్వామి వ్రతాలను ఆచరించారు. పెద్ద సంఖ్యలో భక్తులు కార్తీక మాసం సత్యనారాయణ స్వామి వ్రత విశిష్టతను పాటించి తమ కుటుంబాలకు సర్వ శుభాలు జరగాలని స్వామి వారిని వేడుకున్నారు. అనంతరం శివలింగానికి పంచామృతాలతో అభిషేకాలు చేసి జంగమయ్యను మనసారా స్మరించుకున్నారు. అనంతరం శివపార్వతుల కళ్యాణ మహోత్సవాన్ని భక్తుల జయ జయ ధ్వనాల మధ్య వైభవంగా జరిపించారు. శివపార్వతుల కళ్యాణ మహోత్సవాన్ని కనులారా తిలకించి భక్తజనులు ఆనంద పరవశం చెందారు. అనంతరం ఆలయంలో కోటి వత్తులను వెలిగించి ఆలయ ప్రాంగణమంతా దీపాలతో అలంక రించారు. సాయంత్రం ఆఖండ దీపాన్ని పైకెత్తి పూజలు చేశారు. కార్తీక సోమవారం చివరి రోజు ఉదయం నుండి రాత్రి వరకు ఆలయంలో పూజా కార్యక్రమాలతో కోలాహలం నెలకొంది. ఆలయ పూజారి రామడుగు శ్రీనివాస శర్మ ఆధ్వర్యంలో నిర్వ హించిన ఈపూజా కార్యక్రమాల్లో ఆలయ చైర్మన్ రెడ్డిపల్లి మనో హర్, పబ్బతి లక్ష్మయ్య, ఇల్లందుల కృష్ణమూర్తి, ఇల్లందుల రామ్మూర్తి, బండారు యాదయ్య, కడవేరు మల్లికార్జున్, రాపోలు వెంకటేశ్వర్లు, కోమటి భాస్కర్, రెడ్డిపల్లి సైదులు, బండారు అరుణ్, చేగోని చంద్రయ్య,కాపుగంటి కిషన్‌రావు, పెద్ద సంఖ్యలో మహిళా భక్తులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ కార్యకర్తలకు అండగా కోమటిరెడ్డి

**టిపిసిసి నేత దైద రవీందర్**

**నకిరేకల్, నవంబర్ 21 ప్రభాతవార్త**



నకిరేకల్ నియోజకవర్గంలో కాంగ్రెస్‌పార్టీ తరపున గెల్చిన ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య టిఆర్ఎస్‌పార్టీకి అమ్ముడుపోయిన రోజుకూడా కా ంగ్రెస్‌పార్టీ కార్యకర్తలు అధైర్యపడలేదని టిపిసిసి కార్యనిర్వాహక కార్యదర్శి దైద రవీందర్ విమర్శించారు. ఈమేరకు సోమవారం నకిరేకల్‌లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఎమ్మెల్యేతోపాటు అమ్ముడు పోయే కొంత మంది చంచాగాళ్లని, కోవర్టులను నీతో టిఆర్ఎస్‌పార్టీలో తీసుకుపోయిన అంతమాత్రాన నకిరేకల్ కాంగ్రెస్ పార్టీకి వచ్చిన నష్టం ఏమీలేదని, నువ్వే నకిరేకల్ నియోజకవర్గ ప్రజలలో చులకన అయితావని ఎమ్మెల్యేను విమర్శించారు. ఒక్కటి మాత్రం గుర్తుపెట్టుకో నకిరేకల్ నియోజకవర్గంలో పార్లమెంట్ సభ్యులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ఉన్నంతకాలం కాంగ్రెస్‌పార్టీని ఏమి చేయలేవు గుర్తుంచుకో అన్నారు. నాలాంటివారు వెంకటరెడ్డిగారి నాయకత్వంలో కడుపు మాడ్చుకొని కాంగ్రెస్ పార్టీ కోసం పనిచేస్తాం నకిరేకల్‌లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేస్తాం నీతో ఏమికాదు, ఎంత మంది ప్రజా ప్రతినిధులను, ఇంకా ఎవరిని బెదిరించి తీసుకెళ్లిన కాంగ్రెస్‌పార్టీకి ఏమి కాదు అది మాత్రం గుర్తుపెట్టుకో,ఇటువంటి తాటాకు చప్పుళ్లకు నకిరేకల్ నియోజకవర్గం లో కాంగ్రెస్‌పార్టీ ఏ నాయకులు భయపడరన్నారు.

# పిఎం కిసాన్‌కు కెవైసి తప్పనిసరి

**మోటకొండూర్, నవంబర్ 21 ప్రభాతవార్త :**

పిఎం కిసాన్ 12వ విడత పిఎం కిసాన్ డబ్బులు రానివారు కెవైసి తప్పనిసరిగా చేయించుకోవాలని మండల వ్యవసాయ అధికారిణి సుబ్బారి సుజాత సోమవారం మండల ప్రజలకు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నెల 30వ తేది వరకు కేవైసి చేయించుకోవాలని మండల కేంద్రంతో పాటు మండలంలో ఉన్న రైతులందరికీ తెలిపారు.

# సాగునీటిని పొదుపుగా వాడుకోవాలి

**కొండమల్లేపల్లి, నవంబర్ 21 ప్రభాతవార్త**

సాగునీటిని రైతుల పంట లకు పొదుపుగా వాడు కోవాలని మాజీ ఎంపీపీ మేకల శ్రీనివాస్ యాదవ్ పేర్కొన్నారు. సోమవారం కొండ మల్లేపల్లి మండల పరి ధిలోని పెండ్లిపాకల ప్రాజెక్టు నీటిని దిగువ భూములకు డి.ఈ. వెంకటేశ్వర్లు ఆధ్వ ర్యంలో యాసంగి పంటకు సాగునీటిని విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ వరి పంటను పండించేటటువంటి ప్రతి రైతు కూడా యాసంగి కాలంలో నీటిని వృధా కాకుండా పొదుపుగా వాడుకోవాలని, చివరి భూములకు సాగునీరు అందే విధంగా చూసుకోవాలన్నారు. ఈ కార్య క్రమంలో ఏఈ భాస్కర్, శంకర్‌నాయక్, సక్రునాయక్, ఎల్లయ్య, లక్ష్మయ్య, రాములు, శివ పాల్గొన్నారు.

# ఘనంగా కార్తీకమాస పూజలు

**నకిరేకల్, నవంబర్ 21 ప్రభాతవార్త**



నకిరేకల్ మున్సిపాలిటీ పరిధిలో గల 13వ వార్డులో కార్తీక మాసం పర్వదినం చివరి సోమవారం నాడు శ్రీ సత్యనారాయణస్వామి వ్రతం జరుపుకున్న తెలంగాణ రాష్ట్ర బీసీ రాష్ట్ర కార్యదర్శి అరూరు వెంకటేశ్వర్లు భక్తిశ్రద్ధలతో సత్యనారాయణ స్వామి వ్రతం చేసుకొని పూజ అనంతరం అయ్యప్పస్వాములకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో నకిరేకల్ వ్యవసాయ మార్కెట్ మాజీ చైర్మన్ నడికుడి ఉమారాణి వెంకటేశ్వర్లు 13వ వార్డు కౌన్సిలర్ పోతుల సునీత రవీందర్, పదవ వార్డ్ కౌన్సిలర్ అఖిలా లక్ష్మీనారాయణగౌడ్, సైదులు, సుగ్రీవులు, ఏరుకొండ వెంకన్న, బొడ్డుపల్లి లింగయ్య, టిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# ప్రజావాణికి ప్రజావాణికి 60 ఫిర్యాదులు

**నల్గొండ, నవంబర్ 21 ప్రభాతవార్త**



ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ భాస్కరరావు అధికారులకు సూచించారు. జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజా వాణి కార్యక్రమానికి 60 ఫిర్యాదులు అందాయి.కాగా,అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ,సమస్యలను పరిష్కరించాలని అదనపు కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# టిజియూఎస్ నూతన కార్యవర్గం ఎన్నిక

**పెన్‌పహాడ్ నవంబర్ 21, ప్రభాతవార్త:**

తెలంగాణ గిరిజన ఉపాధ్యాయ సంఘం (టిజియూఎస్) మండల కమిటీని సూర్యపేటలోని బంజారా భవన్లో సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు ఎన్నికల పరిశీకులుగా రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు ధారవత్ వస్త్రం నాయక్ వ్యహరించగా మండల శాఖ అధ్యక్షుడిగా జాటొత్ దశరథ నాయక్, ప్రధాన కార్యదర్శిగా భూక్య సకృనాయక్ ఏకగ్రీవంగా ఎన్నికైయ్యారు ముఖ్యఅతిథిగా ధారవత్ మోతిలాల్ నాయక్ హాజరు కాగా ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు భగ్గులాల్ నాయక్,నాయకులు గౌతమ్ నాయక్,బిక్షం నాయక్,శంకర్ నాయక్ ,జాను నాయక్, సైదానాయక్, రాములు, వెంకటేశ్వర్లు, కృపా నాయక్,రాంజె నాయక్, పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాలైన వ్యక్తి చికిత్స పొందుతూ మృతి

**పెన్‌పహాడ్ నవంబర్ 21 ప్రభాతవార్త:**

ఈ నెల18న మండల కేంద్రంలోని శివార్లో డిసిఎం, లారీని ఢీకొని ఆరుగురు కూలీలతోపాటు డిసిఎం డ్రైవర్ నర్సయ్య గరిడేపల్లి మండలం అగ్రహారం గ్రామానికి చెందిన క్లినర్ సలిగంటి మధు బాబు(33)కు తీవ్ర గాయాలు కావడంతో మెరుగైన చికిత్స నిమిత్తం ఈనెల19న నిమ్స్ ఆసుపత్రి తరలించగా చికిత్స పొందుతూ ఆదివారం రాత్రి మృతి చెందాడు హైదరాబాద్ గాంధీ ఆసుపత్రిలో పోస్ట్ మార్టం నిర్వహించి మృతదేహాన్నీ బంధువుల అప్పగించి దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్సై వెంకట్ రత్నం తెలిపారు మృతునికి భార్య,కూతురు,కుమారుడు ఉన్నారు.

## ఘనంగా మత్స్యశాఖ దినోత్సవం

*భువనగిరి, నవంబర్ 21 ప్రభాతవార్త :*



స్థానిక తాతానగర్‌లో ముదిరాజ్ సంఘం ఆద్వర్యంలో ప్రపంచ మత్స్య శాఖ దినోత్స వాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్య క్రమానికి ముఖ్య అతిథిగా సంఘం అధ్యక్షులు శాగంటి నర్సింహ పాల్గొని జెండా ఆవిష్కరణ చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముది రాజ్‌లను బిసి డి నుండి బిసి ఏకు మార్చాలని డిమాండ్ చేశారు. ఈ కార్య క్రమంలో గుర్రాల శ్రీనివాస్, యాట నాగరాజు, రాములు, దశరథ, శ్రీశైలం, మల్లేశం, యాదగిరి, నర్సింగ్, అశోక్, సత్తి, వంశి, జిన్నా కృష్ణ, శివ తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా శ్రీవెంకటేశ్వరుని కళ్యాణం

*వలిగొండ, నవంబర్ 21 ప్రభాతవార్త :*



మండలంలోని సుంకిశాల గ్రామంలో యాదగిరిగుట్ట అనుబంధ దేవాలయం శ్రీవెంకటేశ్వర స్వామి దేవస్థాన వార్షిక బ్రహ్మోత్స వాల్లో భాగంగా సోమవారం యాదగిరిగుట్ట అర్చకుల మంత్రోత్స వాలతో ప్రజలకు కను విందుగా అంగరంగ వైభవంగా స్వామివారి కళ్యాణం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా జిల్లా పరిషత్ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి, ఎమ్మెల్సీ ఎలిమినేటి కృష్ణారెడ్డిలు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి నూతి రమేష్ రాజ్, స్థానిక నాయకులు పైళ్ళ రాజవర్ధన్‌రెడ్డి, చెరువు శివయ్య, స్థానిక సర ్పంచ్ మొగిలి పాక నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం

*భూదాన్‌పోచంపల్లి, నవంబర్ 21 ప్రభాతవార్త :*

పురపాలక పరిధిలోని ముక్తాపూర్‌కు చెందిన మరాటి అండాలు ఇటీవల పిఏసిఎస్ దాన్యం కొనుగోలు కేంద్రంలో దాన్యం తూర్పారబోస్తూ ప్రమాదవశాత్తు మరణించడం పట్ల సోమవారం పోచంపల్లి పిఏసిఎస్ చైర్మన్ కందాడి భూపాల్‌రెడ్డి రూ.10 వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ముక్తాపూర్ రైతు సమన్వయ సమితి కన్వీనర్ దారెడ్డి మల్లారెడ్డి, సింగిల్‌విండో డైరెక్టర్ సిద్దగోని రాజమల్లేశ్, శ్రీనివాస్‌రెడ్డి, బానుచంద్రం, నక్కల రాజిరెడ్డి, గోదాసు పాండు, బాలకృష్ణ, కిష్టయ్య, రంజిత్, జమాల్ తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

*భూదాన్‌పోచంపల్లి, నవంబర్ 21 ప్రభాతవార్త :*

పోచంపల్లి మున్సి పల్ కార్మికుల సమస్యలపై టిఆర్ఎస్‌కెవి మున్సి పల్ యూనియన్ రాష్ట్ర అద్యక్షులు సిలివేరు ప్రభాకర్ ఆద్వర్యంలో సోమవారం భువనగిరి శాసనసభ్యులు పైళ్ళ శేఖర్‌రెడ్డిని హైదరాబాద్‌లో కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన స్పందిస్తూ సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్‌కెవి జిల్లా నాయకులు మాదవరెడ్డి, పోచంపల్లి మున్సి పల్ యునియన్ అద్యక్షులు నరేష్, మున్సి పల్ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

*గుండాల, నవంబర్ 21 ప్రభాతవార్త :*

మత్స్య కార్మిక ప్రపంచ దినోత్స వాన్ని పురస్కరించుకుని సోమవారం మండలంలోని పెద్దపడిశాల, అనంతారం గ్రామాల్లో స్థానిక మత్స్య కార్మికుల ఆద్వర్యంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ కార్మికుల సంక్షేమానికి రాష్ట్ర బడ్జెట్‌లో పెద్దపీట వేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు మల్లబోయిన సందీప్, పోతరబోయిన సత్యనారాయణ, మల్లెబోయిన రమేష్, కృష్ణ, కాశబోయిన సోమయ్య, కుమార్, వెంకన్న, దాసరి వెంకటయ ్య, నాగారపు రమేష్, బారబోయిన యాదయ్య, బిక్షం, వెంకటయ్య, బాల్‌రాజు, యాదగిరి, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# కాన్పుకు ప్రభుత్వాస్పత్రికి వెళితే అంతే సంగతి

### తీరుమారని వైద్య సిబ్బంది

*నల్లగొండ టౌన్ , నవంబర్ 21 ప్రభాతవార్త*

పురిటి నొప్పులు రావడంతో కాన్పు కోసం నల్లగొండ జిల్లా కేంద్ర ఆసుపత్రిలోని మాతా శిశు సంరక్షణ కేంద్రం ముందు వచ్చి కారులోనే ఉన్న మహిళ దగ్గరకు అసుపత్రి సిబ్బంది స్టెచర్ తీసుకు రావడం ఆలస్యం అవడంతో సదరు మహిళ తాము తీసుకువచ్చిన కారులోనే పురుడు పోసుకుని పండంటి శిశువుకు జన్మనిచ్చిన సంఘటన సోమవారం పట్టణంలోని జిల్లా కేంద్ర ప్రభుత్వ ఆసుపత్రిలో చోటుచేసుకుంది. కాన్పు నిమిత్తం కట్టంగూరు గ్రామానికి చెందిన పోలబోని శంకర్ తన భార్య స్వప్న పురిటి నొప్పులతో బాధ పడుతున్న క్రమంలో కారులో హాస్పిటల్‌కి వచ్చింది. నొప్పులు రావడంతో కారు నుండి దిగి నడవలేని పరిస్థితిలో ఉండడం వల్ల సమయానికి అసుపత్రికి సిబ్బంది రాకపోగా వచ్చిన సిబ్బంది మొదటగా వీల్ చైర్ తీసుకొని రాగా నొప్పులు ఎక్కువైన గర్భిణీ కారులోనే ప్రసవించి బాబుకు జన్మనిచ్చింది. దాదాపు ఇరవై నిమిషాలు గడిచిన తరువాత స్పందించిన సిబ్బంది స్టెచర్ తీసుకువచ్చి గర్భిణీని తన బాబును తీసుకుని



మాస్పిటల్ లోపలికి వెళ్ళారు. అక్కడ చుట్టూ ఉన్న గర్భిణీ స్త్రీలు వామ్మో ఈ హాస్పిటల్ ఇంత ఘోరమా...అని భయభ్రాంతులకు గురవు తున్నారు. ప్రభుత్వాస్పత్రిలో ప్రసవాల సంఖ్యను పెంచు తామని చెబుతున్న నాయకులు ఆ దిశగా అసుపత్రి సిబ్బంది పని చేయకపోవడంతో ఆస్పత్రి పనితీరు పైన ప్రజలలో నమ్మకం కోల్పోయే పరిస్థితి ఏర్పడిందని అక్కడికి వెళితే అంతే సంగతులని, కారులో ప్రసవం జరిగిన తీరును చూసిన తోటి రోగులు గుసగుస లాడు తున్నారు. బాధితురాలు భర్త శంకర్ మాట్లాడుతూ అత్యవసం అయితే ఆసుపత్రి ముందు స్టెచర్ కూడా లేదని.. హాస్పిటల్ సిబ్బందికి అర్ధగంట నుండి చెప్పినా సహాయం చేయలేదని తల్లి బిడ్డకు ఏమైనా అయితే మాత్రం ఆస్పత్రి వర్గాలే బాధ్యత వహించాలని.. ప్రభుత్వ ఆసుపత్రికి రండి అని చెప్తారు, కానీ తీరా వస్తే కనీస సౌక ర్యాలు ఉండవని ఎన్ని సార్లు ఇలా పేషెంట్లను ఇబ్బందికి గురి చేస్తారని వాపోయారు. హాస్పిటల్ సూప రింటెండెంట్ లచ్చు నాయక్ మీడియాతో మాట్లాడుతూ ఇది అనుకోని సంఘ టన ఇలాంటివి మళ్ళీ పునరావృతం కాకుండా మా సిబ్బంది పని చేస్తుందని, ఇప్పటినుండి హాస్పిటల్ ద్వారం ముందే స్టెచర్, వీల్ చైర్ ఉండేలా ఏర్పాట్లను చేపడతామని....అలాగే కారులో ప్రసవించిన గర్భిణీని, తన బాబుకు ప్రత్యేక చికిత్స లు అందిస్తున్నామని, మా సిబ్బంది ఇరవై నాలుగు గంటల పాటు రోగులకు అందుబాటులో ఉంటున్నామని తెలిపారు.

## బాల్య స్నేహితురాలికి అండగా..ఆర్థిక సహాయం

*చిట్యాల , నవంబర్ 21 ప్రభాతవార్త*

పదవ తరగతి వరకు కలిసి చదువుకున్న తోటి విద్యార్థిని అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకున్న స్నేహితులు మేమున్నా మంటూ ఆర్థికంగా హార్థికంగా తమ సహాయసహకారాలు అందించడానికి ముందుకువచ్చారు 1998-99 బ్యాచ్ విద్యార్థులు. చిట్యాల పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 98-99 పదవ తరగతి చదువిన బ్యాచ్‌కు చెందిన అలివేలు మంగకు కిడ్నీలకు సంబంధించిన సమస్యతో బాదపడుతూ చికిత్స కు ఆర్థిక ఇబ్బందులు తలెత్తుతున్నాయని తెలుసుకున్న తోటి స్నేహి తులు తమ వంతు సమకారంగా 67,000 రూపాయల ఆర్థిక సహాయాన్ని హైద్రాబాదులోని ఆమె నివాసానికి వెళ్ళి అందజేయడమే కాకుండా మేమున్నా మంటూ మనోధైర్యాన్ని కలిగించారు. భర్త క్యాబ్ డ్రైవర్‌గా పని చేస్తూ జీవితాన్ని వెళ్ళదీస్తున్న తనకు ఇంటకి కష్టం వచ్చిందని ఇటీవలి 23 సంవత్స రాల తరువాత నిర్వహించిన సమయంలో విషయం తెలుసుకున్న



సహ మిత్రులు ఆమెకు సహాయం చేయడానికి ముందుకు వచ్చారు. తనతో పాటు చదువుకున్న మిత్రులు ఇలా సహాయ పడటం మనోధైర్యాన్ని కలిగి ంచిందని ఆమె భావోద్వేగాలను లోనయ్యారు. కార్యక్రమంలో జెరిపోతుల సత్య నారాయణ, జిట్లా చంద్రకాంత్, కొత్తకొండ శంకర్, చిలివేరు రామ్మూర్తి, స్వప్న, సంధ్య, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## రైతు మహాసభలను జయప్రదం చేయాలి

*చిట్యాల , నవంబర్ 21 ప్రభాతవార్త*

ఈ నెల 27,28,29 తేదీలలో జరుగనున్న తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర రెండవ మహాసభలను సయప్రదం చేయాలని ప్రజా సంఘాల నాయకులు జిట్లా నగేశ్, అవిశెట్టి శంకరయ్యలు విజ్ఞప్తి చేశారు. సోమవారం చిట్యాలలోని మేకల లింగయ్య స్మారక భవనంలో జరిగిన మండల జనరల్ బాడీ సమావేశంలో వారు పాల్గొని మహాసభలను గోడపత్రికలను ఆవిష్కరించి మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వ రైతు, కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ జరిపే బహిరంగ సభను అన్ని వర్గాల ప్రజలు హాజరై జయప్రదం చేయాలని కోరారు. కార ్యరకమంలో వివిధ ప్రజా సంఘాల నాయకులు నారబోయిన శ్రీనివాసులు, కత్తుల లింగస్వామి, గుడిసె లక్ష్మి నారాయణ, మేడి సుగుణమ్మ, బాతరాజు జంగయ్య, అరూరి శంభయ్య, పంది నరేష్ ,దేశబోయిన నర్సింహ్మ,నాతి వెంకట్రామయ్య, నకిరేకంటి రాములు, జిట్ట రమాదేవి, కందుల అనిత, పేర్వారం రాములు, కోనేటి యాదయ్య, రాములు తదితరులు పాల్గొన్నారు.



## పరమేశ్వరునికి ప్రత్యేక పూజలు

*నల్లగొండ టౌన్ , నవంబర్ 21 ప్రభాతవార్త*



నల్లగొండ పట్టణంలోని మహిమాన్వితమైన పవిత్రమైన కార్తీక మాసం చివరి సోమవారం కావడంతో నల్లగొండ శాసన సభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి పాన గల్లులోని ఛాయా సోమేశ్వరాలయంలో స్వామి వారికి అభిషేకములు, ప్రత్యేక పూజలు చేశారు. అంతకుముందు ఆలయ చైర్మన్ ఆధ్వర్యంలో పూర్ణకుంభంతో ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందించారు. ఈ కార్యక్రమంలో మున్సి పల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి , కైన్సి లర్ వట్టిపల్లి శ్రీనివాస్, పట్టణ పార్టీ అధికార ప్రతినిధి సంధినేని జనార్ధన్ రావు, మాజి కౌన్సి లర్ రావుల శ్రీనివాస్ రెడ్డి, సర్పంచ్ పుల్లభట్ల ప్రవీణ్ కుమార్, కుకునూరి జలంధర్ రెడ్డి, పేర్ల కిరణ్ తదితరులు వెంట ఉన్నారు.

## ఘనంగా కార్తీక మాసోత్సవాలు

*నార్కెట్‌పల్లి , నవంబర్ 21 ప్రభాతవార్త*

పరమేశ్వరునికి ప్రీతికరమైన పవిత్ర కార్తీక మాసోత్స వాలను భక్తులు అత్యంత భక్తి శ్రద్ధలతో ఆచరిస్తున్నారు. స్థానిక బస్టాండ్ వెనుక గల శ్రీ పార్వతీ రామలింగేశ్వర స్వామి ఆలయంలో తెల్లవారుఝామునే భక్తులు బారులు తీరి కార్తీక దీపాలను వెలిగించి స్వామిని కొలుచుకున్నారు. కార్తీక మాసోత్స వాలలో భాగంగా నిత్యం ప్రతి రోజు ఆలయంలో వివిధ కార్య క్రమాలను అర్చకులు భగవాన్ శర్మ కళ్యాణిల ఆధ్వర్యంలో చేపట్టి భక్తులకు ఆధ్యాత్మికంగా తమ భక్తి ప్రపత్తులను చాటుకుంటున్నారు. ఆదివారం ఆలయంలో రుద్రహోమం , ప్రతి రోజు అభిషేకములు, సోమవారం రోజున ప్రదోష అభిషేకములు నిష్ఠతో ఆచరిస్తున్నారు. కార్యక్రమాలలో పట్టణ మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని పూజా కార్యక్రమాలను నిర్వ హించారు. స్థానిక సర్పంచ్ దూదిమెట్ల స్రవంతి వెంకన్న, ఆలయ అభివృద్ధి కమిటి సభ్యులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## జాయింట్ సర్వే చేయాలని తహసీల్దార్‌కి వినతి



**తిరుమలగిరి సాగర్, నవంబరు 21, ప్రభాతవార్త:**
మండలంలోని యల్లాపురం గ్రామ శివారులోని 255 సర్వే నెంబర్‌పై జాయింట్ సర్వే చేయాలని కోరుతూ సుంకిషాలతండా రైతుల తరుపున సర్పంచ్ కేతావత్ జ్యోతి రామకృష్ణ సోమవారం మండల తహసీల్దార్ పాండునాయక్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాగార్జునసాగర్ ప్రాజెక్టు నిర్మాణంలో ముంపుకి గురైన సమయంలో ఫారెస్టు భూమిని డి పార్టిస్టు భూమిగా మార్చి 2 వేల ఎకరాలను గ్రామానికి కేటాయించినట్లు తెలిపారు. ఈ క్రమంలో రెవెన్యూ భూములకు, అటవీ భూములకు హద్దులు లేకపోవడంతో ఫారెస్టు అధికారులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. గత 30 సంవత్సరాల క్రితం సర్వే కోసం దరఖాస్తు చేసుకున్నా నేటికి సర్వే నిర్వహించకపోవడంతో ఇబ్బందులు పడుతున్నామన్నారు. సర్వే నిర్వహించి న్యాయం చేయాలని వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో అస్గర్‌అలీ, ఉప సర్పంచ్ రవీందర్, రమావత్ లాలు, పంచాయతీ కార్యదర్శి యాసిన్‌అలీ, రైతులు హనుమంతు, జబ్బర్, రవి, దశరథ, శ్రీను, గ్రామస్థులు తదితరులు ఉన్నారు.

## రైతు వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న బిజెపి



**మాడ్గులపల్లి, నవంబర్ 21 ప్రభాతవార్త:**
దేశంలో వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న నరేంద్రమోదీ నాయకత్వంలోని బిజెపి విధానాలను ఎండగట్టాలని సీపీఎం జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం మాడ్గులపల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశానికి అన్నం పెట్టే రైతన్న హక్కులను కాలరాసే నల్లచట్టాలను తెచ్చి దేశంలో పేరొందిన ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేట్ పరం చేసి దేశ సంపదను తనకు అనుకూలంగా ఉండే కొందరు గుజరాతీ పారిశ్రామికవేత్తలకు అప్పనంగా దోచి పెడుతుందన్నారు. నవంబర్ 27,28,29 తేదీలలో నల్లగొండ జిల్లా కేంద్రంలో నిర్వహించనున్న రైతు సంఘం రాష్ట్ర రెండవ మహాసభలను జయప్రదం చేయాలని ఆయన కోరారు. మహాసభల ప్రారంభ సూచికగా నవంబర్ 27న మేకల అభినవ్ స్టేడియం నుండి ఎన్జీ కళాశాల వరకు రైతాంగంతో మహా ప్రదర్శన నిర్వహించడం జరుగుతుందన్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఉన్నటువంటి రైతులందరూ ఎవరికి వారుగా స్వచ్ఛందంగా రైతు సంఘం మహాసభలో పాల్గొని రెండవ రాష్ట్ర మహాసభలు విజయవంతం చేయాలని కోరారు. అఖిల భారత కిసాన్ మహాసభ సామ్రాజవాదానికి జమీందారి జాగిర్దారి వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాడి వ్యవసాయ రంగంలో కేంద్ర ప్రభుత్వం తెస్తున్న నల్లచట్టాలకు వ్యతిరేకంగా సమరశీల పోరాటం చేస్తుందన్నారు. సమావేశంలో తెలంగాణ రైతు సంఘం రాష్ట్రకమిటీ సభ్యులు దేవిరెడ్డి అశోక్‌రెడ్డి, రైతు సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు దేవిరెడ్డి మల్లారెడ్డి, కొంచెం వెంకన్న, సిపిఐఎం పార్టీ మండల సహాయ కార్యదర్శి పుల్లెంల శ్రీకర్, ఇందుగల గ్రామ పంచాయతీ సర్పంచ్ ఎర్ర కన్నయ్య, నాయకులు నర్సిరెడ్డి, చారి, కట్టా వెంకట్‌రెడ్డి, నాగిరెడ్డి, రాములు, భిక్షం ముత్తారెడ్డి, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## రైతు సంఘం ద్వితీయ మహాసభలను విజయవంతం చేయాలి

### సీపీఎం జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి



**మాడ్గులపల్లి, నవంబర్ 21 ప్రభాతవార్త:**
తెలంగాణ రైతు సంఘం ద్వితీయ రాష్ట్ర మహాసభల సందర్భంగా నిర్వహించే ప్రదర్శన, బహిరంగ సభలో రైతులు అభిమానులు పెద్దసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి అన్నారు. శనివారం మాడ్గులపల్లి మండల కేంద్రంలో ఈనెల 27,28,29 తేదీలలో నల్లగొండ జిల్లా కేంద్రంలో జరిగే తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ద్వితీయ మహాసభల గోడపత్రికలను ఆయన ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన మూడు వ్యవసాయ చట్టాలు వ్యతిరేకంగా సుదీర్ఘ కాలంపాటు పోరాడి దాదాపు 13నెలల వరకు రైతులందరి సహకారంతో డిల్లీ చుట్టుపక్కల శిభిరాలు ఏర్పాటు చేసుకుని రైతు చట్టాలను రద్దు చేసే వరకు పోరాడి విజయం సాధించడం జరిగిందన్నారు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను స్వామినాథన్ కమిటి సిపారస్సులను అమలు తక్షణమే చేయాలని రైతులు పండించిన పంటలకు గ్యారెంటీ మద్దతు ధర అందించేలా చట్టం తీసుకరావాలని, రైతుల రుణాలన్నింటిని ఏకకాలంలో మాఫీ చేయాలని, విద్యుత్ సంస్కరణ బిల్లును ఉపసంహరించుకోవాలని, 27న జరిగే మహాసభలను పాల్గొని విజయవంతం చేయవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు దేవిరెడ్డి అశోక్‌రెడ్డి, రైతు సంఘం మండల అధ్యక్షకార్యదర్శులు దేవిరెడ్డి మల్లారెడ్డి, కొంచెం వెంకన్న, ఇందుగుల సర్పంచ్ ఎర్ర కన్నయ్య, సిపిఐఎం పార్టీ మండల జాయింట్ సెక్రటరీ పుల్లెంల శ్రీకర్, నర్సిరెడ్డి, చారి, కట్ట వెంకట్‌రెడ్డి, నాగిరెడ్డి, రాములు, బిక్షం, ముత్తారెడ్డి, యాదగిరి తదితరులు

## రావులపెంటలో బిఎల్ఆర్ బ్రదర్స్ ఈశ్వర బంధం

**వేములపల్లి, నవంబర్ 21 ప్రభాతవార్త:**
వేములపల్లి మండలం రావులపెంట గ్రామానికి చెందిన శీలం శ్రీనివాస్ గుండెపోటుకు గురై ఆదివారం రాత్రి మృతి చెందడం జరిగింది. విషయం తెలుసుకున్న మిర్యాలగూడ మున్సిపాలిటీ కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ బత్తుల లక్ష్మారెడ్డి నివాళులర్పించి శ్రీనివాస్ ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకున్నారు. అనంతరం బిఎల్ఆర్ బ్రదర్స్ ఆధ్వర్యంలో నిర్వహించే ఈశ్వర బంధం కార్యక్రమంలో భాగంగా సోమవారం మృతుని బంధు మిత్రులకు స్థానికులకు భోజనాలు ఏర్పాటు చేయగా స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బిఎల్ఆర్ బ్రదర్స్ తదితరులు పాల్గొన్నారు.



## గ్రామ పంచాయతీని పార్టీ కార్యాలయంగా మార్చారని డిపిఓకు వినతి

**సంస్థాన్‌నారాయణపురం, నవంబర్ 21 ప్రభాతవార్త**



సంస్థాన్‌నారాయణపురంలోని గ్రామ పంచాయతీ కార్యాలయాన్ని ప్రజలకు అందుబాటులో ఉండాల్సింది పోయి టిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలకు ప్రెస్‌మీట్లు, మీటింగులు పెట్టుకోవడానికి పార్టీ కార్యాలయంగా మార్చారని ఆరోపిస్తూ సోమవారం గ్రామానికి చెందిన బద్దుల మురళీ కృష్ణ, ఉప్పల నాగరాజు, వీరమల్ల జంగయ్య, గుడిగంటి రాజులు డిపిఓకు వినతిపత్రం అందజేశారు.

## లక్ష్మణ్ బాపూజీ సేవలు చిరస్మరణీయం

**హాలియా, సెప్టెంబరు 21, ప్రభాతవార్త:**
స్వాతంత్ర్య సమరయోధుడు, తొలి మలిదశ ఉద్యమ కారుడు అచార్య కొండా లక్ష్మణ్‌బాపూజీ సేవలు చిరస్మరణీయమని మాజీ సీఎల్పీ కుందూరు జానారెడ్డి అన్నారు. బుధవారం హాలియాలో లక్ష్మణ్‌బాపూజీ వర్థంతి సందర్భంగా అయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ బీసీల ఐక్యత కోసం నిర్విరామంగా శ్రమించిన వ్యక్తి అని, ఒక ఉన్నత విలువలతో పోరాటం చేసినటువంటి యోధుడని తనకున్న ఖస్తిని సహితం తెలంగాణ భవన్‌కు దామోషం చేసిన మహోన్నతుడని అయన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో వోబీసీ పట్టణ అధ్యక్షుడు కుకుడాల అంజనేయులు, తుమ్మలపల్లి శేఖర్‌రెడ్డి, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు గౌని రాజారమేష్‌యాదవ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి కాకునూరి నారాయణగౌడ్, పద్మశాలి నాయకులు గడ్డం రమణయ్య, నామని సుధాకర్, కుకుడాల చంద్రమౌళి, కొంగరి రవి తదితరులు పాల్గొన్నారు.

## తల్లిపాలు బిడ్డకు శ్రేష్ఠం

**హాలియా, సెప్టెంబరు 20, ప్రభాతవార్త:**
తల్లిపాలు బిడ్డకు శ్రేష్టమని ఐసీడీఎస్ సీడీపీవో గంధం పద్మావతి అన్నారు. బుధవారం హాలియా 3 అంగన్‌వాడీ కేంద్రంలో పోషణ మాసంలో భాగంగా గర్భిణీలు, కిశోరబాలికలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా అమె మాట్లాడుతూ బిడ్డపుట్టిన వెంటనే ముర్రుపాలు పట్టించాలని, అరు నెలల వరకు కేవలం తల్లిపాలు మాత్రమే పట్టించాలన్నారు. నెల నిండిన తరువాత అనుబంధ పోషకాహారం ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో సూపర్ వైజర్ రమాదేవి, సైదాబేగం, గౌసియాబేగం, అంగన్‌వాడీ టీచర్స్, గర్భణీలు, బాలింతలు తదితరులు ఉన్నారు.

## రామలింగేశ్వర స్వామి ఆలయంలో కార్తీక పూజలు

**వేములపల్లి, నవంబర్ 21 ప్రభాతవార్త:**



వేములపల్లి మండలం ఆమనగల్లు గ్రామంలోని శ్రీశ్రీశ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయంలో కార్తీకమాసం చివరి సోమవారం సందర్భంగా దేవాలయ ప్రధాన అర్చకులు రెంటాల మణిశర్మ ఆధ్వర్యంలో ఈశ్వరుడికి రుద్రాభిషేకం లక్ష బిల్వార్చన, పుష్పార్చన, బిల్వార్చన, నీరాజనం, మంత్రపుష్పం, పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాద వితర చేశారు. దేవాదాయ ధర్మదాయశాఖ ఆధ్వర్యంలో ప్రతి సోమవారం నిత్య పూజలు నిర్వహించనున్నట్లు దేవాలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ ఎలకపల్లి వెంకటేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవాలయ అభివృద్ధి కమిటీ మాజీ చైర్మన్ గాదె వెంకట్‌రెడ్డి, మాశెట్టి ఆంజనేయులు, హరి దంపతులతో పాటు పెద్దసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించి యువనేత సిద్ధార్థ

**వేములపల్లి, నవంబర్ 21 ప్రభాతవార్త:**
మండలంలోని రావులపెంట గ్రామానికి చెందిన శీలం శ్రీనివాస్ గుండెపోటుకు గురై ఆదివారం రాత్రి మృతి చెందాడు. విషయం తెలుసుకున్న మిర్యాలగూడ నియోజకవర్గ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు తనయుడు యువనేత, ఎన్‌బిఆర్ ఫౌండేషన్ చైర్మన్ నల్లమోతు సిద్ధార్థ సోమవారం రావులపెంటలోని శ్రీనివాస్ నివాసానికి చేరుకుని మృతిని పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యం కల్పించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి నంద్యాల శ్రీరాంరెడ్డి, ఉపసర్పంచ్ తరి సైదులు, టీఆర్ఎస్వీ రాష్ట్ర కార్యదర్శి ఎండి షోయబ్, బిఆర్ఎస్ నాయకులు వెంకటేశ్వర్లు, జగన్, శీలం సైదులుతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప దేవాలయంలో కొనసాగుతున్న నిత్య అన్నదానం

చౌటుప్పల్, నవంబర్ 21 ప్రభాతవార్త



చౌటుప్పల్‌లోని శ్రీశ్రీశ్రీ సత్యదేవ సహిత అయ్యప్ప స్వామి దేవాలయంలో నిత్య అన్నదాన కార్యక్రమంలో భాగంగా సోమవారం అయ్యప్ప భక్తులు నిమ్మల నర్సింహా-అండాలు దంపతుల కుమారుడు నిమ్మల రాజేష్ మొదటి సాని కన్నె స్వామిగా మాల వేసుకున్న సందర్భంగా స్థానిక అయ్యప్ప భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ బొబ్బిళ్ల మురళి గురుస్వామి, తూర్పాటి శంకర్, కాంశెట్టి భాస్కర్‌గుప్తా, ఉప్పు ఆంజనేయులు, సుదీర్, ఎల్లుబెల్లి అనిల్, సుక్క సుదర్శన్, ఉష్కాగుల నాగరాజు, జెల్లా మురళి, గేదేశ్వర్‌రావు, గంట నాగరాజు, అంనంతరామయ్య, బొడ్డు రాజేందర్‌రెడ్డి, బోరెం వెంకట్‌రెడ్డి, శివ, వంశీ, రామకృష్ణ, అనిల్ తదిరులున్నారు.

## ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో వన భోజనాలు

చౌటుప్పల్, నవంబర్ 21 ప్రభాతవార్త



చౌటుప్పల్ మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో కార్తీక మాస వనభోజనాలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ముఖ్య అతిధిగా ఎమ్మెల్సీ దయానంద్ హాజరై మాట్లాడుతూ ఆర్యవైశ్యులు అందరూ సంఘటితంగా ఉండాలన్నారు. కార్తీక మాసంలో వన భోజనాలు చేయడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షులు మల్లగారి శ్రీనివాస్‌గుప్తా, మండల అధ్యక్షులు కాంశెట్టి చంద్రశేఖర్‌గుప్తా, మున్సిపల్ అధ్యక్షులు పాలగుడు వెంకటేశంగుప్తా, మంచికంటి జనార్ధన్‌గుప్తా, మంచికంటి భాస్కర్‌గుప్తా, నాంపల్లి శ్రీనివాస్‌గుప్తా, దాచెపల్లి శ్రీనివాస్‌గుప్తా, దాచెపల్లి రాజుగుప్తా, విజయ్, దాచెపల్లి సుధాకర్‌గుప్తా, మంచికంటి వెంకన్నగుప్తా, కాంశెట్టి ప్రభాకర్‌గుప్తా, నీళ్ల రమేష్‌గుప్తా, గుండ్ల యాదగిరిగుప్తా, గుండ్ల కృష్ణగుప్తా తదితరులున్నారు.

## కన్నుల పండుగగా కంఠ మహేశ్వర స్వామి బోనాల వేడుకలు

చౌటుప్పల్, నవంబర్ 21 ప్రభాతవార్త



చౌటుప్పల్ మున్సిపాలిటీలోని లక్కారం గ్రామంలో కార్తీక మాసం సందర్భంగా శ్రీశ్రీశ్రీ కంఠ మహేశ్వర స్వామి బోనాల వేడుకలను గౌడ సోదరులు ఘనంగా నిర్వహించారు. ప్రత్యేకంగా తయారు చేసిన బోనాలను డప్పు చప్పుళ్లతో ఊరేగింపుగా నిర్వహించి దేవతామూర్తులకు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం, స్థానిక కౌన్సిలర్లు కాసర్ల మంజుల శ్రీనివాస్‌రెడ్డి, కొయ్యడ సైదులుగౌడ్, అంతటి విజయలక్ష్మీ బాలరాజు, బత్తుల రాజ్యలక్ష్మి స్వామి, బొడిగె అరుణ బాలక్రిష్ణ, గ్రామస్తులు ఆముదాల శివ, సత్యనారాయణ, పాలెం అశోక్, మునకుంట్ల మల్లేశం, యాదయ్య, ఆకుల ఇంద్రసేనారెడ్డి, జాజుల గణేస్, సుమన్, కాసర్ల శ్రీనివాస్‌రెడ్డి, ఐలయ్య తదితరులున్నారు.

## రసూల్ ఆశయ సాధన కోసం పాటుపడాలి : సిపిఐ

చౌటుప్పల్, నవంబర్ 21 ప్రభాతవార్త




అమరుల ఆశయ సాధనే లక్ష్యంగా ప్రతి కార్యకర్త సైనికుల్లా పనిచేయాలని సిపిఐ మండల కార్యదర్శి పల్లె శేఖర్‌రెడ్డి అన్నారు. సిపిఐ తెలంగాణ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ చైర్మన్ స్వర్గీయ గులాం రసూల్ వర్ధంతి వేడుకలను సోమవారం స్థానిక సిపిఐ కార్యాలయంలో ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఈ ప్రాంతానికి, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం ఆయన చేసిన పోరాటాలను కొనియాడారు. ఆయన మన మధ్య లేకున్నా ఆయన ఆశయాలు ఉన్నాయని, వాటి సాధన కోసం పాటుపడాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మున్సిపల్ కార్యదర్శి పగిళ్ల మోహన్‌రెడ్డి, కొండూరి వెంకటేశం, ఉడత రామలింగం, టంగుటూరి రాములు, బద్దుల సుధాకర్ యాదవ్, దాసరి యాదయ్య తదితరులున్నారు.

## జర్నలిస్టుల యూనియన్ -ఐజెయు జిల్లా ఉపాధ్యక్షునిగా రాంరెడ్డి

చౌటుప్పల్, నవంబర్ 21 ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల యూనియన్ జిల్లా ఉపాధ్యక్షునిగా దోనూరి రాంరెడ్డి నియ మితులయ్యారు. ఈ మేరకు భువనగిరిలో జరిగిన టియు బడ్ల్యుజె-ఐజెయు జిల్లా ద్వితీయ మహాసభల సందర్భంగా నూతన కమిటీని ఎన్నుకున్నారు. చౌటుప్పల్‌కు చెందిన దోనూరి రాంరెడ్డిని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా రాంరెడ్డి మాట్లాడుతూ తనను జిల్లా ఉపాధ్యక్షునిగా ఎన్నుకున్న జిల్లా జర్నలిస్టుల మిత్రులకు, ఇందుకు సహకరించిన యూనియన్ జాతీయ కార్యదర్శి వై.నరేందర్‌రెడ్డి, ఎలిమినేటి ఇంద్రారెడ్డి, యూసుఫ్‌బాబు, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు యంబ నర్సింహా, పోత్నాక్ కరుణాకర్‌లకు ఆయన కృతజ ్ఞతలు తెలిపారు. కాగా జర్నలిస్టుల యూనియర్ జిల్లా ఉపాధ్యక్షునిగా ఎన్నికైన రాంరెడ్డికి మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు, సింగిల్‌విండో చైర్మన్ చింతల దామోదర్‌రెడ్డి, మార్కెట్ చైర్మన్ బొడ్డు శ్రీనివాస్‌రెడ్డిలతో పాటు కౌన్సిలర్లు, సర్పంచులు, ఎంపిటిసిలు, రాజకీయ పార్టీల నాయకులు శుభాకాంక్షలు తెలిపారు.

## మృతుని కుటుంబానికి ఆర్ధిక సహాయం

మునుగోడు, నవంబర్ 21 ప్రభాతవార్త



మునుగోడు మండలం జమస్థాన్‌పల్లి గ్రామానికి చెందిన అందుగుల యాదయ్య అనారోగ్యంతో మృతి చెందాడు. మృతుని కుటుంబానికి సీనియర్ జర్నలిస్టు జాజుల స్వామిగౌడ్ తీవ్ర సంతాపం, సానుభూతి తెలిపారు. తనవంతు సహాయంగా సమకూర్చిన రూ.5 వేల నగదును ఆయన అందజేశారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు తుపాకి పార్వతమ్మ, నెల్లికంటి సాంబశివరావు, నాయకులు జాజుల అంజయ్య, నాతి నరసింహా, జాజుల లక్ష్మయ్య, పంతంగి యాదగిరి, నారబోయిన లింగయ్య, శ్రీను, వెంకన్న, హేమంత్, ముత్యాలు, యాదయ్య, లింగయ్య తదితరులున్నారు.

## కోటయ్య కుటుంబానికి ఆర్ధిక సహాయం

తిరుమలగిరి నవంబర్ 21 ప్రభాతవార్త



మండలంలోని దుబ్బతండకు చెందిన లకావత్ కోటయ్య కుటుంబానికి ఆరాధ్య ఫౌండషన్ చైర్మన్ వాణి శ్రీకాంత్‌రాజ్ సోమవారం రూ. 5వేల ఆర్ధిక సహాయం అందించారు. ఇటీవల కోటయ్య మృతి చెందటంతో వారి ఇంటికి వెళ్లి ఆర్ధిక సహాయం చేసి ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్య క్రమంలో ఫౌండేషన్ సభ్ యులు విజయ్, ఉప్పలయ్య, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## పాల సేకరణ కేంద్రం ప్రారంభం

హుజూర్‌నగర్‌రూరల్ నవంబర్ 21 ప్రభాతవార్త



మండలంలోని శ్రీనివాసపురం గ్రామంలో హెరిటేజ్ డైరీ నేరేడుచర్ల ప్లాంట్ ఆధ్వర్యంలో హెరిటేజ్ పాలకేంద్రం ప్రారంభించారు. ఇందులో పాలుపోసే ప్రతి రైతుకు నిక్కచ్చిగా పాల నాణ్యతను బట్టి ఖచ్చితంగా రేటుతో రైతు యొక్క ఖాతాలో డబ్బులు నేరుగా ప్రతి 10 రోజుల కొకసారి జమ చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమం లో హైద్రాబాద్-2 ఏరియా మేనేజర్ సతీష్‌రెడ్డి, నేరేడుచర్ల ప్లాంట్ మేనేజర్ దార గోపయ్య, కట్టంగూర్ డైరీ మేనేజర్ పత్తిపాటి నాగరాజు మాట్లాడుతూ హెరిటేజ్ డిజిటల్ మద్యమాల ద్వారా రైతులకు వెటర్నరీ సేవలు అందిస్తుందన్నారు. ఈ అవకాశాన్ని రైతులు ఉపయోగించుకోవాలని తెలిపారు. హెరిటేజ్ పాలకేంద్రంలో పాలు పోసే ప్రతి రైతుకు రూ.2 లక్షల ప్రమాద బీమా వర్తిస్తుందన్నారు. వెటర్నరీ క్యాంపులు పెట్టి పశువులకు ఉచితంగా వైద్యం అందిస్తానన్నారు. సబ్సిడి ద్వారా పశువుల బీమా, పశువుల దాణ, 8 లీటర్ల పాలు పోసే రైతుకు ఫైనాన్స్ సంస్థ ద్వారా పాడి పశువుల కొనుగోలు నిమిత్తం రుణాలిస్తారని తెలిపారు. ఈ అవకాశాలను సక్రమంగా వినియోగించుకొని పాల ఉత్పత్తిని పెంచుకొని పాడి రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేసుకోవాలని కోరారు. ఈ కార యక్రమంలో గ్రామ సర్పంచ్ పత్తిపాటి రమ్య నాగరాజు, గ్రామపెద్దలు చావా వీరభద్రరావు, పిఏసిఎస్ చైర్మన్ కట్ట గోపాల్‌రావు, హెరిటేజ్ ప్రొక్యూర్‌మెంట్ రిప్రజెంట్ శేఖర్, పాడి రైతులు తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు అందుబాటులో ఉంటా

తిరుమలగిరి నవంబర్ 21 ప్రభాతవార్త



రైతుల సమస్యలు పరిష్కరించడానికి నిరంతరం అందుబాటులో ఉంటానని మార్కెట్ కమిటి చైర్మన్ కొమ్మినేని స్రవంతి సతీష్‌కుమార్ అన్నారు. ఆమె విలేకరులతో మాట్లాడుతూ తాను రైతు కుటుంబం నుండి వచ్చిన దానిని, రైతుల సమస్యలను వ్యాపారులతో సమన్వయం చేసి స్నేహపూర్వక వాతావరణంలో పరిష్కరిస్తామని చెప్పారు. రైతులు, వ్యాపారులు సహకరించుకోవాలని కోరారు. మార్కెట్ అభివృద్ధి కోసం మంత్రి జగదీష్‌రెడ్డి, ఎమ్మెల్యే కిశో ర్‌కుమార్ సహకారంతో కృషి చేస్తానని చెప్పారు. మార్కెట్ చైర మ్‌న్‌గా అవకాశం కల్పించిన మం త్రి, ఎమ్మెల్యేలు ప్రమాణ స్వీకారానికి వచ్చి విజయవంతం చేసిన అన్ని వర్గాల ప్రజలకు, నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## అండర్ డ్రైనేజీకి శంకుస్థాపన చేస్తున్న

తిరుమలగిరి నవంబర్ 21 ప్రభాతవార్త

తిరుమలగిరి మండలంలోని తొండ గ్రామంలో 9, 2వ వార్డులలో రూ.10 లక్షల వ్యయంతో నిర్మించిన అండర్ డ్రైనేజీకు సర్పంచ్ శాతవాహనరావు సోమవారం శంకుస్థాపన చేశారు. మొదట గ్రామ సభ నిర్వహించి గ్రామంలోసమస్యలను పరిష్కారం కోసం సమన్వయంతో చర్చించాలన్నారు. ఈ కార్య క్రమంలో ఎంపిపి నెమరుగొముల స్నేహలత, పంచాయితీ కార్యదర్శి యాకూబ్‌రెడ్డి, వార్డు మెంబర్ ఎల్లంల కొమరెల్లి, శివరాత్రి వెంకన ్న, ఎల్లయ ్య, మాజీ సర ్పంచ్ గొలుసుల పెద్దులు, మాజీ ఎంపిటిసి రామాంజనేయులు, గోపాల్‌రెడ్డి, ఇక్బాల్, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.



# జనల్ వ్యాధులపై కళాకారుల అవగాహన

**తిరుమలగిరి నవంబర్ 21 ప్రభాతవార్త**

సీజనల్ వా ్యధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలంగాణ సాంస ్కృతిక సారథి జిల్లా టీం లీడర్ పాలకుర్తి శ్రీకాంత్ చెప్పారు. సోమవారం మండలంలోని గుండెపురి గ్రామంలో తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు కళా రూపాలను ప్రదర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు తడి, పొడి చెత్తను వేరుగా వేయాలని, డిఈసి మాత్రలు వేసుకోవాలని చెప్పార ు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోని లబ్ది పొందాలని కోరారు. ఈ సమావేశంలో గుండె పురి సభ్యులు పాక రేణుక, ఎంపిటిసి జమీలాల్, ఉప సర ్పంచ్ రాణి, సాంస్కృతిక సారథి కళాబృందం సభ్యులు పల్లెల లక్ష్మణ్, వెన్నెల నాగరాజు, రాము, గడ్డం ఉద య్, ఉపేందర్, వేణు, మంజుల, నాగలక్ష్మి, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# కలెక్టరేట్‌కు పాదయాత్ర

**మునగాల నవంబర్ 21 ప్రభాతవార్త**

మునగాలలో రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన కుటుంబాలను ఆదుకునే విధంగా కృషి చేయాలని యువత చేపట్టిన పాదయాత్రను మునగాల జడ్‌పిటిసి ప్రమీల జెండా ఊపి పాదయాత్రను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మునగాల మండలంలో ఈనెల 12న జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ఆరుగురు మృతి చెందటం బాదాకరమన్నారు. మృతి చెందిన కుటుంబాలను ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని ఆమె కోరారు. ప్రమా దంగా ఉన్న వాటిని అండర్‌పాస్ రోడ్లుగా చేయాలని, సర్వీస్ రోడ్లుగా ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమ ంలో ఎంపిటిసిలు ఉప్పల రజిత, కాసర్ల కల్పన, అఖిలపక్ష నాయకులు కందిబండ ప్రభాకర్, కొప్పుల జైపాల్‌రెడ్డి, సుదీర్, ఎన్.శ్రీనివాస్, ఎలక నరేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు



# పడిపూజ మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్సీ

**హాలియా, ప్రభాతవార్త. నవంబర్ 21:**



అనుముల మండలం పాలెం గ్రామంలో అదివారం రాత్రి నిర్వహించిన అయ్యప్పస్వామి మహాపడిపూజ కార్యక్రమంలో ఎమ్మెల్సీ ఎంసీకోటిరెడ్డి పాల్గొన్నారు. ఈసందర్భంగా ఎంసీ కోటిరెడ్డి స్వామివారికి పుష్పాభిషేకం చేసి ప్రత్యేక పూజాకార్యక్రమాలను నిర్వహించి స్వామివారి తీర్థప్రసాదాలను స్వీకరించారు. కార్యక్రమంలో టీఆర్ఎస్ యువజన నాయకులు సాయిప్రసాద్, టీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మన్నెం రంజిత్‌యాదవ్, చల్లా కోటేస్, ఇరిగి నరేష్, ప్రకాష్, మల్లయ్యయాదవ్, సతీష్‌గౌడ్, అయ్యప్ప, హనుమాన్, శివ, స్వాములు తదితరులు పాల్గొన్నారు.

# ఆదర్శ వృద్ధాశ్రమంలో వృద్ధులకు అన్నదాన కార్యక్రమం

**చింతపల్లి నవంబర్ 21 ప్రభాతవార్త**



చింతపల్లి మండలకేంద్రంలోని స్థానిక ఆదర్శ వృద్ధాశ్రమంలో ఎన్ఆర్ఐకి చెందిన యువకుడు కోళ్ల జంగయ్య జన్మదినం సందర్భంగా ఆ శ్రమంలో వృద్ధులకు అన్నదానంతోపాటు పండ్లు, బ్రెడ్ పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మానవ సేవే మాధవసేవ అని నేటి సమాజంలోని యువకులు తమకు జన్మనిచ్చిన తల్లిదండ్రులను భక్తి భావం, ప్రేమానురాగాలతో చూడాల్సి న అవసరం ఎంతైనా ఉందని పేర్కొన్నారు. తల్లి, తండ్రి తర్వాతనే దైవం,గురువు అని యువకులు తెలుసుకోవాలన్నారు. సమాజంలో ఎంతో మంది తల్లిదండ్రుల పట్ల నిర్లక్ష్యంగా వహిస్తుండటంతో ఆశ్రమాలకు చేరుతున్నారని, అలాంటి వ్యక్తులు తల్లిద ండ్రుల పట్ల ప్రేమానురాగాలు కోల్పోతున్నారన్నారు. జన్మనిచ్చిన ప్రతి తల్లి దం డ్రులకు సేవ చేసుకునే భాగ ్యం కొందరికే కలుగుతుందన్నా రు. కుటుంబ విషయాల పట్ల మనస్తాపంతో కొందరు కొడుకు, కోడళ్లకు దూరమై వృద్ధ ఆశ్రమాలలో నివసిస్తున్న వృద్దులకు కొంతైనా సహాయ సహకారాలు అందించాలని వారు కోరారు. తన జన్మదినం సందర్భంగా ముమ్మందు ఈ ఆశ్రమానికి పలు సౌకర్యాలు కల్పించడంతోపాటు సహాయ సహకారాలు అందిస్తాననా న్నరు. ఈ కార్యక్రమంలో వీరి వెంట వృద్ధా శ్రమ సొసైటి చైర్మన్ డా.నర్సి ంహచారి తదితరులు పాల్గొన్నారు.

# మత్స్యకారులు తమ హక్కులతోపాటు సంఘం బలోపేతానికి కృషి చేయాలి

**ముదిరాజ్ సంఘం జిల్లా నాయకులు బుడిగె వెంకటయ్య**

**చింతపల్లి నవంబర్ 21 ప్రభాతవార్త**



చింతపల్లి మండలపరిధిలోని ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో గునమోని శ్రీను ప్రపంచ మత ్స్యకారుల దినోత్స వం సందర్భంగా తీదేడు గ్రామంలో జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముదిరాజ్ సంఘం నాయకులు బడిగె వెంకటయ్య మాట్లాడుతూ ముదిరాజ్‌లంతా సంఘం అభివృద్ధికి, సొసైటికి పాటు పడాలని సూచించారు. ప్రతి గ్రామంలో సొసైటీ భవనం కోసం కృషి చేయాలన్నారు. ఈ సందర్భంగా మత్స ్యకారుల కోసం అందించే సొసైటీలను బలోపేతం చేయడంతోపాటు ప్రభుత్వం అందించే సహాయ సహకారాలను సద్వినియోగ పరుచుకోవాలనా న్నరు. తెలంగాణ రాష్ట్రంలో ప్రతి ఒక ్కరు సంఘటితంగా హక్కుల సాధనకు కృషి చేయాలన్నారు. అదేవిధంగా 50 సంవత్సరాలు నిండిన జాలర్లకు పింఛన్ అందజేయాలని, దీంతోపాటు గూడులేని నిరుపేదలకు పకా ్క భవనాలు ప్రభుత్వం కటించాలన్నారు. తెలంగాణ రాష్ట్ర ంలో మత్స్య సొసైటీ ద్వారా మత్స్యకారులకు లోన్లు మంజూరు చేసి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. మత్స్యకారులకు చేపలు పట్టేందుకు వలలు అందించాలని వారు కోరారు. చెరువుల్లోకి చేపలు పటే ్టందుకు వెళ్లిన మత్స్యకారులకు రూ.5 లక్షలు ప్రమాద బీమా కల్పించాలని కోరారు. సొసైటీ ద్వారా చేపల మార్కెట్‌ను ఏర్పాటు చేసి మత ్స్యకారులను ప్రభుత్వం ఆదుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘ అధ్యక్షులు గునమోని శ్రీను, ఉపాధ్యక్షులు సత్త య్య, అయితగోని వెంకటయ్య, జిల్లా నాయకులు పూల యాదయ్య, శేఖర్, రాసిక యాదయ్య, రాసిక సైదులు, అంజయ్య, వెంకటయ్య, గాలయ ్య, శివ, రాములు, శంకర్, శ్రీనివాస్, మల్లయ్య, హరీష్, గోవర్ధన్, నర్సి ంహ తదితరులు పాల్ొ ్గన్నారు.

# రాజాపేట లో గొంగిడి ఫౌండేషన్ చేయూత

**రాజపేట ,నవంబర్ 21 ప్రభాతవార్త**

రాజపేట మండల కేంద్రంలో బోదాసు యాదగిరి అనారోగ్యంతో బాధపడుతూ ఆదివారం మృతి చెందగా వారి కుటుంబానికి సోమవారం గొంగిడి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయంగా 5000 రూపాయలను అందజేశారు కుటుంబాన్ని పరామర్శించారు.ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు ఆడేపు శ్రీశైలం,సందిల భాస్కర్, రేగు సిద్ధులు,ఎర్రగోకుల జస్వంత్,బెడిదే వీరేశం,కాకళ్ల చిన్న ఉపేందర్,గొల్లెన రవి,లింగాల సీతయ్య,సురేష్, వెంకటయ్య సభ్యులు పాల్గొన్నారు,

# మునగాల ఎస్ఐగా లోకేష్ బాధ్యతలు

**మునగాల నవంబర్ 21 ప్రభాతవార్త**



మునగాల ఎస్ఐగా లోకేష్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో పని చేసిన ఎస్ఐ సూర్యాపేట వీఆర్‌కు బదిలీ కావడంతో నల ్లగొండలో డిసిఆర్‌బిలో పని చేస్తున్న తాను బదిలీపై మునగాల స్టేషన్‌కు వచ్చినట్లు తెలిపారు. గతంలో సంగారెడ్డి జిల్లాలో,నల్లగొండ జిల్లా ఇంటిలిజెన్స్, సూర్యాపేటజిల్లాలోని అర్వపల్లి, తిరుమలగిరి మండలల్లో పని చేసినట్లు తెలిపారు. శాంతియుత వాతావరణం నెలకొల్పే విధంగా కృషి చేయనున్నట్లు తెలిపారు.

# నిర్లక్ష్యాన్ని వీడకుంటే ప్రజా దర్బార్‌ను అడ్డుకుంటాం

**ఆలేరు టౌన్, నవంబర్ 21, ప్రభాతవార్త:**

అండర్ పాస్ విషయంలో స్థానిక ఎమ్మెల్యే నిర్లక్ష్యాన్ని విడకుంటే ప్రజా దర్బార్ ను అడ్డుకుంటామని బీజేపీ రాష్ట్ర నాయకులు మాజి మార్కెట్ కమిటీ చైర్మన్ పడాల శ్రీనివాస్ అన్నారు. సోమవారం స్థానిక రైల్వే అండర్పాస్ సాధనకై బీజేపీ పట్టణ, మండల కమిటీ ఆధ్వర్యంలో మహాధర్న చేపట్టారు. కళాకారుల చే ఆటలు ఆడుతూ పాటలు పాడుతూ పెద్ద ఎత్తున నిరసన తెలుపుతూ , వంటావార్పు చెప్పటారు. అనంతరం విలేకర్ల సమావేశం లో ఈ సందర్భంగా మాట్లాడుతూ. ఆలేరు నియోజకవర్గం కేంద్రం మైన ఆలేరు లో అసలైన సమస్యలను పట్టించుకోకపోవడం తో, నిత్యం గతం 4 ఏళ్లుగా వేదాది మంది తరచూ ఇబ్బందులకు గురవుతున్నారని అయినా కూడా ఎమ్మెల్యే ఆలోచన విధానం ను మార్పు లేదు అన్ని, అసలు ఎమ్మెల్యే ఉన్నట్టా లేనట్టా తీవ్రంగా దుయ్యబట్టారు. అండర్ పాస్ బాధితులకు 76 మంది పట్టాలు ఇచ్చినా కానీ, 1021 సర్వే నెంబర్ లో వాటి స్థలా లాలను చూపివ్వలేదని, వెంటనే మౌలిక సదుపాయాలు పూర్తి చేయాలని, నిర్వాహకులకు పరిహారాన్ని బ్యాంకాక్ లో జమ చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమం లో ఆలేరు అసెంబ్లీ కన్వీనర్ చిరిగే శ్రీనివాస్, పట్టణ అధ్యక్షులు బడుగు జహంగీర్, మండల అధ్యక్షులు దుసరి రాఘవేంద్ర రావు, కౌన్సిలర్ సంగు భూపతి, పట్టణ ప్రధానకార్యదర్శి పులిపలుపుల మహేష్,సుధాగాని హరి శంకర్ గౌడ్, ఐడియా శ్రీనివాస్, ఐలి సందీప్, యూత్ పట్టణ అధ్యక్షులు పెరపు ఆనంద్, కళ్లెం రాజు, పసుపునురి వీరేశం, తదితరులు పాల్గొన్నారు.

# పోడు భూముల సర్వే పారదర్శకంగా నిర్వహించాలి

**సిపిఎం రాష్ట్రష కమిటీ సభ్యులు నారి ఐలయ్య**

దేవరకొండ, నవంబర్ 21, ప్రభాతవార్త: ప్రబుత్వం చేపట్టనున్న పోడు భూముల సర్వే సమగ్రంగా, పారదర్శకంగా నిర్వహించాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు నారి ఐలయ్య ప్రబుత్వాన్ని కోరారు, సోమవారం దేవరకొండ పట్టణంలో సిపిఎం కార్యాలయంలో జరిగిన డిండి , దేవరకొండ, నేరేడుగొమ్ము మండలాల కమిటీ సభ్యుల సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు, రాష్ట్ర ప్రబుత్వం నిర్వహిస్తున్న పోడు భూముల సర్వే పారదర్శకంగా జరిపి పోడు సాగు చేసుకుంటున్నా రైతులందరికీ న్యాయం చేయాలని అన్నారు, గుడిసెలలో నివసిస్తున్న పేదవారికి పట్టాలు ఇచ్చి ఇండ్లు నిర్మించాలని ప్రబుత్వాన్ని ఆయన కోరారు, సాగుదారులు సమయమును పాటిస్తూ, సమన్వయం వహించాలని సాగుదారులను కోరారు, సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో సర్వే నిర్వహించాలన్నారు, ఈ సమావేశంలో సిపిఎం దేవరకొండ మండల కార్యదర్శి నల్ల వెంకటయ్య, సిపిఎం నాయకులు బిజిలి లింగయ్య, నిమ్మల పద్మ, ఎండి రహీం, ఎడ్ల కాశయ్య, మేడం వెంకటయ్య, నల్ల చిన్న వెంకటయ్య, పంది బుచ్చయ్య, బొడిగె వెంకటేశం, నల్ల శ్రీను, తదితరులు పాల్గొన్నారు,

# రాజాపేటలో ఘనంగా అయ్యప్ప స్వామి పడిపూజ మహోత్సవం

**రాజాపేట, నవంబర్ 20 ప్రభాతవార్త**

రాజాపేటలోని శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో ఆదివారం శ్రీశ్రీశ్రీ అయ్యప్ప స్వామి మహా పడిపూజ కార్యక్రమం ఘనంగా సాంప్రదాయబద్ధంగా జరిగింది. రాజాపేటకు చెందిన గురుస్వామి పుల్లూరి ఉపేందర్ ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. బిల్డర్స్ అండ్ డెవలపర్స్ మరియు పుల్లూరి అనంతలక్ష్మి ఫౌండేషన్ ల సంయుక్త ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరగగా భక్తులు అయ్యప్ప మాల ధారణ స్వాములు అధికంగా పాల్గొన్నారు. ఉదయం నుండి సాయంత్రం వరకు విశేష కార్యక్రమాలు బ్రహ్మశ్రీ భార్గవ గురుస్వామి ఆధ్వర్యంలో జరిగాయి.

## బీసీ కులస్థులు ఐక్యంగా ఉద్యమించాలి

**బీసీలకు 50 శాతం రిజర్వేషన్ కల్పించాలి**

**24న చలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి**

**బీసీ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ గౌడ్**

**బీసీ సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు శ్యామ్ యాదవ్**

*ములుగు, నవంబర్ 21, ప్రభాతవార్త :*

బీసీ కులస్తులకు విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాలలో 50 శాతం రిజర్వేషన్ కల్పించాలని జాతీయ బీసీ సంఘం రాష్ట్రవర్కింగ్ ప్రెసిడెంట్ పులి శ్రీనివాస్ గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ములుగు జిల్లా కేంద్రంలో ఉమ్మడి జిల్లా అధ్యక్షులు బుట్టి శ్యాం యాదవ్ అధ్యక్షతన సోమవారం సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పులి శ్రీనివాస్ గౌడ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జానాబాలో అధిక శాతం ఉన్న బీసీలను అగ్ర కులాలు అణగదొక్కుతున్నాయని ఆవేదన చెందారు. జాతీయ అధ్యక్షులు ఆర్. కృష్ణయ్య ఆధ్వర్యంలో ఈనెల 24 పార్లమెంట్ ముట్టడి చేపట్టనున్నారని, బీసీలకు జానాభా దామాశా ప్రకారం చట్ట సభల్లో రిజర్వేషన్ల కోసం ముట్టడి కార్యక్రమం చేపట్టడం జరిగిందని తెలిపారు. కేంద్రంలో బీసీల మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలని, జానాభా దామాషా ప్రకారం చట్ట సభల్లో రిజర్వేషన్లు కల్పించాలని, ప్రైవేటు రంగంలో సైతం రిజర్వేషన్లు ప్రకటించాలని ఆయన తెలిపారు. బీసీలు ఐక్యంగా ఉండి తమ హక్కులకై ఉద్యమించాలని ఆయన పిలుపునిచ్చారు. బీసీలకు బీసీ బంధు ప్రకటించాలని, బీసీల సంక్షేమం కోసం కార్పోరేషన్ ద్వారా వంద శాతం సబ్సిడీతో కూడిన రుణాలు అందజేసి ఆదుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు బుట్టి శ్యామ్ యాదవ్ ములుగు జిల్లా కన్వీనర్‌గా పెట్టెం రాజును, కో కన్వీనర్లుగా తిప్పని క్రిష్ణగౌడ్, కొనుపుల సంపత్ కుమార్ లను నియమించడం జరిగింది. తమ నియామకానికి సహకరించిన జాతీయ అధ్యక్షులు ఆర్. కృష్ణయ్యకు, వర్కింగ్ ప్రెసిడెంట్ పులి శ్రీనివాస్ గౌడ్‌కు జాతీయ ఉపాధ్యక్షులు మేరుగు బాబు యాదవ్, అధ్యక్ష ప్రధాన కార్యదర్శి బుట్టి శ్యాం యాదవ్‌కు, మేరుగు శివానంద్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం నాయకులు ముత్యాల రాజు, జంపాల రవీందర్, దొంగరి మహేందర్, దొమ్మటి రాజు, వేల్పుల సంపత్, పోలు రవి, మునుకుంట్ల మహేశ్, లింగాల పూర్ణ చందర్, ఉప్పుమల్ల మహేందర్, బుర్ర వెంకటేశ్ పాల్గొన్నారు.



## పాలంపేటలో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

**మద్దతు ధర ఇచ్చేందుకే కొనుగోలు కేంద్రాలు**

**కొనుగోలు కేంద్రాలను వినియోగించుకోవాలి**

**వెంకటాపూర్ ఎంపీపీ బుర్ర రజిత సమ్మయ్య**

*వెంకటాపూర్, నవంబర్ 21, ప్రభాతవార్త :*

వెంకటాపూర్ మండలంలోని పాలంపేట గ్రామంలో ఎంపీపీ బుర్ర రజిత సమ్మయ్య సోమవారం ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. పీఏసీఎస్ ఛైర్మన్ దూదిపాల చంద్రారెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కొనుగోలు కేంద్రం ప్రారంభానికి స్థానిక సర్పంచ్ డోలి రజిత శ్రీనివాస్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం రైతులకు మద్దతు ధర కల్పించేందుకే ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశారని తెలిపారు. రైతులు దళారులను ఆశ్రయించకుండా కొనుగోలు కేంద్రాలలో తాము పండించిన వరిధాన్యం విక్రయించుకోవాలని అన్నారు. ఏ గ్రేడు వరి ధాన్యానికి రూ. 2060 లు, సి గ్రేడు ధాన్యానికి రూ. 2040 లు ప్రభుత్వం మద్దతు ధర చెల్లిస్తుందని ఆమె అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ రైతుల కోసం రైతు బంధు, రైతు బీమా, 24 గంటల ఉచిత విద్యుత్ అందిస్తున్నారని ఆమె వివరించారు. కేంద్ర ప్రభుత్వానికి సరైన మద్దతు ప్రకటించని కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రం ప్రజల పట్ల చిత్తశుద్ధి లేకుండా మాట్లాడుతుందని తెలిపారు. ఈ ప్రారంభ కార్యక్రమంలో వెంకటాపూర్ పీఏసీఎస్ ఛైర్మన్ కాసర్ల కుమారస్వామి, ఆయా గ్రామాల సర్పంచులు మేడబోయిన అశోక్, సొసైటీ డైరెక్టర్లు, సీఈఓ యాసం శంకరయ్య, ఎంపీటీసీలు, వార్డు సభ్యులు, రైతులు, పీఏసీఎస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## బండ్లపాడు రైతులకు పట్టాలు ఇవ్వాలని ధర్నా

*ములుగు, నవంబర్ 21, ప్రభాతవార్త :*

వెంకటాపూర్ మండలంలోని బండ్లపాడు పోడు రైతులకు పట్టాలు ఇవ్వాలని ములుగు జిల్లా కలెక్టరేట్ ముందు సోమవారం రైతులు ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమం దిగిని సమ్మయ్య అధ్యక్షతన జరుగగా ప్రజా సంఘాల జేఏసి చైర్మన్ ముంజాల బిక్షపతి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బండ్లపాడు పోడు రైతులు కొన్నేళ్లుగా సాగుచేసుకుంటున్నారని గతంలో పోడు భూములకు అక్రమ అరెస్టులు, జైలు జీవితం గడిపారని ఆయన తెలిపారు. ఈ భూముల కోసం గతంలో ఎన్నోసార్లు కలెక్టర్‌కు , తహసీల్దార్‌కు, ఫారెస్టు అధికారులకు వినతి పత్రాలు అందించినా ఫలితం లేదని ఆవేదన చెందారు. అర్హులైన నిరుపేదలకు పట్టాలివ్వాలని ఆయన తెలిపారు. ఈ ధర్నాలో నాయకులు బుర్ర సాంబయ్య, దొమ్మటి సదయ్య, రత్నం దామోదర్, సామర్ల బాలరాజ్, రెడ్డి సంపత్, దిగిని సమ్మక్క, పల్లెబోయిన లలిత, గాదె కొమురక్క, ఊరపెద్ది వరలక్ష్మీ, పాలకుర్తి సమ్మయ్య, చంద సదానందం, గాదె కుమార్, వేల్పుల ప్రమీల తదితరులు పాల్గొన్నారు.



## వైఎస్సార్‌టిపి ప్రచార రథాన్ని ప్రారంభించిన

**ములుగు జిల్లా అధ్యక్షులు ఆర్. శ్రీనివాస్ రెడ్డి**

*ములుగు, నవంబర్ 21, ప్రభాతవార్త :*

ఈ నెల 25 నుండి ములుగు జిల్లాలో వైఎస్సార్‌టిపి అధినేత షర్మిలమ్మ చేపట్టనున్న ప్రజా ప్రస్థాన యాత్ర ప్రచార రథాన్ని ములుగు జిల్లా అధ్యక్షులు రామ సహాయం శ్రీనివాస్ రెడ్డి సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజశేఖర్ రెడ్డి పాలనను మళ్లీ తీసుకురావడం కోసం షర్మిలమ్మ పోరాటం చేస్తుందని అన్నారు. పాదయాత్రలో దళితులు, మైనార్టీలు, మహిళలు, విద్యార్థులు, యువకులు, ఆదివాసీ గిరిజనులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన నాయకులు అన్న తిరుపతి, నాయకులు ఎండీ.ఖాదర్, ఏషిక బిక్షపతి, మెట్టు సురేష్, కొండబోయిన దిలీప్, బల్ల ప్రతాప్, ఆకాశ్ తదితరులు పాల్గొన్నారు.



## సాంబయ్య మరణం తీరనిలోటు

**రూ.14 వేలు అందించిన మిత్ర బృందం**

*ములుగు, నవంబర్ 21, ప్రభాతవార్త :*



ములుగు మండలంలోని ఇంచర్ల గ్రామానికి చెందిన సోమల్ల సాంబయ్య అకాల మరణం చెందడం తీరని లోటని ఆర్ట్ జూనియర్ కళాశాల ములుగు మిత్ర బృందం అన్నారు. సాంబయ్య దశదిన కర్మకుఱ మిత్రులు హాజరై నివాళులర్పించి, కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు. మృతుని కుటుంబానికి తోటి స్నేహితులు రూ. 14 వేలు అందజేసి వారి దాతృత్వం చాటుకున్నారు. ఆర్ట్ కాలేజ్ మిత్ర బృందం నల్లబెల్లి సాంబయ్య పటేల్, ఎండీ. సిరాజ్, సానికొమ్ము శ్రీనివాస్ రెడ్డి, రేగులపాటి అశోక్, లింగస్వామి, వసంతరావు, కరణ్ సింగ్, ఈర్షద్ అహ్మద్, రామ్ గౌడ్, సానికొమ్ము శ్రీకాంత్ రెడ్డి, ఎండీ. అల్లిపాషాలు ఆర్థిక సహాయం అందించారు. మృతునికి భార్య, కూతురు, కుమారుడు ఉన్నారు.

## ఆదివాసీ సంక్షేమ పరిషత్ ఆధ్వర్యంలో ఐటీడీఏ ముట్టడికి యత్నం

**పోలీస్ పహారలో ఐటీడీఏ**

**పీవోకు వినతిపత్రం అందజేసిన ఆదివాసీ నాయకులు**

*ఏటూర్‌నాగారం, నవంబర్ 21, ప్రభాతవార్త:*

ఆదివాసీ సంక్షేమ పరిషత్ ఆధ్వర్యంలో సోమవారం ఐటీడీఏ ముట్టడికి యత్నం చేయగా పోలీసులు భారీగా మోహరించి ఆదివాసీ నాయకులను అరెస్టు చేసి ఐటీడీఏ వద్ద సీఐ రాజు, ఎస్ఐ రమేష్ ల ఆధ్వర్యంలో భారీ బందో బస్త్ ఏర్పాటు చేశారు. సోమవారం ఐటీడీఏ దిగ్బంధానికి సిద్ధమవుతున్నారన్న సమాచారంతో పోలీసులు ముందస్తు చర్యగా భారీ బందోబస్త్ ఏర్పాటు చేశారు. ఆదివాసీ సంక్షేమ పరిషత్ ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ సామాజిక వైద్యశాలలో గిరిజనేతరుల నియామకాన్ని నిరసిస్తూ గత 25 రోజుల నుంచి రిలే నిరాహార దీక్షలు చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా ఆదివాసీ సంక్షేమ పరిషత్ రాష్ట్ర నాయకులు పూనెం శ్రీనివాస్ మాట్లాడుతూ ఆదివాసీ హక్కులను అధికారులు నిర్వీర్యం చేస్తున్నారని మండి పడ్డారు. ప్రభుత్వ సామాజిక వైద్యశాలలో గిరిజనేతరులకు కల్పించిన ఉద్యోగాలను తక్షణమే రద్దు పరిచి అర్హులైన ఆదివాసీ నిరుద్యోగులకు ఉద్యోగవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. అనంతరం పలు వినతులతో కూడిన వినతిపత్రాన్ని పీవో అంకిత్‌కు అందజేశారు. పోడు భూములకు 2006 చట్ట ప్రకారం హక్కు పత్రాలు ఇవ్వాలని జీవో ఎంఎస్ 3 ని పటిష్టంగా అమలు చేయాలని, 1/70 చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని, ఐటీడీఏలో దీర్ఘకాలిక ఉద్యోగులను బదిలీ చేయాలని, ఆశ్రమ పాఠశాలలోని డైలీ వైజ్ వర్కర్లను క్రమ బద్ధీకరించాలని కోరారు. ఆశ్రమ వసతి గృహాలలో ఏఎ న్ఎంలను తక్షణమే నియమించాలని, అర్హులైన వారందరికీ ఉద్యోగాల కోసం ఏజెన్సీ సర్టిఫికెట్లను అందజేయాలని కోరుతూ పలు వినతులతో కూడిన వినతిపత్రాన్ని పీవోకు అందజేశారు. ఈ సందర్భంగా పీవో అ౦కిత్ మాట్లాడుతూ నిబంధనల మేరకు సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ సంక్షేమ పరిషత్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సోయం కామరాజు, రాష్ట్ర కార్యదర్శి పాండు హేమసుందర్, ములుగు జిల్లా కన్వీనర్ పర్సిక సతీష్, దాసరి రాజేశ్వరరావు , తాటి సుధాకర్, పూనెం జనార్దన్, నూపా నాగేశ్వరరావు, బోధె బోయిన సురేష్, ఆదివాసీ మహిళా సంక్షేమ పరిషత్ ములుగు జిల్లా అధ్యక్షురాలు బోదె బోయిన స్వాతి, చేల్ల సమంతకమణి, కొవ్వుల సరిత, పాయం భారతి, సోలం అరుణకుమారి, రామలక్ష్మీ, రమాదేవి, ప్రమీల, స్వప్న తదితరులు పాల్గొన్నారు.



# మహాశివునికి రుద్రాభిషేకం.. శివుడికి అన్నపూజ

*రఘునాథపల్లి, నవంబరు21 ప్రభాతవార్త :*



మండలకేంద్రమైన రఘునాథపల్లిలో గల శ్రీమహదేవస్వామి దేవాలయంలో కార్తీకమాసం చివరి సోమవారం మహాశివుడికి అభిషేకాలు, అన్నపూజ జరిపారు. ఆలయ అర్చకులు పిండిప్రోలు శ్రీనివాసశర్మ ప్రత్యేకంగా పూజలు వైభవంగా నిర్వహించారు. శివోహం.. నామస్మరణలు జరిగాయి. భక్తులు పెద్దసంఖ్యలో హాజరై శివుడిని దర్శించు కున్నారు. ఈసందర్భంగా శివనామస్మరణతో ఆలయప్రాంగణం మార్మోగింది. తమ ఇష్టదైవమైన మహాశివున్ని కుంకుమ పూజ ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండలంలోని వివిధ ఆలయాల్లో కార్తిక మాసం సందడి సందడి నెలకొంది. కార్తీక మాసం దీపాల వెలుగులతో ఆలయాలు కళకళలాడాయి. మహిళల పెద్దఎత్తున కార్తీక దీపాలు వెలిగించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ కూరెళ్ల ఉపేందర్‌గుప్తా రేణుక దంపతులు, మంచాల ఉపేందర్ సూర్యకళ, మంచిన కవిత వినయ్‌కుమార్, లగిశెట్టి లింగయ్య మహిళ భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం కేసీఆర్ ద్వారానే ముదిరాజుల ఆర్థికాభివృద్ధి

*బచ్చన్నపేట, నవంబరు21 ప్రభాతవార్త :*

సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల ద్వారానే ముదిరాజులు ఆర్థిక అభివృద్ధి చెందారని ఎంపీపీ బావండ్ల నాగజ్యోతి కృష్ణంరాజు



అన్నారు. ప్రపంచ మత్స్యకార్మిక దినోత్సవం సందర్భంగా కట్కూరు గ్రామంతోపాటు వీఎస్ఆర్‌నగర్, మత్స్యశాఖ సహకార సంఘం సభ్యులు ముదిరాజ్‌సంఘం సభ్యులు జెండా ఆవిష్కరణ చేశారు. కార్యక్రమంలో కట్కూరు గ్రామసర్పంచ్ ముసిని సునితరాజు, వీఎస్ఆర్‌నగర్‌సర్పంచ్ కోనేటి స్వామి, కట్కూరు గ్రామ మత్స్యశాఖ సంఘం అధ్యక్షుడు గొడుగు రాజనర్సయ్య, ఉపాధ్యక్షుడు గంజి గోపాల్, కార్యదర్శి రెడ్డెం విదేయ్ కుమార్, డైరెక్టర్లు రెడ్డబోయిన అశోక్, గొడుగు లక్ష్మీనారాయణ, ఏదుసత్య నారాయణ, రెడ్డెం బాలరాజు, బోయిని సిద్దిమల్లు, బొయిని సిద్దిరాజు కులసంఘం సభ్యులు పాల్గొన్నారు.

# వృద్ధ మహిళలకు మఫ్లర్ల పంపిణీ

*లింగాలఘణపురం, నవంబరు21 ప్రభాతవార్త :*

చలి ఎక్కువగా ఉన్నందున ఈ చలినుంచి రక్షించుకునేందుకు పేద మహిళ వృద్దులకు ఎంతో కొంత ఉపయోగపడుతుందనే ఉద్దేశంతో కళ్లెం గ్రామసర్పంచ్ వృద్ధ మహిళలకు మఫ్లర్లను పంపిణీ చేశారు. ఈసందర్భంగా వారికి 300 వరకు మఫ్లర్లను తెప్పించి పేద వారైన వృద్ధ మహిళలకు సోమవారం వాటిని కళ్లెం గ్రామ హెల్త్ సెంటర్ వద్ద అందించారు. ఈసందర్భంగా మహిళ వృద్ధులు సర్పంచ్‌కు కృతజ్ఞతలు తెలియచేశారు.



# ఐలమ్మ పేరుతో మ్యూజియం ఏర్పాటు చేయాలి

## -బెంగళూరు రచయిత్రి కె.శాంతికుమారి

*పాలకుర్తి, నవంబరు21 ప్రభాతవార్త :*

వీరనారి ఐలమ్మ పేరుతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పాలకుర్తిలో ప్రత్యేకంగా మ్యూజియం ఏర్పాటు చేయాలని బెంగళూరుకు చెందిన ప్రముఖ రచయిత్రి, ఇండియన్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ ఐఎఫ్‌డబ్ల్యూజె జాతీయ ఉపాధ్యక్షురాలు కె.శాంతికుమారి అన్నారు. సోమవారం పాలకుర్తిలోని తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధురాలు ఐలమ్మ ఇంటిని సందర్శించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ తాను వేసిన పుస్తకంలో వీరనారిఐలమ్మ, మల్లు స్వరాజ్యం, మోటూరు ఉదయం, సుందరయ్య గురించి ప్రత్యేకంగా రాసానని, ఐలమ్మ పోరాటం నిత్యస్ఫూర్తి దాయకమన్నారు. ఆమె గురించి భవిష్యత్ తరాలకు తెలిసేందుకు పాలకుర్తిలో మ్యూజియం ఏర్పాటు అవసరం అన్నారు. ఐలమ్మ గురించి సమగ్రంగా పుస్తకం రావాల్సిన అవసరం ఉందని, ఐలమ్మ పుస్తకానికి కేంద్ర సాహిత్య అవార్డు ఎందుకు రాలేదని ఆమె అన్నారు. మామిండ్ల రమేష్ రాజా రాసిన విప్లవమూర్తి పుస్తకానికి కేంద్ర సాహిత్య అవార్డు రావాల్సి ఉండేదని, పుస్తకం చిన్నదా పెద్దదా అని చూడకుండా అవార్డు ఇవ్వాలని, 2015లోపుస్తకం తీసుకవచినచనట్లు రమేష్‌రాజా ఆమెకు తెలిపారు. జర్నలిస్టులందరికి కన్నడ తరహాలో 15వేలు ప్రతినెల పెన్షన్ ఇవ్వాలని, అక్కడ పెన్షన్ కమిటీ సభ్యురాలుగా ఉండి పోరాడి పెన్షన్ సాధించానని ఆమె తెలిపారు. జర్నలిస్టు చనిపోయాక ఐదులక్షలు ఇవ్వడం కాదని, బతికుండగానే ప్రతినెల పెన్షన్ ఇచ్చి ఆదుకోవాలని, ప్రతీ జర్నలిస్టుకు ఇంటిని నిర్మాణం చేసి ఇవ్వాలని అందుకు ప్రభుత్వం బాధ్యత తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ (ఎంఎల్) లిబరేషన్ రాష్ట్ర కార్యదర్శి విప్లవమూర్తి ఐలమ్మ పుస్తక రచయిత మామిండ్ల రమేష్‌రాజా, ఐలమ్మ వారసులు మాజీ సర్పంచ్ చిట్యాల రామ చంద్రం, చిట్యాల సంపత్, రిటైర్డ్ ఉపాధ్యాయుడు పాపయ్య పాల్గొన్నారు.



# తెలంగాణలో ముదిరాజులకు స్థానం కల్పించాలి

*జనగామ టౌన్, నవంబరు21 ప్రభాతవార్త :*

ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం సందర్భంగా జనగామ మేప ఆధ్వర్యంలో పట్టణంలోని స్థానిక బతుకమ్మ కుంట మైదానంలో భారీ ఎత్తున చేప చిత్రాన్ని వేశారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ జిల్లానాయకులతో పాటు మేప జనగామ నాయకులు డాక్టర్ మాచర్ల బిక్షపతి ముదిరాజ్ హాజరై మాట్లా డుతూ రాష్ట్రంలోఅత్యధిక ఓటుబ్యాంకు కలిగిఉటువంటి జాతి ముదిరాజ్ అని జనాభాలో 14శాతం ముదిరాజులు కలిగిన టువంటి తెలంగాణలో ముదిరా జులకు స్థానం కల్పించాలని, ముదిరాజ్ మత్స్యకార్మికులకు ప్రభుత్వం ద్వారా లభించే అన్ని అవకాశాలను అందించాలని తద్వారా ముదిరాజ్ జాతి అభ్యున్నతికి తోడ్పాటు అందించాలని కోరారు. అదేవిధంగా దేశ జీడీపీలో 2శాతం జీడీపీ కేవలం ఫిషరీస్ మీదనే రావడం జరుగుతుందని, కావున మత్స్యరంగం మీద ఆధారపడిన ఎంతోమందికి న్యాయం జరిగేలా చూడాలని దేశ, రాష్ట్ర ప్రభుత్వాలను ఈసందర్భంగా కోరారు. కార్యక్రమంలో ఇట్టబోయిన శ్రీనివాస్, పిట్టలకుమార్, కీర్తి వీరేందర్, పెండెల శ్రీనివాస్, పిట్టలసత్యం, తుపాకుల రాములు, పిట్టలసురేష్, కాగితాల అజయ్‌కుమార్, మామిండ్ల భాస్కర్, మామిండ్ల అంజయ్య, శానబోయిన మహిపాల్, కోట వినోద్ పాల్గొన్నారు.







# ముదిరాజుల హక్కుల కొరకు ఐక్యంగా పోరాడాలి

*స్టేషన్‌ఘన్‌పూర్, నవంబరు21 ప్రభాతవార్త :*

ముదిరాజులు తమ హక్కుల సాధనకై ఐక్యంగా పోరాడాలని ముదిరాజ్ మహాసభ మండల అధ్యక్షుడు నీల వెంకటేశ్వర్లు ముదిరాజ్ కోరారు. తెలంగాణ ముదిరాజ్ మహాసభ ఆవిర్భావ దినోత్సవం, ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం పురస్కరించుకుని మండలంలోని ఇప్పగూడెం గ్రామంలోని కమ్యూనిటి హాలువద్ద ముదిరాజ్ మహాసభ జెండాను సోమవారం మత్స్యపారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షుడు అన్నెపు రమేష్ ఆవిష్కరించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్య అతిథిగా మహాసభ మండల అధ్యక్షులు నీల వెంకటేశ్వర్లు పాల్గొని మాట్లాడారు. ముందుగా ప్రమాదవశాత్తు మృతిచెందిన మత్స్య సొసైటీ సభ్యులకు మౌనం పాటించి సంతాపం తెలిపారు. అదేవిధంగా మత్స్యసొసైటీ అధ్యక్షునితోపాటు మాజీ అధ్యక్షులను కార్యదర్శులను, మండల అధ్యక్షుడు వెంకటేశ్వరున్లను శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ముదిరాజ్ మహాసభ మండల నాయకులు బూర్ల ఉప్పలయ్య, సొసైటీ ఉపాధ్యక్షులు లింగనబోయిన వీరస్వామి, ప్రధాన కార్యదర్శి పిట్టల నరేందర్, డైరెక్టర్లు వనరాయుడు, లింగనబోయిన శేఖర్, తొడెంగల మల్లయ్య, అన్నెపు వీరమల్లు, వార్డుసభ్యులు లింగనబోయిన శ్రీనివాస్, గొడుగు రాజు, మాజీ అధ్యక్షులు అలువాల నర్సయ్య, ఎర్రన్నా, పెదాపురం, యాతం చేరాలు పాల్గొన్నారు.




# దివ్యాంగుల క్రీడలు విజయవంతం చేయాలి

*పాలకుర్తి, నవంబరు21 ప్రభాతవార్త :*

ఈనెల 23, 24వ తేదీలలో ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా జనగామ జిల్లాకేంద్రంలో జరిగే దివ్యాంగుల జిల్లాస్థాయి క్రీడలను ప్రభుత్వం నిర్వహిస్తుందని, వీటిని జయప్రదం చేయాలని దయన్న దివ్యాంగుల సేవాసమితి పాలకుర్తి నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి మంద ఎల్లయ్య కోరారు. సోమవారం మండలకేంద్రంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ నియోజకవర్గంలోని దివ్యాంగులు జిల్లాస్థాయి క్రీడల్లో పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించాలని, ఈ అవకాశాన్ని అందరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ క్రీడలలో విజేతలకు డిసెంబరు 3న జిల్లా ప్రభుత్వ యంత్రాంగం బహుమతులు అందచేస్తుందని తెలిపారు. సమావేశంలో సంఘం నాయకులు గాదరి యాదగిరి, బొంకూరి ఉప్పలయ్య, మద్దికుంట్ల స్వామి, వెంకన్న, బిక్కు, కుమారస్వామి, సంధ్య పాల్గొన్నారు.

# సైబర్ నేరాలపట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

*రఘునాథపల్లి, నవంబరు21 ప్రభాతవార్త :*

రఘునాథపల్లి మండల ప్రజలు,యువకులు ఆన్‌లైన్ మోసాలకు గురికాకుండా అప్రమత్తంగా ఉండాలని ఎస్ఐ ఎన్.వీరేందర్ తెలిపారు. సోమవారం మండలకేంద్రంలో సాయంత్రం ఆయన ప్రజలకు సైబర్‌నేరాలపట్ల అవగాహన కల్పించారు. యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, అపరిచిత వ్యక్తులపట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, కొత్తవారు కనిపిస్తే 100ఫోన్‌చేసి సమాచారం అందించాలని తెలిపారు. గ్రామంలో సీసీకెమెరాలు ఏర్పాటు చేసుకుని దొంగతనాలను నిర్మూలించుకోవాలని తెలిపారు. ఎవరైనా సైబర్ నేరాలకు గురైతే 1930నంబర్‌కు సమాచారం అందించాలన్నారు. కార్యక్రమంలో కానిస్టేబుల్ యుగేందర్, గ్రామస్థులు, యువకులు పాల్గొన్నారు.



## ఏటిఎం నుండి నగదు తీసుకునే సమయంలో జాగ్రత్తలు వహించాలి

**- జిల్లా ఎస్పీ శరత్‌చంద్ర పవార్**

*మహబూబాబాద్, నవంబర్ 21, ప్రభాతవార్త:*



ఎవరైనా సరే ఏటిఎం సెంటర్‌కు వెళ్లి నగదు తీసుకునే సమయంలో తగిన జాగ్రత్తలు పాటించకపోతే మీకు తెలియకుండానే మీ డబ్బులు సైబర్ నేరగాళ్ల చేతులోకి వెళతాయని జిల్లా ఎస్పీ శరత్‌చంద్ర పవార్ తెలిపారు. సోమవారం జిల్లా కేంద్రంలోని పోలీసు కార్యాలయంలో ఆయన మాటాడుతూ సెక్యూరిటీ గార్డు లేకుండా సరిగా పనిచేయని సిసి కెమెరా ఏటిఎం సెంటర్లను సైబర్ నేరగాళ్లు టార్గెట్ చేస్తూ ఏటిఎం పిన్ నెంబరును గాని, వేలిముద్రను గాని దొంగలిస్తున్నారని, అందుకే ఏటిఎం వాడే ప్రతి చోట జాగ్రత్తలు వహించాలని సూచించారు. మీ బ్యాంకు ఖాతాకు సంబంధించిన లావాదేవీలలో మీకు తెలియకుండానే ఏమైనా జరుగుతున్నాయో ఫోన్ నెంబరు, మెసేజ్ ద్వారా, ఆన్‌లైన్ బుకింగ్‌లో చూసుకోవాలన్నారు. తెలియని వ్యక్తులు పంపించే అనుమానాస్పద లింకులపై క్లిక్ చేసి డౌన్‌లోడింగ్ చేయకూడదన్నారు. ఏదైనా సంఘటన జరిగితే హెల్ప్‌లైన్ నెం.1930, 100, 1112ని సంప్రదించాలని కోరారు.

## మత్స్యకారుల త్యాగాలు వెలకట్టలేనివి

**- గంగపుత్ర జిల్లా అధ్యక్షులు మైసా నాగయ్య**

*మహబూబాబాద్ నెహ్రూసెంటర్, నవంబర్ 21, ప్రభాతవార్త:*

ప్రపంచ వ్యాప్తంగా జలాశయాలు, సముద్రాలు, నదులు, చెరువులు, సరస్సులలో మత్స్య సంపదను వెలికితీసే క్రమంలో అత్యధికంగా వేటాడడం వలన, సముద్రం తీరంలో స్థాపించిన ఫ్యాక్టరీల వలన జల



కాలుష్యం పెరిగి మత్స్య సంపదపై తీవ్ర ప్రభావం చూపుతుందని గంగపుత్ర జిల్లా అధ్యక్షులు మైసా నాగయ్య అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని గంగపుత్ర సంఘ కార్యాలయంలో ప్రపంచ మత్స్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మత్స్యకారులకు ఏదైనా ప్రమాదం జరిగినప్పుడు అందరూ కలిసికట్టుగా ఉండాలని మత్స్యసంపదకు ప్రభుత్వాలు తోడ్పాటునందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో దేశబోయిన వెంకటస్వామి, ఉపేందర్, అనిల్ కుమార్, డోలి లింగుబాబు, రామ్మూర్తి, నర్సయ్య, విజయ్ కుమార్, దశరథ, డోలి సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలి

*మహబూబాబాద్, నవంబర్ 21, ప్రభాతవార్త:*

ఈ నెల సూర్యాపేటలో జరిగే భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని సంఘ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఎండీ జబ్బార్, తెల్లబోయిన లక్ష్మయ్యలు అన్నారు. సోమవారి జిల్లా కేంద్రంలోని సంఘ కార్యాలయంలో రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ కరపత్రాలను ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ మహాసభలో రాష్ట్రంలోని భవన నిర్మాణ కార్మికుల జీవన పరిస్థితులు, వారు ఎదుర్కొంటున్న సమస్యలు, ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలపై చర్చించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో చెన్నయ్య, సైదులు, శేఖర్, యాకూబ్, వట్ట వెంకన్న, రఫీ, రహిమ, ముత్తమ్మ, తదితరులు పాల్గొన్నారు.



## పనులు పూర్తి కావస్తున్న నూతన కలెక్టర్ కార్యాలయం

**- పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలి**

**- జిల్లా కలెక్టర్ కె. శశాంక**

*మహబూబాబాద్, నవంబర్ 21, ప్రభాతవార్త:*

నూతనంగా నిర్మిస్తున్న కలెక్టరేట్ కార్యాలయ పనులు ముగింపు దశకు



వచ్చిన సందర్భంగా సోమవారం జిల్లా కేంద్రంలోని నూతన కలెక్టరేట్ కార్యాలయ భవనాన్ని జిల్లా కలెక్టర్ కె. శశాంక అధికారులతో కలిసి పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కలెక్టరేట్ చుట్టూ నాటిన మొక్కలను కాపాడాలని, ఖాళీగా ఉన్న ప్రదేశాలలో మొక్కలు నాటాలన్నారు. సిసి రోడ్డు పనులను త్వరితగతిన పూర్తి చేయాలని కార్యాలయం చుట్టూ ఉన్న ప్రాంతాలలో మట్టి లేకుండా చూడాలన్నారు. ఆయన వెంట వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణపై కేంద్ర ప్రభుత్వం మౌనం వీడాలి

**- ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ చాగంటి రమేష్**

*మహబూబాబాద్ అగ్రికల్చర్, నవంబర్ 21, ప్రభాతవార్త:*

కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణపై మౌనం విడిచి పార్లమెంటులో బిల్లు పెట్టాలని ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ చాగంటి రమేష్ మాదిగ అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని ఓసి క్లబ్‌లో ఎమార్పీఎస్ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వర్గీకరణ కోసం అనేక సంవత్సరాలుగా పోరాడుతున్నప్పటికీ పాలక ప్రభుత్వాలు నిర్లక్ష్యం చూపుతుందని, ఇలాగే ఉంటే దక్షిణాది రాష్ట్రాలలో తగిన రాజకీయ మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందన్నారు. ఉద్యమాలను ఉదృతం చేసి హక్కులను సాధించుకుంటామని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సీనియర్ నాయకులు పోలెపాక ఎల్లయ్య, కందిపాటి భిక్షపతి, సంగెపొంగు శ్రీనివాస్, తుడుం లక్ష్మయ్య, వెంకటమల్లు, ఎమ్మెస్ఎఫ్ నాయకులు చెన్నూరి వెంకటేష్, రాచమల్ల ముఖేష్, తదితరులు పాల్గొన్నారు.



## దళిత, గిరిజనులకు భూమి ఉన్నా ప్రభుత్వ సదుపాయం రావడం లేదు

**- జిల్లా పరిషత్ టీఆర్ఎస్ ఫ్లోర్ లీడర్ మంగళంపల్లి శ్రీనివాస్**

*మహబూబాబాద్ రూరల్, నవంబర్ 21, ప్రభాతవార్త:*

తొర్రూరు మండలంలోని వెలికట్టె గ్రామ శివారులోని ప్రభుత్వ అసైన్డ్ భూమిని సుమారు 260 ఎకరాలు గత ప్రభుత్వాలు ఎస్సీ, ఎస్టీ కుటుంబాలకు ఇచ్చి పట్టాలు కూడా చేయడం జరిగిందని తొర్రూరు జెడ్పీటీసి, జిల్లా ప్రజా పరిషత్ టీఆర్ఎస్ పార్టీ ఫ్లోర్ లీడర్ మంగళంపల్లి శ్రీనివాస్ తెలిపారు. సోమవారం జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో ప్రజావాణిలో భాగంగా జిల్లా అదనపు కలెక్టర్లు అభిలాష అభినవ్, ఎం. డేవిడ్‌లను కలిసి ఆ ప్రాంత దళిత, గిరిజన రైతులతో కలిసి వినతిపత్రం అందచేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ ఆ భూమిని కొందరు రైతులు కుటుంబ అవసరాల కోసం విక్రయించడం జరిగిందని, కొనుగోలు చేసిన రైతులు కూడా ఎస్సీ, ఎస్టీ కుటుంబాలకు సంబంధించిన వారేనని పండించిన పంటలను మార్కెట్‌లో అమ్ముకోవడానికి పట్టాదారు పాస్‌పుస్తకాలు లేక ప్రభుత్వం ఇచ్చే రైతుబంధు, రైతు చనిపోతే రైతుభీమా, బ్యాంకులలో ఋణాలు అందక ఇబ్బందులు పడుతున్నారన్నారు. అసైన్డ్ భూమి కలిగిన రైతులు పలుమార్లు ప్రజావాణిలో ఫిర్యాదు చేయడం జరిగిందని, ఇప్పటికైనా అధికారులు చొరవ చూపి సర్వే నెం.58లో గల భూములను ప్రభుత్వ నిషేధిత జాబితా నుండి తొలగించి రైతులకు పట్టాదారు పాస్‌పుస్తకాలు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.



## సీఎం సహాయ నిధి పేదలకు కొండంత భరోసా

*పెద్దవంగర,నవంబర్ 21,ప్రభాతవార్త*

ప్రజా సంక్షేమమే ధ్యేయంగా టీఆర్ఎస్ ప్రభుత్వం కృషి చేస్తున్నదని,వారి కష్టసుఖాలలో అండగా నిలుస్తుందని యంపిపి ఈదురు రాజేశ్వరిఐలయ్య అన్నారు.మండల కేంద్రంలోని చిట్యాల గ్రామానికి చెందిన అనపురం యాకయ్యకు రూ.60వేలు,అలాగే వద్దెకొత్తపల్లి గ్రామానికి చెందిన శిరంశెట్టి వసంతకు రూ.30వేలు,పల్లపు పిచ్చయ్యకు రూ.25వేలు,తంగళ్లపల్లి వినోదకు రూ.22వేల 5వందల రుపాయాల చెక్కులను అందజేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆర్థిక స్థోమత లేక అనారోగ్యల బారిన పడుతున్న పేదలకు సీఎం సహాయ నిధి కార్పొరేట్ వైద్యంతో స్వస్థత పొందేందుకు ఎంతగానో దోహదపడుతుందన్నారు. మంత్రి ఎర్రబెల్లి దయాకర్ సహకారంతో ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందుతున్నాయని ఆమె అన్నారు.తెలంగాణ ప్రభుత్వం బడుగు బలహీన వర్గాల సంక్షేమం,ఆరోగ్యం పట్ల పూర్తి భరోసా కల్పిస్తోందని



అన్నారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ఈదురు ఐలయ్య, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ముత్తినేని శ్రీనివాస్,రైతు కోఆర్డినేటర్ మల్లికార్జునచారి,ఉప సర్పంచ్ శ్రీనివాస్,గ్రామ పార్టీ అధ్యక్షుడు కుమారస్వామి,కొల్లూరి రమేష్,నాయకులు సుదర్శన్,యాకయ్య, నారయణ,వెంకన్న,సోమయ్య,రాములు,అశోక్,బాలయ్య,శంకర్,సతీష్,చందర్,బీరన్న,ఎల్లయ్య,సోమల్లు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మత్స్యకారుల దినోత్సవం

*పెద్దవంగర,నవంబర్ 21,ప్రభాతవార్త*

మండలంలో ముదిరాజ్ మహాసభ మండల అధ్యక్షుడు కనుకుంట్ల నరేష్ అధ్వర్యంలో సోమవారం మత్స్యకార దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహి ంచారు.ఈ సందర్భంగా గ్రామా లలో జెండాలను అవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం మత్స్యకారుల సమస్యలను పరిష్క రించే విధంగా కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ముదిరాజ్ నాయకులు పాల్గొన్నారు



## రౌడీషీటర్లు గోడవల్లో
# తలదూర్చ కూడదు

### మట్వాడా ఇన్స్పెక్టర్ సిహెచ్.రమేష్

*వరంగల్ క్రైం ప్రబాతవార్త నవంబర్21:*



వరంగల్ డివిజన్ మట్వాడా పోలీస్ స్టేషన్ పరిదిలోని రౌడీ షీటర్లు సత్ప్రవర్తన కలిగి ఉండాలని మట్వాడా ఇన్స్ పెక్టర్ సిహెచ్.రమేష్ మెచ్చరించారు. సోమవారం రెగ్యూలర్ కౌన్సిల్‌లో భాగంగా స్టేషన్ పరిదిలోని రౌడీషీటర్లతో సమావేశం నిర్వహించి వారి జీవన విధానం అడిగి తెలుసుకున్నారు. ఈ సంధర్బంగా సిఐ మాట్లాడుతూ రౌడీ షీటర్లు ఎలాంటి భూదగాదాల్లో, గోడవల్లో తలదూర్చ కూడదని, ఎక్కడైనా శాంతి భద్రతలకు విగాదం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. దినసరి చర్యలు చేసుకుంటూ కుటుంబాలను పోషించుకోవాలని సత్ప్రవరనతనతో నడుచుకుంటే రౌడీ షీట్ తొలిగిపోయే అవకాశం ఉంటుందని ఎప్పుడు కౌన్సిలింగ్ ఏర్పాటు చేసినా ఖచ్చితంగా హాజరు కావాలని సూచించారు. కౌన్సిలింగ్‌కు రాని వారిపై చర్యలు తీసుకుంటామని, అనివార్య కారనాల వలన కాకుండా కావాలని తప్పిస్తే తప్పకుండా చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఈ సమావేశంలో స్టేషన్ ఎస్సైలు ఇతర సిబ్బంది పాల్టొన్నారు.

## కె.వి.కె ఆద్వర్యంలో
# ప్రపంచ మత్స్యదినోత్సవం

### శాస్త్రవేత్త దాక్టర్ రాజన్న

*మామునూర్ ప్రభాతవార్త నవంబర్21:*



ఖిలావరంగల్ మండలం మామునూర్‌లో ప్రపంచ మత్స్యదినోత్స వం సంధర్బంగా పి.వి నరసింహారావు తెలంగాణ పశువైధ్య విశ్వవిధ్యాలయంలో కృషి విజ్ఞాన కేంద్రంలో కె.వి.కె ప్రోగ్రాం కోఆర్డినేటర్ డా.శాస్త్రవేత్త దాక్టర్ రాజన్న ఆద్వర్యంలో ప్రపంచ మత్స్య దినోతన్సవం కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సంధర్బంగా ఆయన మాటాలడుతూ ఆహర రంగాల్లో చేపల ప్రాముజక్యతను వాటి సమస్యలను కేంద్ర, రాష్ట ప్రభుత్వాల పథకాలను వాటి ద్వారా లబ్ది పొందాలంటే మధ్య ధలారులు వ్యవస్తను రూపు మాపాలని అన్నారు. సహాకార సంఘాల ద్వారా క్రయ విక్రయాలు జరుపుకోవాలని, చేపల పోషక విలువలు సమీకృత రంగం మెరుగు పరుచు కోవాలని అన్నారు. యాజమాన్య పద్దతులపై నీరు, మేత, ఆరోగ్యం శీతాకాలంలో చేపలు చెరువులో పట్టాల్సిన జాగ్రత్తలు మత్యకార రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో కృషి విజ్ఞానకేంద్రం శాస్త్రవేత్తలు డా.సౌమ్య, డా.అరుణ, జ్యోతి, రాజు, శశాంక్, సియా కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో నాగారం వీఆర్ఏ బాబు మృతి

*నెక్కొండ, నవంబర్ 21, ప్రభాతవార్త*



నెక్కొండ మండలంలోని నాగారం గ్రామ రెవిన్యూ అసిస్టెంట్ తెప్ప బాబు(29) అనారోగ్య కారణంతో సోమవారం సాయంత్రం మృతిచెందాడు. బాబు అనారోగ్యంతో గత రెండు రోజుల క్రితం హనుమకొండలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతిచెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. నాగారం వీఆర్ఏ అకాల మృతిపట్ల నెకొ ్కండ తహసీల్దార్ డీఎస్ వెంకన్న, డిప్యూటి తహసీల్దార్ రాజకుమారి, రెవిన్యూ సిబ్బంది ప్రగాఢ సంతాపం తెలిపారు. మృతుడికి భార్య నవీన, ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు.

## ట్రాఫిక్ నియమాలు ఉల్లంగన
# చట్టరీత్య నేరం

### పాఠశాల విధ్యార్థులకు ట్రాఫిక్‌పై అవగాహన

### వరంగల్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ జి.బాబులాల్

*వరంగల్ క్రై ప్రభాతవార్త నవంబర్21:*



వాహనాలు డిపే ట్రాఫిక్ నియమాలు పాటించకుంటే చట్టరీత్య నేరమని వరంగల్ ట్రాఫిక్ ఇన్స్ పెక్టర్ జి.బాబులాల్ అన్నారు. సోమవారం వరంగల్‌లోని ఓ ప్రైవేట్ పాఠశాల విధ్యార్థులు 300 వందల మంది విధ్యార్థులతో కలిసి ట్రాఫిక్ నగరంలోని తిలక్ రోడ్‌నుండి కాశిబుగ్గ వరకు హెల్మెట్ దరించని వామన దారులకు స్కూల్ పిల్లలతో గులాబి పుష్పాలు ఇచ్చి హెల్మెటన దరించాలని చెప్తూ వినూత్న అవగాహన ర్యాలీ నిర్వహించారు. అనంతరం పాఠశాలలో యాజమాన్యం ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన మావేశంలో సిఐ మాట్లాడుతూ పిల్లలు తమ తల్లిదండ్రులు హెల్మెట్ వాడే విదంగా చూడాలని హెల్మెట్ దరించకుంటే జరిగే ప్రమాదాలు వాటి వలన వాటిల్లే నష్టాలపై వివరించారు. హెల్మెట్ మాత్రమే కాకుండా వాహనానికి అవసరమయ్యే ధ్రువ పత్రాలు ఉంచుకోవాలని అనుకోకుండా ఎలాంటి ప్రమాదం జరిగినా ఇన్సూరెన్స్ తో పాటు నష్టాలను అతిక్రమించ వచ్చని అన్నారు. ఈ సమావేశంలో పాఠశాల ప్రిన్సిపాల్ కిరణ్‌కుమార్, తదితర సిబ్బంది పాల్గొన్నారు.

## అక్రమంగా ఇసుక తరలిస్తున్న
## ట్రాక్టర్ల పట్టివేత

*మల్హర్‌రావు, నవంబర్ 21, ప్రభాతవార్త*



మండలకేంద్రమైన తాడిచర్లలోని మానేరు నుంచి అక్రమంగా ఇసుకను ట్రాక్టర్‌ల ద్వారా అటవీ ప్రాంతం నుంచి చిట్యాల మండలం వెంచరామి గ్రామానికి గత కొద్దిరోజులుగా యధేచ్చగా తరలిస్తున్నారనే సమాచారం మేరకు కొయ్యూర్ ఫారెస్ట్ రేంజ్ అధికారులు సోమవారం దాడులు నిర్వహించారు. ఈదాడుల్లో రెండు ఇసుక ట్రాక్టర్‌లను స్వాధీనపర్చుకొని రేంజ్ కార్యాలయానికి తరలించినట్లుగా తాడిచర్ల సెక్షన్ అధికారి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఈదాడుల్లో బీట్ అధికారులు పాల్గొన్నారు.

## పీఆర్టీయు జిల్లా అధ్యక్షునిగా వెంకటేష్

### -అభినందించిన పాఠశాల కాంప్లెక్స్ హెచ్‌ఎం

*ఎల్కతుర్తి, నవంబర్ 21, ప్రభాతవార్త*



మండలంలోని కోతుల నడుమలో ప్రధానో పాధ్యాయులుగా విదులు నిర్వహిస్తున్న రావులకర్ వెంకటేశ్ ప్రొగెసివ్ రికగ్నైస్డ్ టీచర్స్ యూనియన్‌గా ఎన్ను కున్నందుకు ఆయనకు పలు అధ్యాపకులు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం రావులకార్ వెంకటేష్ ఇటీవల ఎన్నికైన సందర్భంగా ఎల్కతుర్తి జడ్పీహెచ్‌ఎస్ పాఠశాల కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ముద్దసాని విజయలక్ష్మి ఎఫ్‌ఎల్‌ఎన్ నోడల్ ఆఫీసర్ సాంబశివరెడ్డితో కలిసి వెంకటేష్‌కు పుష్పగుచ్ఛం అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా విజయలక్ష్మి మాట్లాడుతూ వెకంటేష్ నిరంతర ఉపాధ్యాయుల సంక్షేమం కోసం పాటు పడుతూ మరిన్ని ఉన్నత శిఖరాలుఅధిరోహించాలని వారు ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు. జ్, ఇప్ప ఆదినారాయణ ముదిరాజ్, మహిళలు, యువకులు, కుల బాంధవులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# దొంగలముఠా సభ్యుడి అరెస్ట్

### -ఎడ్లను దొంగిలించడంతో అరెస్టుచేసిన పోలీసులు

*పాలకుర్తి, నవంబరు21 ప్రభాతవార్త :*

రాష్ట్ర వ్యాప్తంగా ఎడ్లను దొంగిలిస్తున్న దొంగల ముఠా సభ్యుడిని అరెస్టుచేసినట్లు వర్ధన్నపేట ఏసీపీ శ్రీనివాసరావు తెలిపారు. సోమవారం మండలకేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌లో సీఐ విశ్వేశ్వర్‌తో కలిసి శ్రీనివాసరావు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో హైదరాబాద్‌కు చెందిన వ్యక్తి ఫయీమ్‌ను ప్రవేశపెట్టారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ హైదరాబాద్ పాతబస్తి కేంద్రంగా చేసుకని రాష్ట్రంలోని నిజామాబాద్, రంగారెడ్డి, మెడ్చల్, వరంగల్‌జిల్లాల్లో హర్యానాకు చెందిన దొంగల ముఠాతోపాటు హైదరాబాద్‌కు చెందిన మరికొంతమంది యువకులు ఎడ్లను వాహనాల్లో దొంగిలించి రాత్రికి రాత్రి హైదరాబాద్‌కు తరలిస్తున్నారని వెల్లడించారు. హర్యానాకు చెందిన ఐదుగురు ముఠా సభుయలు మహ్మద్ సల్మాన్, సికిందర్, ఇస్లామ్, అషు, ముస్తాక్‌లని పేర్కొన్నారు. గత నెలలో 26న దేవరుప్పుల మండలంలో నాలుగు ఎడ్లు, 29న పాలకుర్తి మండలంలో ఏడు ఎడ్లను దొంగిలించి హైదరాబాద్‌కు బొలేరో వాహనంలో ఎడ్లను తాళ్లతోకట్టివేసి తీసుకెళ్లుతున్నారని తెలిపారు. దొంగిలించిన ఎడ్లను కోసి మాంసాన్ని విక్రయిస్తారని వెల్లడించారు. అంతేగాకుండా లింగాలఘణపురం మండలంలో బొలేరో వాహనంలో ఎడ్లను ఎత్తుకెళ్లుతుంటే బోల్తాపడింది. దొంగల కోసం హర్యానాకూ కూడా పోలీసు అధికారులను పంపించి గాలింపు చేపట్టినట్లు తెలిపారు. వారికోసం గాలింపు ముమ్మరం చేసినట్లు తెలిపారు. ముఠా సభ్యుడైన హైదరాబాద్ మీర్‌పేట దబాంగ్‌కాలనీకి చెందిన ఫయీమ్‌ను అరెస్టు చేసినట్లు తెలిపారు. ఈ కేసు విచారణ వేగవంతం చేసిన పాలకుర్తి, దేవరుప్పుల ఎస్ఐలు శ్రీకాంత్, రమేష్‌లను ఏసీపీ అభినందించారు.

## రైతులకు గన్ని సంచుల డబ్బులు చెల్లించని
# వ్యాపారస్తుల లైసెన్స్ రద్దు చేయాలి

*పర్వతగిరి, నవంబర్ 21, ప్రభాతవార్త*



రైతులు తమ సరుకులను తీసుకొచ్చిన గన్ని సంచులకు రూ.30 చెల్లించాలనే ప్రభుత్వం జారీ చేసిన జీవో నెంబర్ 396ను వరంగల్ ఏనుమాముల మార్కెట్లో వెంటనే అమలు చేయాలని రెవల్యూషన్ సోషలిస్ట్ పార్టీ వరంగల్ జిల్లా కార్యదర్శి వల్లందాస్ కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.రైతాంగం ఎండకు ఎండుతూ వానకు తడుస్తూ రెక్కల ముక్కలు చేసుకొని కష్టపడి అప్పులు తెచ్చి పెట్టుబడి పెట్టి పండిన అరకొర పంటలకు అమ్ముకోవడానికి మార్కెట్‌కు తీసుకెళ్తే రైతులను వ్యాపారస్తులు అమలు చేయాలని జారీ చేయడంతో ప్రభుత్వ ఆదేశాలను దిక్కరించి సోమవారం నుంచి మార్కెట్లో పత్తి మిర్చి కొనుగోలు చేయమని మంత్రులు శాసనసభ్యులు వెంటనే జోక్యం చేసుకొని రైతుల సరుకులను చేశారు.ఈ సమావేశంలో గౌరారపు దూడయ్య, డి.మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## తాటికొండ గ్రామంలో పోలీసుల కార్డెన్ సెర్చ్

*స్టేషన్‌ఘన్‌పూర్, నవంబరు21 ప్రభాతవార్త :*

ఘన్‌పూర్ మండలంలోని తాటికొండ గ్రామంలో పోలీసుల ఆధ్వర్యంలో కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. సోమవారం జరిగిన ఈ కార్యక్రమంలో ఏసీపీ డి.రఘుచందర్ పాల్గొని రోడ్డు ప్రమాద నివారణ చర్యలు, సైబర్‌నేరాల గురించి, గంజాయి, గుడుంబా వల్ల కలిగే నష్టాల గురించి వివరించారు. అలాగే వయోవృద్ధుల సంరక్షణ చట్టం గురించి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఘన్‌పూర్, రఘునాథపల్లి సీఐలు అల్లె రాఘవేందర్, సంతోష్, ఘన్‌పూర్, చిల్పూర్, లింగాలఘణపురం ఎస్ఐలు శ్రావణ్‌కుమార్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## ఇజ్రాయిల్ తెలంగాణ అసోసియేషన్
## ఆధ్వర్యంలో ఆర్థికసాయం

*బుగ్గారం,ప్రభాతవార్త :*

జగిత్యాల జిల్లా బుగ్గారం మండల కేంద్రానికి చెందిన కస్తూరి రవి తామర పువ్వులకు వెళ్లి చెరువులో మునిగి చనిపోగా అతని కుటుబ ఆర్థిక పరిస్థితి గురించి తెలుసుకున్న ఇజ్రాయిల్ తెలంగాణ అసోసియేషన్ ప్రతినిధులు ఎల్ల ప్రసాద్,గుర్రం సురేష్ ఆధ్వర్యంలో దాతల ద్వారా జమచేసిన 25 వేల రూపాయలు తెలంగాణ ఇజ్రాయిల్ అసోసియేషన్ సభ్యులు గుగ్గిల్ల దేవరాజ్,చెన్నంగుల పోషన్న కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో సర్పంచ్ మూల సుమలత,శ్రీనివాస్,జైన సర్పంచ్ కురిక్యాల మహేష్,లిప్ట చైర్మన్ ఇనుగంటి ప్రేమ్‌చందర్‌రావు,బొడ్ల శివ,సముద్రాల సతీష్,గాదర్ల మధుకర్,మనోహర్‌రెడ్డి,బాలె లక్ష్మణ్,దూస పాల్గొన్నారు.

# యువత వ్యవసాయరంగంపై మొగ్గు చూపాలి

## ట్రైకార్ చైర్మన్ రాంచందర్‌నాయక్

త్రిపురారం, నవంబర్ 21 ప్రభాతవార్త

చదువుతున్న యువత విద్యారంగంతో పాటు గ్రామీణ జీవనోపాధులైన వ్యవసాయరంగంపై మొగ్గు చూపాలని ట్రైకార్ చైర్మన్ ఇస్లావత్ రాంచందర్‌నాయక్ అన్నారు. సోమవారం స్థానిక కంపసాగర్ కృషివిజ్ఞానకేంద్రంలో అచార్యజయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం అధ్వర్యంలో కృషివిజ్ఞానకేంద్రం సమన్వయకర్త డాక్టర్ శ్రీనివాస్‌రావు అధ్వర్యంలో జరిగిన కిసాన్‌మేళా, వ్యవసాయప్రదర్శనను గ్రామీణ వ్యవసాయ అనుభవ కార్యక్రమ విద్యార్థుల సమక్షంలో నిర్వహించిన సమావేశంలో అయన మాట్లాడుతూ అందుబాటులో ఉన్న అధునీక సాంకేతికతను వినియోగించుకొని రైతులు సమీపంలోని వ్యవసాయశాస్త్రవేత్తలు, అధికారుల సూచనల మేరకు సాగు చేసి అధిక దిగుబడులు పొందాలన్నారు. వ్యవసాయంతో పాటు వ్యవసాయానుబంధరంగాన్ని ప్రోత్సహించి అధిక ఫలసాయం పొందడంతో పాటు సేంద్రియ సాగుతో భూసారాన్ని పరిరక్షించాలన్నారు. అంతకు ముందు జ్యోతిప్రజ్వలన చేశారు. అనంతరం వ్యవసాయ పరికరాల ప్రదర్శనను సందర్శించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయాధికారిణి సుచరిత, ఎంపిపి అనుముల పాండమ్మ, వ్యవసాయ పాలిటెక్నిక్ ప్రిన్సిపాల్ స్వర్ణలతాదేవి, జిల్లా ఉద్యానవనశాఖాధికారిణి సంగీతలక్ష్మి నాబార్డు డిడిఎం సత్యనారాయణ, శాస్త్రవేత్తలు సుధాకర్‌రెడ్డి, భరత్, పల్లవి తదితరులు పాల్గొన్నారు.



# చీకటిమామిడి గ్రామ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా:

## కూసుకుంట్లకు శుభాకాంక్షలు తెలిపిన టిఆర్ఎస్ యువత

మునుగోడు, నవంబర్ 21 ప్రభాతవార్త

మునుగోడు ఉప ఎన్నికల్లో నూతనంగా గెలుపొందిన ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డికి మండల పరిధిలోని చీకటిమామిడి గ్రామానికి చెందిన టిఆర్ఎస్ యువత గజమాలతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. సోమవారం హైద్రాబాద్‌లోని అయన నివాసంలో ఎంపిపి కర్నాటి స్వామియాదవ్, మండల అధ్యక్షులు బండ పురుషోత్తంరెడ్డి అధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం గ్రామంలోని పలు సమస్యలపై చర్చించగా అందుకు నూతన ఎమ్మెల్యే సానుకూలంగా స్పందిస్తూ త్వరలో సమస్యలు పరిష్కరిస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటి డైరెక్టర్ ఏరుకొండ శ్రీనివాస్, వార్డు సభ్యులు జీడమడ్ల అనితబాబు, పల్లె ఉమరాణిసైదులు, ఎస్‌కె సైదులు, ఎస్‌కె సలామ్‌హుస్సేన్, కొమ్మినేని మంజులపద్మారావు, రైతు సమన్వయకమిటి కన్వీనర్ ఎంపల్ల సైదులు నాయకులు బిక్షం, నాగరాజ్, జానయ్య, జలందర్, శంకర్, సైదులు, స్వామి, బయ్యా శంకర్, నవీన్, శివరాజ్, జగన్, స్వామి, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## ముమ్మరంగా పోడుభూముల సర్వే

త్రిపురారం, నవంబర్ 21 ప్రభాతవార్త

గిరిజనులు అటవీభూములను సాగు చేసుకొని పట్టాలు పొందేందుకు ప్రభుత్వానికి పలుమార్లు చేసుకున్న దరఖాస్తులపై ప్రభుత్వ అదేశాల మేరకు మండలంలోని అటవీభూముల గల గ్రామాల్లో బృందాలు ఏర్పడి సర్వే చేస్తున్నట్లు ఎంపిడిఓ అలివేలుమంగమ్మ తెలిపారు. మండలంలోని అంజనపల్లి గ్రామపంచాయతీ పరిధిలో గల పాలీతండాలో సోమవారం అటవీ, పంచాయతీరాజ్, పోడుభూముల కమిటీల అధ్వర్యంలో చేపట్టిన సర్వే సందర్భంగా అమె మాట్లాడుతూ మండలంలోని అంజనపల్లి, అప్పలమ్మగూడెం, డొంకతండా, కాపువారిగూడెం, లచ్చాతండా, లోక్యాతండా, మాటూరు, రాగడప, పల్కతండా గ్రామాల్లో 1177మంది రైతులు పోడుభూముల పట్టాలకై దరఖాస్తులు చేసుకున్నారని, వాటిలో 416 దరఖాస్తులు ప్రస్తుతం అన్‌లైన్‌లో ఉన్నందున వాటిని క్షేత్రస్థాయిలో పరిశీలిస్తున్నట్లు తెలిపారు. 2005 డిసెంబర్ కంటే ముందు పోడుభూములు సాగు చేసుకుంటున్న రైతులు 75ఏళ్ల వయస్సు పైబడిన వారు పట్టాలు పొందేందుకు అర్హులన్నారు. త్వరలో మిగిలిన దరఖాస్తులను అన్‌లైన్ చేసి సర్వే పనులు పూర్తి చేసి ఉన్నతాధికారులకు నివేదించనున్నట్లు తెలిపారు. అమె వెంట బీట్‌అఫీసర్ ప్రవీణ్, పంచాయతీ కార్యదర్శి ఝూన్సీ, కమిటి సభ్యులు రవీందర్‌నాయక్, గణేష్, జవహర్‌లాల్, కొడావత్ రవి, కృష్ణ, సర్దార్ తదితరులున్నారు.



## రాష్ట్రస్థాయి నెట్‌బాల్ పోటీలకు ఎంపికైన విద్యార్థులు

నాగార్జునసాగర్, నవంబర్ 21 ప్రభాతవార్త:

హిల్‌కాలనీలోని సెయింట్ జోసెఫ్ పాఠశాలలో 5వ సబ్‌జూనియర్ జిల్లాస్థాయి నెట్‌బాల్ జట్లకు ఎంపికలు నిర్వహించారు. ఇందులో ఎంపికైన క్రీడాకారులు ఈనెల 25,26,27 తేదీలలో నిజమాబాద్‌లో నిర్వహించే రాష్ట్రస్థాయి పోటీలలో ఆడనున్నట్లు నెట్‌బాల్ నల్లగొండ జిల్లా అసోసియేషన్ సెక్రటరీ జె.కిరణ్‌కుమార్ తెలిపారు. అంతకు ముందు స్థానిక ఎస్ఐ రాంబాబు ముఖ్యఅతిథిగా పాల్గొని పాఠశాల కరస్పాండెంట్ విజయప్రభావతితో కలిసి జిల్లా స్థాయి క్రీడాకారుల ఎంపికను ప్రారంభించి మాట్లాడారు. విద్యార్థులు విద్యతో పాటు క్రీడల్లో రాణించి మంచి ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆకాంక్షించారు. క్రీడాకారులు నమ్మకాన్ని వమ్ము చేయకుండా క్రీడల్లో రాణించి రాష్ట్ర, జాతీయ స్థాయికి ఎదగాలని కోరారు. గెలుపు ఓటములు సహజమని ఆటల్లో మంచి రాణించి జిల్లా పేరుతో పాటు, పాఠశాలల మంచి పేరును తీసుకరావాలని కోరారు. ఎంపికైన క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు సుందరి, ఉపాధ్యాయులు హనుమకుమార్, రిటైర్డ్ పిఈటి అనురాధ, వివిధ పాఠశాలల పిఈటి మంగ్యానాయక్, సాయికృష్ణ, గోపి, క్రీడాకారులు తదితరులు తదితరులున్నారు.



## ఘనంగా బీసీ వన మహోత్సవం

నాగార్జునసాగర్, నవంబర్ 21 ప్రభాతవార్త:

నాగార్జునసాగర్ బీసీ భవన్‌లో బీసీ ఉద్యోగుల సంఘం, బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా బీసీ కులాల వనమహోత్సవం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పలువురు నాయకులు మాట్లాడుతూ బీసీ కులాల ఐక్యత దిశగా ఈ వనమహోత్సవ కార్యక్రమం ఎంతో దోహదపడుతుందని అభినందించారు. బీసీల అస్తిత్వాన్ని, సాంప్రదాయాలను కాపాడుకునేందుకు నడుం బిగించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐ నాగరాజు, ఎస్ఐ రాంబాబు ఎస్పీఎఫ్ఆర్ఐ భాస్కర్, జానపాటి రాము, శ్రీను, గంజి వెంకటేశ్వర్లు, ఉంగరాల శ్రీను, జంగయ్య తదితరులు పాల్గొన్నారు.



## అయ్యప్ప స్వాములకు వనభోజనం

మునుగోడు, నవంబర్ 21 ప్రభాతవార్త



కార్తీకమాసం చివరి సోమవారం సందర్భంగా ఉజ్వల రూరల్ డవల్‌మెంట్ సొసైటి అధ్యక్షులు బొడ్డు నాగరాజుగౌడ్ గురుస్వామి అధ్వర్యంలో వనభోజనకార్యక్రమాన్ని అయ్యప్పస్వాములకు,శివస్వాములకు, అంజనేయస్వాములకు వనభక్షజనాలు మునుగోడు గ్రామంలో ఏర్పాటు చేశారు. ఈ కారక్రమంలో గురుస్వాములు పోలే వెంకటేశ్వర్లు, మిర్యాల రామాశంకర్, దోటి శేఖర్, మునుగాల శ్రీనివాసాచారి, మాదగోని నరేందర్‌గౌడ్, పందుల రాజేష్, మల్ల హరిబాబు, నేరటి మల్లేష్, ఏరుకల నగేష్, కమ్మంపాటి నరిసింహ్మ, అయ్యప్ప స్వాములు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సామూహిక వ్రతాలు



త్రిపురారం, నవంబర్ 21 ప్రభాతవార్త

కార్తీకమాసం చివరి సోమవారం రోజును పురస్కరించుకొని మండలకేంద్రంలోని శ్రీపార్వతిరామలింగేశ్వరస్వామి అలయంలో యల్లయ్యస్వామి అధ్వర్యంలో ఘనంగా సామూహిక వ్రతాలు నిర్వహించారు. ఈ సందర్భంగా అనేక మంది భక్తులు శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. దీంతో అలయ ప్రాంగణం శివనామస్మరణంతో మారుమోగింది. అనంతరం దాతల సహకారంతో ఏర్పాటు చేసిన మహా అన్నదానకార్యక్రమంలో అనేక మంది భక్తులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్సీ రాజేశ్వర్‌రెడిని కలిసిన సర్పంచ్

మునుగోడు, నవంబర్ 21 ప్రభాతవార్త

మండలంలోని పలివేల గ్రామ సర్పంచ్ గజ్జల బాలరాజుగౌడ్, వార్డు సభ్యులు అనగంటి కృష్ణ, నరిసింహులు హైద్రాబాద్‌లో రైతుబంధు సమితి అధ్యక్షుడు, ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఇటీవల జరిగిన మునుగోడు ఉప ఎన్నికల్లో పలివేల గ్రామానికి ఇంచార్జ్‌గా బాధ్యతలు వహించిన పల్లా రాజేశ్వర్‌రెడ్డి గ్రామానికి కావాల్సిన మౌలిక వసతుల్లో భాగంగా గ్రామానికి చీకటీమామిడి రోడ్డు బ్రిడ్జ్, సిసిరోడ్లు, అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ, విద్యుత్ స్తంభాలు, లైన్ల విషయమై చర్చించారు. అనంతరం ఎమ్మెల్సీ రాజేశ్వర్‌రెడ్డి స్పందించి ఇచ్చిన హామీ మేరకు ప్రతి ఒక్కటి అమలు చేస్తానని పేర్కొన్నట్లు సర్పంచ్ బాలరాజుగౌడ్ తెలిపారు.

## ఘనంగా ముదిరాజ్ జెండా ఆవిష్కరణ



పెద్దవూర, నవంబర్ 21 ప్రభాతవార్త:

ప్రపంచ మత్స్యకార దినోత్సవం సందర్భంగా పెద్దవూర మండల కేంద్రంలో తెలంగాణ ముదిరాజ్ మహాసభ మండలాధ్యక్షులు ఈద వెంకటేష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో ముదిరాజ్ జాతిజెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బద్రి మొగలయ్య ముదిరాజ్, పూల సైదులుముదిరాజ్, జోగు రాజు మండల ఉపాధ్యాక్షుడు, ఆటికం లక్ష్మయ్యముదిరాజ్, జోగు ఆంజనేయులుముదిరాజ్, పెద్దవూర మండల ఉపాధ్యాక్షులు జోగు కోటేష్,